జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం






ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం, 08 మార్చి 2025 | సంపుటి: 17 | సంచిక: 364 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799




# సంపాదకీయం

## మహిళలకు అగ్రాసనంతోనే అభివృద్ధి !

ఏటా ప్రపంచ మహిళా మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నా..భారత్‌లో మాత్రం ఇంకా మహిళా సాధికారత రావడం లేదు. మహిళను విలాసవస్తువుగానే చూస్తున్నారు. అనేకానేక అవరోధాల మధ్య కూడా తమతమ రంగాలలో శక్తిమంతమైన మహిళగా ఆమె నిరూపించుకుంటూనే ఉంది. వ్యక్తిత్వ హననం జరుగుతున్నా..సమాజంలో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకుంటూనే ఉంది. మహిళాభ్యుదయమే దేశాభ్యుదయం అని మనమంతా కీర్తిస్తూ వారిని మభ్య పెడుతున్నామని గుర్తించాలి. మహిళా సమానత్వ మే సమాజానికి హితం చెబుతున్న పాలకులు సమాన గౌరవం ఇచ్చి చట్టసభల్లో ప్రవేశించేలా చేయడంలో మాత్రం విఫలం అవుతున్నారు. మహిళల్లో స్ఫూర్తిని నింపడమే గాకుండా, వారిలో ఆత్మస్థయిర్యాన్ని నింపి వారిని మనతో సమానంగా ముందుకు తీసుకుని వెళ్లడంలో పురుష సమాజం విఫలమయ్యిందన డంలో సదేహం లేదు. ఇక దీనిని సవాల్‌గా తీసుకుని మహిళలే తమ హక్కుల కోసం పోరాడాలని గుర్తుంచుకోవాలి. మహిళల రక్షణకు మరిన్ని కఠిన చట్టాలు తీసుకుని వస్తే తప్ప వారికి రక్షణ కల్పించలేం. హత్యలు, అత్యాచారాలు నిరోధానికి పాలకులు కఠినంగా వ్యవహరించడం లేదు.మహిళలను గౌరవించే మనదేశంలో మహిళల కోసం ఏం చేశారంటూ ఏమీ లేదు.ఓ గిరిజన మహిళను రాష్ట్రపతిగా చేయడం మాత్రం అభినందించాల్సిందే. ఘనత వహించిన మోడీకి ఇవన్నీ తెలియనివి కాదు. మహిళా బిల్లును ఆమోదించినా..అది అందని ద్రాక్షగా మిగిలింది. జనాభా లెక్కల సేకరణ తరవాత డీ లిమిటేషన్‌తో దానికి లంకె పెట్టారు. దీంతో మరో రెండుమూడేళ్లు వేచిచూడక తప్పదు. ప్రధానంగా మహిళలకు ఉద్యోగ,ఉపాధి హామీల్లో పెద్దపీట వేయాలి. అలాగే వారికి ఉచిత విద్యను అందచేయాలి. ఉన్నత చదువులకు వెళ్లే వారికి వడ్డీరహిత రుణాలు అందించాలి. మహిళా సదస్సులు నిర్వహిస్తూ....మహిళల గురించి గొప్పగా చెప్పుకుంటున్నా వారి అభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు ముందుకు సాగడం లేదు. బేటీపడావో..బేటీ బచావో నినాదంగా మారింది. ఆడపిల్లల చదువులకు, క్రీడలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఏవీ అమలు కావడం లేదు.ఆడపిల్లల చదువులకు ప్రత్యేక రుణాలు, వడ్డీలేని పథకాలు అమలుచేసివుంటే బాగుండేది. ఉద్యోగాలు లేవు. చదువుకునే మహిళలకు కకనీసం ఫ్రీ చదువులు లేవు. విద్యా రుణాలు తీసుకుంటే కనీసం వడ్డీ మాఫీ గురించి కూడా ఆలోచన చేయడం లేదు. అలాచేసివుంటే బేటీపడావో..బేటీ బచావోకు అర్థం ఉండేది. ఆర్థిక మంత్రిగా ఓ మహిళ ఉన్నా మహిళలకు ప్రత్యేకంగా ఒనగూరుతున్న ప్రయోజనం లేదు. తక్షణం మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించడంలో అధికార విపక్ష సభ్యులు ఉమ్మడిగా విఫలం అయ్యారు. బిల్లును పాస్ చేసినా అమలు కాకుండా అటకెక్కించారు. ఈ బిల్లుతో రాజకీయ లబ్ధి పొందానలన్న బిజెపి ఎత్తుగడ మాత్రం ఫలించింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవాలు ఇలా ఏటేటా జరుపుకుంటున్నా...మన నేతల్లో మార్పు రావడం లేదు. చట్టసభల్లో వారికి రావాల్సిన వాటాను కావాలనే ఇంతకాలం అడ్డుకున్నారు. సమాజంలో మహిళలకు ఉన్న అత్యుతన్నస్థాయి గౌరవాన్ని మనమే దిగజార్చుకుంటున్నా పెద్దగా భయపడడం లేదు. చట్టసభల్లో కనీసం వారి అభిప్రాయా లకు విలువను ఇచ్చినట్లుగా ఉంటే బాగుండేది. కానీ అలా జరగడంలేదు. కేవలం వారికి శుభాకాంక్షలు చెప్పడంతో బడానేతలు తప్పించుకుంటున్నారు. తమ ధర్మాన్ని విస్మరించారు. సమాజం కూడా వారిని ఇంకా విలాసవస్తువుగానే చూస్తున్నది.. అమ్మాయి కనిపిస్తే అత్యాచారం చేయడమే లక్ష్యంగా మృగాళ్లు చెలరేగి పోతున్నారు. వారి గౌరవానికి భంగం కలిగించే అంశాలపై యుద్ధం చేయాలి. పురుషాహంకార సమాజాన్ని నిలదీయాలి. నిగ్గదీయాలి. తమ హక్కులను సాధించే వరకు పోరాటాన్ని కొనసాగించాలి.

భారత రాజకీయాల్లో మహిళలు కీలక భూమిక పోషిస్తున్నా తగినంతగా ప్రోత్సాహం మాత్రం దక్కడం లేదు. అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలను ఎందుకనో రాజకీయంగా ముందుకు సాకుండా అణగ దొక్కుతున్నారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కారణంగా ఎందరో మహిళలు తమ సత్తా చాటుతున్నారు. అసెంబ్లీ,పార్లమెంటుల్లో మాత్రం రిజర్వేషన్ల దక్కితేనే మరింతగా రాణిస్తారు. వారిని అణచి వేయడం వల్ల 50శాతం జనాభా ఆకాంక్షలను కాలరాస్తున్న వారం అవుతున్నాం. మహిళా సాధికారతతో ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా పాలన సాగాలి. అన్నిరంగాల్లో మహిళలకు సముచిత భాగస్వామ్యం కల్పించి నప్పుడే సామాజిక ప్రగతి సాధ్యపడుతుంది. అలాగే చదువుకునే అమ్మాయిలకు ఉచిత విద్యా రుణాలు అందాలి. అలాగే వారి ఉన్నత విద్యకు ప్రభుత్వాలు చేయూత నివ్వాలి. బేటీపడావో . . బేటీ బచావో నినాదం కార్యరూపం దాల్చాలి. మహిళలను విలాసవస్తువుగా చూసే సంస్కృతిపై కఠినంగా వ్యవహరించాలి. అత్యాచారాలు, వేధింపులపై కఠినంగా వ్యవహరించేలా చట్టాలు రావాలి. ప్రజాస్వామ్యంలో కేవలం అధికార పక్షమే కాదు ప్రతిపక్షాలకూ, ప్రజలందరికీ పాత్ర ఉంటుంది. ఇది గమనించి అందరూ ముందుకు సాగాలి. మహిళల గొప్పతనాన్ని భారతీయ మహిళల ఆదర్శాలను ప్రముఖంగా ప్రస్తావించిన మన సంస్కృతిని ముందుకు తీసుకుని వెళ్లే క్రమంలో సమాజం వారిపట్ల గౌరవభావంతో సాగాలి. విద్యా,క్రీడా, సాంస్కృతిక రంగాల్లో వారిని ముందుకు నడిపించేలా నిర్ణయాలు తీసుకుని ముందుకు సాగాలి. అప్పుడే మనం ఆశించిన మహిళాభ్యుదయం సాకారం అవుతుంది. అలాగే మహిళల పట్ల అకృత్యాలకు పాల్పడే మృగాళ్లను కఠినంగా శిక్షించాలి. అవసరమైతే ఉరిశిక్షలకు కూడా వెనకాడరాదు. వరకట్న వేధింపులు వంటివి లేకుండా చూడాలి. పనిప్రదేశాల్లో రోణ కల్పించాలి. ఇవన్నీ కూడా అమలుకు కఠిన చట్టాలే శరణ్యం.

## 90శాతం వడ్డీ మాఫీ..

మూడవపేజీ తరువాయి..

దాన కిషోర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఓటీఎస్ పథకాన్ని ఉపయోగించుకొని నగరంలోని ఆస్తి పన్ను మొండి బకాయిలున్న వారు పన్ను చెల్లించాలని సూచించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఓటీఎస్‌లో మొత్తం పన్నుతోపాటు వడ్డీ 10 శాతం చెల్లిస్తే సరిపోతుందని వెల్లడించారు. గతేడాది ప్రవేశపెట్టిన ఓటీఎస్ వల్ల సుమారు లక్ష మంది వినియోగదారులు ఆస్తి పన్ను చెల్లించారు. జీహెచ్ఎంసీ.. ఈ సారి ఆస్తి పన్నుకు సంబంధించి రూ.2 వేల కోట్లు వసూలు చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది. ప్రభుత్వం ఓటీఎస్‌కు అంగీకరించడంతో ఆశించిన స్థాయిలో పన్నులు వసూలవుతాయని భావిస్తోంది.

# ప్రభుత్వం ఆధ్వర్యంలో నేడు అఖిలపక్ష భేటీ

మూడవపేజీ తరువాయి..



సమావేశాన్ని ఏర్పాటు చేయాలని గురువారం జరిగిన కేబినెట్ సమావేశంలోనే నిర్ణయించారు. జానారెడ్డి, భట్టి విక్రమార్క నేతృత్వంలో కమిటీని వేసి ఈసమావేశాన్ని నిర్వహించి రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన వాటాలు, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలపై అఖిలపక్షంగా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగా కేబినెట్‌లో తీర్మానం చేయడంతో పాటు భట్టి, జానా నేతృత్వంలో కమిటీని కూడా వేసింది. వెంటనే రంగంలోకి దిగిన కమిటీ.. స్వయంగా అన్ని పార్టీలకు సంబంధించిన ఎంపీలకు భట్టి ఫోన్‌లు చేసి సమావేశానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. ఉదయం 11 గంటలకు ప్రజాభవన్‌లో ఆల్ పార్టీ ఎంపీల సమావేశం నిర్వహించనున్నారు. భట్టి, జానారెడ్డి నేతృత్వంలో జరుగనున్న ఈ సమావేశానికి సీఎం రేవంత్ రెడ్డి కూడా హాజరుకానున్నారు. బీజేపీకి సంబంధించిన ఎంపీలను కూడా సమావేశానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. అందులో ప్రధానంగా కేంద్ర మంత్రులుగా ఉన్న బండి సంజయ్, కిషన్ రెడ్డిలకు కూడా ఆహ్వానాన్ని పంపారు. స్వయంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఫోన్ చేసి వారిని సమావేశానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. పార్లమెంటులో తెలంగాణ నుంచి బిజెపికి 8, కాంగ్రెస్‌కు 8మంది లోక్‌సభ సభ్యులు ఉన్నారు. అలాగే ఎఐఎం నుంచి అసదుద్దీన్ ఒక్కరే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. బిఆర్ఎస్‌కు కేవలం రాజ్యసభలో మాత్రమే సభ్యులు ఉన్నారు.

# త్వరలో సఖీ కేంద్రం భవనం ప్రారంభించాలి: జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### పాత ఆసుపత్రి భవనం కూల్చివేతకు పటిష్ట కార్యాచరణ

### మానసిక దివ్యాంగులకు అందించే సహాయంపై నివేదిక తయారు చేయాలి

### పెద్దపల్లి పట్టణంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మార్చి-07:

పెద్దపల్లి పట్టణంలో నిర్మించిన సఖి కేంద్రం భవనాన్ని త్వరలో ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి పట్టణంలో విస్తృతంగా పర్యటించారు. పెద్దపల్లి పట్టణంలో నూతనంగా నిర్మించిన సఖి కేంద్రం భవనాన్ని, సమీపంలో ఉన్న బాలుర అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలను, బండారికుంట లోని మానసిక దివ్యాంగుల కేంద్రాన్ని, జూనియర్ కళాశాల లోని ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని, ప్రభుత్వ ఆసుపత్రి, మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి పట్టణంలో సఖీ కేంద్ర భవన నిర్మాణం పూర్తయిన నేపథ్యంలో ప్రజాప్రతినిధుల సమయం తీసుకుని త్వరలోనే ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. బాలుర రెసిడెన్షియల్ పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్ అక్కడ విద్యార్థులకు అందుతున్న ఆహార నాణ్యతను పరిశీలించారు. పెద్దపల్లిలోని బందారి కుంటలో ఉన్న మానసిక





దివ్యాంగుల కేంద్రంలో వారికి అవసరమైన వసతులు కల్పించాలని, ప్రభుత్వం తరపు నుంచి అందించే సహాయ కార్యక్రమాలపై నివేదిక అందజేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్ పరీక్షలను కలెక్టర్ తనిఖీ చేశారు. పరీక్షలు జరుగుతున్న తీరు, పరీక్ష హాల్ లోకి విద్యార్థులను అనుమతించే ముందు ప్రాపర్ గా చెక్ చేస్తున్నారా వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెద్దపల్లి లోని ప్రభుత్వ పాత ఆసుపత్రి భవనాన్ని కూల్చివేసేందుకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. పాత ఆసుపత్రిలోని రోగులను నూతనంగా నిర్మించిన 42 పడకల ఆసుపత్రి, మాత శిశు ఆసుపత్రులకు పేషెంట్లను తరలించడం జరిగిందని,పాత ఆసుపత్రి స్థానంలో నూతన ఆసుపత్రి భవన నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న ఆహారం నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు. నిర్దేశిత మార్గదర్శకాలు ప్రకారం ఆహారం, రోగులకు అందజేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగి వివరాలు సిస్టంలో నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి రవీందర్ రెడ్డి, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పునర్విభజన పోరాటంకోసం జేపీసీ

మూడవపేజీ తరువాయి..

పునర్విభజనతో దక్షిణాదిలో ఆ స్థానాల సంఖ్య తగ్గనున్నాయని.. అలాగే ఉత్తరాధిలో వాటి సంఖ్య గణనీయంగా పెరగనున్నాయంటూ ఓ ప్రచారం అయితే వాడి వేడిగా సాగుతోంది. ఈ నేపథ్యంలో తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. మరోవైపు తమిళనాడులో ప్రస్తుతం 39 లోక్‌సభ స్థానాలు ఉన్నాయని.. పునర్విభజన అనంతరం వాటి సంఖ్య 31కి చేరుతోందంటూ సీఎం స్టాలిన్ ఇటీవల సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ క్రమంలో తమిళనాడు 8 లోక్ స్థానాలను0 కొల్పోనుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అందులోభాగంగా మార్చి తొలి వారంలో ఈ అంశంపై చర్చించేందుకు చెన్నయిలో అఖిల పక్ష సమావేశాన్ని ఆయన ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి అన్ని రాజకీయ పార్టీలు హాజరయ్యాయి. కానీ బీజేపీ మాత్రం ఈ సమావేశానికి డుమ్మా కొట్టిన విషయం విదితమే. మరోవైపు సీఎం స్టాలిన్ చేసిన ఈ కీలక వ్యాఖ్యల నేపథ్యంలో ఆ మరునాడే కోయంబత్తురు పర్యటనకు వచ్చిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా స్పందించారు. పునర్విభజన అనంతరం దేశంలోని దక్షిణాది రాష్ట్రాల్లో లోక్ సభ స్థానాల సంఖ్య తగ్గించే ప్రయత్నం అయితే ఏమీ జరగదని ఆయన కుండబద్దలు కొట్టారు. అంతేకాదు.. ప్రధాని మోదీ సైతం ఇదే అంశాన్ని పార్లమెంట్ సాక్షిగా ప్రకటన చేశారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. అదీకాక మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాలంటూ విభజించే ప్రయత్నం చేస్తుందంటూ గత కొద్ది రోజులుగా ఓ వాదన సాగుతోంది. అంతేకాకుండా.. ఉత్తరాదిలో లోక్ సభ స్థానాలను పెంచడం ద్వారా.. దక్షిణాది రాష్ట్రాల ప్రాధాన్యతను తగ్గించే ప్రయత్నం చేస్తుందనే విమర్శలు సైతం వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో తమిళనాడు సీఎం ఏంకే స్టాలిన్ ఈ కీలక నిర్ణయం తీసుకున్నారనే ఓ చర్చ అయితే సాగుతోంది.

# దక్షిణాధి ప్రాతినిధ్యం తగ్గించే కుట్రలు

మూడవపేజీ తరువాయి..

రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ అంశంపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. డీలిమిటేషన్‌పై తమిళనాడు నుంచి తీవ్రమైన వ్యతిరేకత వ్యక్తమవుతున్న వేళ 'ఇండియా టుడే' నిర్వహించిన కాన్‌క్లేవ్‌లో రేవంత్ రెడ్డి శుక్రవారం మాట్లాడారు. 'దక్షిణాదిలో భాజపాకు తగిన ప్రాతినిధ్యం లేదు. మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చినప్పటికీ.. ఆ పార్టీ సాధించిన 240లో దక్షిణాదిలో గెలిచింది కేవలం 29 స్థానాలే. దక్షిణాదిలోని ఏ ఒక్క రాష్ట్రంలో కూడా ఆ పార్టీ అధికారంలో లేదు. ఏపీలో జూనియర్ భాగస్వామిగా ఉంది. అందుకే ప్రతీకారం తీర్చుకోవాలని భాజపా భావిస్తోంది. ఉత్తరాది రాష్ట్రాలకు మేలు చేకూర్చేలా డీలిమిటేషన్‌కు సిద్ధమవుతోందని రేవంత్ రెడ్డి అన్నారు.కేంద్రం ఆదేశాల మేరకే దక్షణాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణను సమగ్రంగా అమలు చేశామని రేవంత్ రెడ్డి అన్నారు. మరో 30ఏళ్లు డీలిమిటేషన్ ప్రక్రియను వాయిదా వేయాలని, అప్పుడు దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా ఏవిధంగా పెరుగుతుందో చూడాలన్నారు. జనాభా ప్రాతిపదికన కాకుండా ప్రో రేటా విధానంలో సీట్ల పెంపు చేపడితే యూపీలో ప్రస్తుతం ఉన్న 80 సీట్లు 120కి పెరుగతాయన్నారు. తమిళనాడులో 39 నుంచి 60కి మాత్రమే చేరుతాయని అభిప్రాయపడ్డారు. కేవలం దక్షిణాదిలోనే కాదని ఉత్తరాదిలోని పంజాబ్ వంటి రాష్ట్రాలకూ డీలిమిటేషన్ వల్ల నష్టం జరుగుతుందని రేవంత్ రెడ్డి అన్నారు. యూపీ, బిహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ వంటి బిమారీ రాష్ట్రాలకు మాత్రమే దీంతో లబ్ధి జరుగుతుందని తెలిపారు..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో పర్యటిస్తున్నారు. పర్యటనలో భాగంగా పలువురు ముఖ్య నేతలను కలవనున్నారు. మరోవైపు.. 'ఇండియా టుడే' మీడియా సంస్థ నిర్వహించిన కాంక్లేవ్ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ.. మీరు కన్ఫ్యూజ్ అయినట్టే మేము మూడు లక్షల కోట్లే అప్పు అనుకున్నాం.. కానీ లెక్కలు చూస్తే రూ.7 లక్షల కోట్లు అప్పు ఉందని అన్నారు. కేసీఆర్ మూడు లక్షల కోట్ల అప్పే అని చెప్పారన్నారు. తెలంగాణలో 21 వేల కోట్లు రైతులకు రుణమాఫీ.. మూడు నెలల్లో చేసింది తమ ప్రభుత్వమేనని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. నియోజకవర్గ పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని వెల్లడించారు. సౌత్ ప్రాతినిధ్యం తగ్గించే పనిలో బీజేపీ ఉందని పేర్కొన్నారు. కుటుంబ నియంత్రణకు సౌత్ ఇండియా ప్రజలు కట్టుబడి ఉన్నారు.. ఇప్పుడు జనాభా ప్రకారం నియోజక వర్గాల విభజన అంటే ఎలా..? అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. మోడీ జన గణన చేస్తున్నారు.. దాంట్లో కుల గణన కూడా చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్ ఇచ్చింది కాంగ్రెస్ అని తెలిపారు. ఇప్పుడు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తాం అంటున్నామని చెప్పారు. మరోవైపు.. భాషను బలవంతంగా రుద్దొద్దని సూచించారు. ఎక్కువ మంది మాట్లాడే భాష హిందీ.. రెండో భాష తెలుగు అని చెప్పారు. సివిల్స్‌లో తెలుగుని తొలగించారని తెలిపారు. కాంగ్రెస్ కు యూత్ కాంగ్రెస్.. మహిళా కాంగ్రెస్ అనుబంధ సంఘాలు ఉన్నాయని వెల్లడించారు. కానీ మోడీకి ఈడీ, సీబీఐ, ఇన్‌కం టాక్స్‌లు అనుబంధ సంఘాలని విమర్శించారు.కాంగ్రెస్ ప్రజాస్వామ్యం ఎక్కువ.. అద్వానీ, మురలీమనోహర్ జోషి లాంటి వాళ్లను పక్కన పెడితే సైలెంట్‌గా ఉన్నారు.. తమ పార్టీలో రాజ్యసభ సీటు ఒక్కసారి ఇవ్వకపోతే జంతర మంతర్ లో ధర్నా చేస్తారు.. అంత ప్రజాస్వామ్యం ఉంటుంది కాంగ్రెస్ పార్టీలోనని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. బీజేపీలో అది సాధ్యమేనా అని అన్నారు. అదానీ 100 కోట్లు వెనక్కి ఇవ్వాలని పార్టీ చెప్పలేదు.. తాను భద్రాచలంలో రాముడి గుడి ఉందని చెప్పా.. మోడీ, అమిత్ షాలను పిలిచా ఇప్పటి వరకు రాలేదన్నారు. మరోవైపు.. హైదరాబాద్‌లో ఒలంపిక్స్ నిర్వహించండి అని తాను లేఖ రాశానని తెలిపారు. అహ్మదాబాద్ కంటే తమ దగ్గర ఇన్ఫ్రాస్టక్చర్ ఎక్కువ అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## తెలంగాణలో 21మంది ఐపీఎస్‌ల బదిలీ

మూడవపేజీ తరువాయి..

మిగిలిన 14 మంది ఎస్పీలను కూడా బదిలీ చేశారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్‌గా గౌస్ ఆలంను నియమించారు. బదిలీ అయిన అధికారుల వివరాలు ఇలా ఉన్నాయి. కరీంనగర్ పోలీస్ కమిషనర్‌గా గౌస్ ఆలం, అదనపు డీజీ (పర్సనల్)గా అనిల్ కుమార్. అలాగే ఎస్పీఎఫ్ డైరెక్టర్‌గా కూడా అదనపు బాధ్యతలు. సీఐడీ డీజీగా ఎం.శ్రీనివాసులు, వరంగల్ కమిషనర్‌గా సన్‌ప్రీత్ సింగ్, నిజామాబాద్ కమిషనర్‌గా సాయి చైతన్య, రామగుండం కమిషనర్‌గా అంబర్ కిషోర్, ఇంటెలిజెన్స్ ఎస్పీగా సింధు శర్మ, భువనగిరి డీసీపీగా అకాంక్ష యాదవ్, మహిళా భద్రతా విభాగం ఎస్పీగా చేతన, నార్కోటిక్ బ్యూరో ఎస్పీగా రూపేష్, కామారెడ్డి ఎస్పీగా రాజేష్ చంద్ర, సంగారెడ్డి ఎస్పీగా పారితోష్ పంకజ్‌లు బదిలీ అయిన వారిలో ఉన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో ట్వీట్

మూడవపేజీ తరువాయి..

ఉన్న మాజీ ఎస్ఐబీ చీఫ్‌గా పని చేసిన ప్రభాకర్ రావు, ఒక మీడియా సంస్థ అధినేత శ్రవణ్ కుమార్ అమెరికా నుంచి మరో దేశానికి వెళ్లినట్టు అధికారులు గుర్తించారు. రెడ్ కార్నర్ నోటీస్ జారీ చేయడానికి కావల్సిన ప్రక్రియను సీఐడీ పూర్తి చేసి సీబీఐకి అందజేసింది. త్వరలోనే సీబీఐ రెడ్ కార్నర్ నోటీసులు ఇవ్వనుంది. రెడ్ కార్నర్ నోటీస్ సీబీఐ ఇవ్వగానే ఏ దేశంలో ఉన్న దొరికిపోతారని పోలీసులు చెబుతున్నారు. హైదరాబాద్ పోలీసులు పంపిన రెడ్ కార్నర్ నోటీస్ వినతిని సీబీఐకి సీఐడీ పంపించింది. కాగా.. ఈ కేసులో నిందితులుగా ఉన్న ప్రభాకర్ రావు, శ్రవణ్ కుమార్ అమెరికాలో తలదాచుకున్న విషయం తెలిసిందే. వీరిని విచారణ జరిపితే ఫోన్ ట్యాపింగ్ కేసులో అసలు వాస్తవాలు బయటపడతాయని హైదరాబాద్ పోలీసులు భావించారు. అయితే వారిని అమెరికా నుంచి హైదరాబాద్ రప్పించేందుకు.. అలాగే వీరిద్దరినీ తమకు అప్పగించాలని ఇప్పటికే సీబీఐకి సీఐడీ అధికారులు లేఖ రాశారు. సీబీఐకు కావాల్సిన సమాచారాన్ని అందజేశారు. సీబీఐ రెడ్ కార్నర్ నోటీసు ఇచ్చిన తర్వాత అమెరికాలో ఉన్న ఇద్దరిని అదుపులోకి తీసుకోవాలనే



ప్రక్రియ కొనసాగుతోంది. ఇప్పుడు ప్రభాకర్ రావు, శ్రవణ్ రావు అమెరికా నుంచి వేరొక దేశానికి పారిపోయారని సమాచారం ఉంది. దీంతో హైదరాబాద్ పోలీసులు, సీఐడీ అధికారులు దీనిపై దృష్టి సారించారు. సీబీఐకి మరో లేఖను రాసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. రెడ్ కార్నర్ నోటీసు ఇచ్చేందుకు ఇప్పటికే ప్రక్రియ అంతా పూర్తి అయ్యింది. హైదరాబాద్ పోలీసులు సీఐడీకి సమాచారం ఇస్తే.. ఆ ప్రక్రియను పూర్తి చేసిన సీఐడీ.. దాన్ని సీబీఐకి అందజేసింది. రెడ్ కార్నర్ నోటీసు ఇచ్చే అధికారం సీబీఐకి ఉన్న నేపథ్యంలో ఈ వారంలోనే రెడ్ కార్నర్ నోటీసులు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఒక్కసారి రెడ్ కార్నర్ నోటీసులు ఇస్తే నిందితులు ఏ దేశంలో ఉన్నా కూడా వారిని కస్టడీలోకి తీసుకునే ఛాన్స్ ఉంటుంది. గత కొంతకాలంగా ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ ముందుకు సాగని పరిస్థితి. ఈ కేసులో అడిషనల్ ఎస్పీ, డీఎస్పీ ప్రణీత్ రావు, టాస్క్‌ఫోర్స్ ఓఎస్డీగా పనిచేసిన రాధాకిషన్ రావును అదుపులోకి తీసుకుని విచారణ జరిపి వారిని జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలించారు. కొద్దిరోజుల క్రితమే వీరంతా కూడా బెయిల్‌పై బయటకు వచ్చారు. ఈ క్రమంలో ప్రభాకర్ రావు, శ్రవణ్ కుమార్‌ను విచారిస్తే ఇందులో రాజకీయ నేతల ప్రమేయానికి సంబంధించి ఒక క్లారిటీ వచ్చే అవకాశం ఉంటుంది. ఫోన్ ట్యాపింగ్ కేసు నమోదైన వెంటనే వీరిద్దరూ కూడా అమెరికాకు పారిపోయారు. ఇప్పుడు అమెరికా నుంచి మరోదేశానికి పారిపోయారనే సమాచారం హైదరాబాద్ పోలీసులకు అందింది. రెడ్ కార్నర్ నోటీసులు ఇచ్చాక ఏ దేశంలో ఉన్నా కూడా వీరిద్దరినీ అదుపులోకి తీసుకునే అవకాశం ఉంటుంది.

# నియోజకవర్గాలు ఒక్కటి కూడా తగ్గవు

మూడవపేజీ తరువాయి..

ఈ సందర్భంగా బిజెపి కార్యాలయంలో జరిగినకార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయి.. అన్ని స్థానాల్లో బీజేపీ పోటీ చేస్తుందని వెల్లడించారు. మహిళా రిజర్వేషన్ స్థానాల్లో ఒక్కటి కూడా వదిలిపెట్టవద్దు.. కుటుంబ రాజకీయాలు వద్దు.. ఇది మంచి సంప్రదాయం కాదని కిషన్ రెడ్డి సూచించారు. మహిళను శక్తిగా కొలిచే సంప్రదాయం ఒక్క భారత్‌లోనే ఉందని అన్నారు. ఇంటిని నడిపే మాతృమూర్తి మహిళ అని పొగిడారు. పార్టీలో ఎలాంటి బాధ్యతలు ఇచ్చిన అద్భుతంగా మహిళా మోర్చా నేతలు పని చేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా మహిళలు బాగా పని చేశారు.. దేశ సరిహద్దుల్లో రక్షణ విభాగంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని అభిప్రాయపడ్డారు. ప్రపంచంలోనే అత్యధిక మహిళా పైలట్లు ఇండియాలో ఉన్నారు.. ముస్లిం మహిళల కోసం ట్రిపుల్ తలాక్ రద్దు చేసిన ప్రభుత్వం మోదీది అని కిషన్ రెడ్డి తెలిపారు. ప్రసూతి సెలవులు 26 వారాలకు పొడిగించిన ఘనత మోదీ సర్కార్‌ది అన్నారు. కొత్త పార్లమెంట్ భవనంలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు బిల్లునే ఆమోదించారని పేర్కొన్నారు. మరోవైపు.. 2014-2019 తొలి తెలంగాణ ప్రభుత్వంలో మహిళా మంత్రి లేకుండా పాలన సాగిందని ఆరోపించారు. ఎక్కువ మంది మహిళలకు ప్రాధాన్యత ఇచ్చిన పార్టీ బీజేపీ అని కిషన్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో కాలికి గజ్జె కట్టి మండుటెండల్లో మహిళలు పాల్గొన్నారు.. కాంగ్రెస్ కూడా బీఆర్ఎస్ లానే పాలన చేస్తోందని మండిపడ్డారు. ఫ్రీ బస్ ఇచ్చిన రేవంత్.. అందులో తిరుగుతూ మిగిలిన హామీలు అమలు చేసినట్లు ఫీల్ అవ్వమని మహిళలకు చెబుతున్నారన్నారు. తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కారు రావాల్సిన అవసరం ఉంది.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో 90 శాతం మహిళా టీచర్లు, గ్రాడ్యుయేట్లు బీజేపీకి ఓటు వేశారని తెలిపారు. మహిళలు పిడికిలి బిగించి రేవంత్ సర్కారును నిలదీయాలని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.



# మహిళలకు సానుభూతి కాదు.. సాధికారత అవసరం

మూడవపేజీ తరువాయి..

నిందితుడు ఏడు నెలలుగా జైలులో ఉన్నాడని న్యాయవాది వాదించారు. తమిళనాడుకి చెందిన ఈ కేసు అత్యాచారానికి సంబంధించినది. బాధితురాలి మెడపై చిన్న గాయం మాత్రమే ఉందని, హత్యాయత్నం కేసు కాదు. దీంతో శిక్షను పున:పరిశీలించాల్సి వుందని న్యాయవాది వాదించారు. బాధితురాలి మెడపై ఉన్న గుర్తు సాధారణ గాయం కాదని, నైలాన్ తాడుతో గొంతు కోసి హత్య చేసేందుకు యత్నించారని జడ్జి పేర్కొన్నారు. రెండు కోర్టులు ఈ తీర్పును ధృవీకరించాయి. శిక్ష పరిమితిపై సుప్రీంకోర్టు రాష్ట్రానికి నోటీసులు జారీ చేసింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గుజరాత్ లోని నవ్‌సారీ జిల్లాలో నిర్వహించబోయే ఉమెన్స్ డే వేడుకలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాల్గొననున్నారు. ఈ కార్యక్రమానికి మహిళా పోలీసులే భద్రత కల్పించనుండటం విశేషం. ప్రధాని పాల్గొనే ఈ కార్యక్రమంలో కేవలం మహిళా పోలీసు సిబ్బందితో భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు ఆ రాష్ట్ర మంత్రి హర్ష్ సంఘవి తెలిపారు. హెలిప్యాడ్ నుంచి వేదిక వరకూ ప్రధాని మోదీ భద్రతా ఏర్పాట్లను మహిళా పోలీసులు మాత్రమే నిర్వహిస్తారని వెల్లడించారు. ప్రధాని పాల్గొనే కార్యక్రమానికి కేవలం మహిళా పోలీసులే పహరా కాయడం దేశ చరిత్రలో ఇదే తొలిసారి కావడం విశేషం. ఇక ఈ కార్యక్రమానికి భద్రత కల్పించేవారిలో ఐపీఎస్ అధికారుల నుంచి కానిస్టేబుళ్ల వరకూ 2,300 మందికి పైగా మహిళా పోలీసులు ఉంటారని మంత్రి తెలిపారు. అందులో 2,100 మందికిపైగా కానిస్టేబుళ్లు, 187 మంది ఎస్సైలు, 61 మంది పోలీస్ ఇన్‌స్పెక్టర్లు, 16 మంది డీఎస్పీలు, ఐదుగురు ఎస్పీలు, ఒక ఐజీ, ఒక అదనపు డీజీపీ ఉంటారని మంత్రి వివరించారు. సీనియర్ మహిళా ఐపీఎస్ అధికారిణి, హోంశాఖ కార్యదర్శి అయిన నిపుణా తోరావణే భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఇదో అరుదైన రికార్డు కానుందని కూడా పేర్కొన్నారు. మహిళల ఆర్థికాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలా చర్యలు తీసుకుంటుందని, అన్ని రంగాల్లో మహిళలకు ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి సీతక్క తెలిపారు. పెట్రోల్ పంపులు, ఆర్టీసీ అద్దె బస్సులను మహిళా సంఘాలకు కేటాయిస్తున్నామని స్పష్టం చేశారు. అదానీ అంబానీలకు ఫలితమైన సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఆడబిడ్డలకు అందిస్తున్నామని ఉద్ఘాటించారు. త్వరలో మరిన్ని వ్యాపారాల్లోకి మహిళా సంఘాలను ప్రోత్సహించేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టామని తెలిపారు.

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం, 08 మార్చి 2025 | సంపుటి: 17 | సంచిక: 364 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , ఫాల్గుణ మాసము , ఉత్తరాయణము , శిశిర రుతువు, సూర్యోదయం : 06:30 AM , సూర్యాస్తమయం : 06:30 PM. దిన ఆనందాది యోగము : ముద్గర యోగము , ఫలితము: కలహములు , దుష్ట శకునములు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో ట్వీట్

**అమెరికా నుంచి వేరే దేశానికి ప్రభాకర్‌రావు, శ్రవణ్‌కుమార్**

హైదరాబాద్,మార్చి 7(ప్రజాజ్యోతి): తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ట్విస్ట్ చోటు చేసుకుంది. కీలక నిందితులుగా

మిగతా1 2లో..

## తెలంగాణలో 21మంది ఐపీఎస్‌ల బదిలీ

హైదరాబాద్,మార్చి 7(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో 21 మంది ఐపీఎస్ అధికారులకు స్థాన చలనం కలిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. బదిలీ ఐన అధికారుల్లో ఒక అడిషనల్ డీజీ, ఇద్దరు ఐజీపీలు, ఇద్దరు డీఐజీలు ఉన్నారు. ఇద్దరు నాన్ క్యాడర్ ఎస్పీలకు సైతం స్థాన చలనం కల్పించారు.

మిగతా 2లో..

# దక్షిణాధి ప్రాతినిధ్యం తగ్గించే కుట్రలు

- డీ లిమిటేషన్‌తో సీట్ల తగ్గింపునకు ఎత్తులు
- దక్షిణ భారతంలో బిజెపికి 29 ఎంపి సీట్లే
- ఎక్కడా అధికారంలో లేకపోవడంతో కక్ష
- సీఎం రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,మార్చి 7(ప్రజాజ్యోతి): దక్షిణాది రాష్ట్రాపై ప్రతీకారం తీర్చుకోవడానికే కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ నియోజకవర్గాల పునర్విభజన చేపడుతోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. ఎక్కడా అధికారంలో లేమని, రామని తెలుసుకునే ఇలా కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. జనాభా ప్రాతిపదిక పేరుతో అన్యాయం చేసేందుక మోడీ ఎత్తులు వేస్తున్నారని ఆరోపించారు. ఈ మేరకు డీలిమిటేషన్ అంశంపై

మిగతా 2లో..



## పునర్విభజన పోరాటంకోసం జేఏసీ

- తమిళనాడు సీఎం స్టాలిన్ చొరవ
- పలు రాష్ట్రాల సీఎంలకు లేఖలు రాసిన స్టాలిన్



న్యూఢిల్లీ,మార్చి 7(ప్రజాజ్యోతి): వచ్చే ఏడాది లోక్‌సభ పునర్విభజన జరగనున్న వేళ తమిళనాడు సీఎం, డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. అందులోభాగంగా నియోజకవర్గాల పునర్విభజనపై జేఏసీ ఏర్పాటు చేయాలని ఆయన భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ అంశంపై వివిధ రాష్ట్ర ముఖ్యమంత్రులు, మాజీ సీఎంలకు సీఎం స్టాలిన్ శుక్రవారం లేఖ రాశారు. ఈ జేఏసీలో తమ పార్టీ అభ్యర్థులను సూచించాలని ఆ లేఖలో సీఎంలు, మాజీ సీఎంలకు ఆయన సూచించారు. అలాగే మార్చి 22 వ తేదీ చెన్నయిలో ఈ జేఏసీ తొలి సమావేశం జరగనుందని ఆ లేఖలో సీఎం స్టాలిన్ స్పష్టం చేశారు. అదే విధంగా ఈ సమావేశానికి హాజరు కావాలని ఆ లేఖలో వారికి సీఎం స్టాలిన్ విజ్ఞప్తి చేశారు. ఏపీ, తెలంగాణ, కేరళ, కర్నాటక, పశ్చిమబెంగాల్, పంజాబ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మాజీ ముఖ్యమంత్రులకు ఆయన ఈ లేఖలు రాశారు. ÷రిళిక్‌సభ స్థానాల

మిగతా 2లో..

## ప్రభుత్వం ఆధ్వర్యంలో నేడు అఖిలపక్ష భేటీ

**ప్రజాభవన్ వేదికగా భట్టి అధ్యక్షతన సమావేశం**

**ముఖ్యఅతిథిగా హాజరు కానున్న సీఎం రేవంత్**

**కిషన్‌రెడ్డి, బండి తదితరులను ఆహ్వానించిన భట్టి**



హైదరాబాద్,మార్చి 7(ప్రజాజ్యోతి): పార్లమెంట్ మలివిడత సమావేశ్వాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ క్రమంలో రాష్ట్రంలో పెండింగ్ సమస్యలపై గళమెత్తేందుకు ఎంపిలు ఏకతాటిపై నడవాలని ప్రభుత్వం కోరుకుంటోంది. ఈక్రమంలో ప్రజాభవన్‌లో శనివారం అఖిలపక్ష ఎంపీల సమావేశం ఏర్పాటు చేసి, అన్ని పార్టీలకు ఆహ్వానం పంపించింది. కేంద్రంలో పెండింగ్ సమస్యల పరిష్కారం ఎంజెడాగా ఈ సమావేశం జరుగనుంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన ఉదయం 11 గంటలకు ప్రజాభవన్‌లో సమావేశం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. అలాగే కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండిసంజయ్‌లకు ఆహ్వానం పంపారు. అలాగే తెలంగాణ ఎంపీలందరికీ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఫోన్ చేసి ఆహ్వానించారు. అఖిలపక్ష

మిగతా 2లో..

## బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకులపై కేసీఆర్ సమీక్ష

- ఏప్రీల్ 27న జరిగే వేడుకలపై ప్రత్యేక సమావేశం
- పార్టీ ముఖ్యనేతలకు దిశానిర్దేశం

హైదరాబాద్,మార్చి 7(ప్రజాజ్యోతి): బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ వేడుకలపై పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగింది. ఏప్రిల్ 27న జరగబోయే బహిరంగ సభపై పార్టీ నేతలతో కేసీఆర్ సుదీర్ఘంగా చర్చించారు.

ఈ సందర్భంగా ఆవిర్భావ రజతోత్సవ వేడుకలపై పార్టీ నేతలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ వేడుకలపై పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగింది. ఏప్రిల్ 27న జరగబోయే బహిరంగ సభపై పార్టీ నేతలతో కేసీఆర్ సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆవిర్భావ రజతోత్సవ వేడుకలపై పార్టీ నేతలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు.

ఎర్రవల్లిలోని కేసీఆర్ నివాసంలో జరిగిన ఈ సన్నాహక సమావేశానికి కేటీఆర్, హరీశ్‌రావు, మధుసూదనాచారి, శ్రీనివాస్ గౌడ్, నిరంజన్ రెడ్డి, కేఆర్ సురేశ్, బండా ప్రకాశ్, సబితా ఇంద్రారెడ్డి, కవిత, గంగుల కమలాకర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, వినోద్ కుమార్, ఎర్రబెల్లి దయాకర్ రావు, లక్ష్మారెడ్డి, పద్మారావు గౌడ్, జగదీశ్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, దేశపతి శ్రీనివాస్, శేరి సుభాష్ రెడ్డితో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.



# నియోజకవర్గాలు ఒక్కటి కూడా తగ్గవు

## మోడీ నాయకత్వంలో త్వరలో జనగణన

### వచ్చే పార్లమెంట్ నాటికి మహిళా రిజర్వేషన్లు

### మహిళా దినోత్సవ శుభాకంక్షలు తెలిపిన కిషన్‌రెడ్డి



హైదరాబాద్,మార్చి 7(ప్రజాజ్యోతి): త్వరలోనే మోదీ నేతృత్వంలో జన గణన జరగబోతుందని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తెలిపారు. అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాల పునర్విభజన జరగబోతుందన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల నాటికి మహిళల రిజర్వేషన్లు అమలు అవుతాయని పేర్కొన్నారు. ఇప్పుడున్న స్థానాల్లో ఏ ఒక్క సీటు తగ్గకుండా అసెంబ్లీ, లోక్ సభ స్థానాల పునర్విభజన జరుగుతుందని వెల్లడించారు. కావాలనే ఇక్కడున్న రేవంత్ సర్కార్.. బీఆర్ఎస్, డీఎంకే పార్టీలు తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని పేర్కొన్నారు. ఏ రాష్ట్రంలో కూడా ఏ ఒక్క సీటును కూడా తగ్గించే ఆలోచన తమకు లేదని చెప్పారు. కొంతమంది దక్షిణ భారతంలో ఆల్ పార్టీ మీటింగ్ అంటూ హడావుడి చేస్తున్నారు.. జనాభా లెక్కల సేకరణ చేస్తూ నియోజకవర్గాల పునర్విభజన చేస్తామని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

మిగతా 2లో..

## 10న గ్రూప్-1 ఫలితాలు

**ప్రకటించిన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్**

హైదరాబాద్,మార్చి 7(ప్రజాజ్యోతి): గ్రూప్స్ ఫలితాల వెల్లడికి టీజీపీఎస్సీ తేదీలను ఖరారు చేసింది. ఈ నెల 10వ తేదీన గ్రూప్-1 ఫలితాలను వెల్లడించనుంది. 10 నుంచి 18వ తేదీ మధ్య గ్రూప్-1, 2, 3 ఫలితాలను విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. గ్రూప్-2 ఫలితాలకు సంబంధించి 11వ తేదీన జనరల్ ర్యాంకింగ్ జాబితా

మిగతా 12లో..

## 90శాతం వడ్డీ మాఫీ..

**ఆస్తిపన్ను చెల్లింపులో వడ్డీరాయితీ మరోమారు ఓటీఎస్ ప్రకటించిన ప్రభుత్వం**

హైదరాబాద్,మార్చి 7(ప్రజాజ్యోతి): గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఆస్తి పన్ను చెల్లింపు బకాయిదారులకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. 90 శాతం వడ్డీ మాఫీతో మొత్తం ఒకేసారి పన్ను బకాయిలు చెల్లించేలా మరోసారి ఓటీఎస్‌ను అమలు చేస్తున్నట్లు వెల్లడించింది. ఈ మేరకు పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి

మిగతా 2లో..

# మహిళలకు సానుభూతి కాదు.. సాధికారత అవసరం

### కేసు విచారణ సందర్భంగా మహిళా జడ్జి వ్యాఖ్య

### గుజరాత్‌లో నేడు అంతర్జాతీయ మహిళాదినోత్సవం

- మహిళా రక్షణలో పాల్గొననున్న ప్రధాని మోడీ
- మహిళల ఆర్థికాభివృద్ధి ప్రత్యేక చర్యలు
- మహిళలను వ్యాపారులను చేసేందుకు ప్రణాళికలు
- మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు
- అన్ని రంగాల్లో మహిళలకు ప్రాధాన్యత : మంత్రి సీతక్క





న్యూఢిల్లీ,మార్చి 7(ప్రజాజ్యోతి): మహిళలకు సానుభూతి కాదని, సమాజంలో సాధికారత అవసరమని సుప్రీంకోర్టు శుక్రవారం వ్యాఖ్యానించింది. ప్రస్తుతం సుప్రీంకోర్టులో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు మహిళా జడ్జీలలో ఒకరైన జస్టిస్ ఎం.త్రివేది మౌఖికంగా వ్యాఖ్యానించారు. బాధితురాలి పట్ల అందరి సానుభూతి ఉందని లైంగిక వేధింపుల కేసు విచారణ సందర్భంగా నిందితుడి తరపున వాదిస్తున్న న్యాయవాది సమర్థిస్తుండగా.. జడ్జి ఖండించారు. 'మహిళలకు సానుభూతి అవసరంలేదు. చట్టాలను సమర్థవంతంగా, కఠినంగా అమలు చేయడం ద్వారా వారికి సాధికారత కల్పించాలని జస్టిస్ త్రివేది పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలపై సీనియర్ న్యాయవాది స్పందిస్తూ.. ఇళ్లలో మహిళలకు అధికారం ఇవ్వాలి. అది జరుగుతోందని అన్నారు. ఈ వ్యాఖ్యలను జడ్జి మరోసారి ఖండించారు. కేవలం ఇళ్లలో ఉన్న మహిళల గురించి మాత్రమే కాదని అన్నారు. సమాజంలో ప్రతి చోటా ఉన్న మహిళలందరికీ సాధికారత అవసరమని జడ్జి స్పష్టం చేశారు. జడ్జి వ్యాఖ్యలతో న్యాయమూర్తి ఏకీభవిస్తూ.. 'అవును .. ప్రతి చోటా ' అని జోడించారు.

మిగతా 2లో..

# మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలి

– జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్







నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చి07:మహిళా సాధికారిత దిశగా మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు.శుక్రవారం జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద గల వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముఖ్య అతిథులు గా హాజరయ్యారు. కలెక్టర్, జిల్లా మహిళా అధికారులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ.. నేడు జిల్లా కేంద్రాలలో జిల్లా స్థాయిలో మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరుగుతుందనీ,శనివారం హైదరాబాద్ లో రాష్ట్రస్థాయిలో మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మహిళా దినోత్సవాన్ని పండగ వాతావరణంలో చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రతీ మహిళకు వ్యక్తిగత, కుటుంబ జీవితం ఉంటుందని, ఉద్యోగ పరంగా చాలామంది మహిళలు బాధ్యతలను నిర్వర్తిస్తున్నారని చెప్పారు. ఒక మహిళకు మరో మహిళే సపోర్ట్ చేయాలన్నారు. మహిళలంతా చైతన్యమై ఏదైనా అవసరం కలిగిన మహిళకు సాయం అందించాలన్నారు. మహిళా దినోత్సవాన్ని కేవలం రెండు రోజులే కాకుండా నిత్యం చేసుకోవాలన్నారు. ఇతర జిల్లాల మహిళలకు మనం స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు. జిల్లా అభివృద్ధికి మహిళా అధికారులు పురుషులతో సమానంగా కృషి చేయాలన్నారు. అందరికీ మహిళా దినోత్సవ శుభాకంక్షలు తెలిపారు.

**అమ్మతో పోల్చే దేశం మన భారత దేశం**

భారత మాత అని ఓ తల్లి పేరిట పోల్చే దేశం మనది అని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన మహిళా దినోత్సవ కార్యక్రమానికి తాను రావడం ఆనందంగా ఉందని అభిప్రాయ పడ్డారు. జిల్లాలో జిల్లా పరిపాలన అధికారి( కలెక్టర్) తో పాటు ఆర్టీవో, జెడ్పీ సీ ఈ ఓ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని, కలెక్టరేట్ ఏ ఓ, డీ డబ్ల్యు ఓ, ఇలా జిల్లా అధికారులందరూ మహిళలే ఉన్నారని,ఈ కార్యక్రమాన్ని చూస్తుంటే నారాయణ పేట లో జరుగుతున్నట్లు లేదని, హైద్రాబాద్ రవీంద్రభారతిలో జరుగుతున్న అనుభూతి తనకు కలుగుతుందన్నారు. జిల్లాలోని మహిళా అధికారులు అంకితభావంతో పనిచేస్తారని కొనియాడారు. దేశంలోని మంచినీటి నదులన్నీ మహిళల పేరుతోనే ఉన్నాయని,ఆ నదులన్నీ వెళ్లి కలిసే సముద్రం మగవాడి పేరిట ఉన్నా సముద్రంలో ఉప్పు నీరు ఉంటుందని,అది తాగడానికి రాదని తెలిపారు.ఈ దేశంలో మహిళలకి ఎంతో గౌరవం ఉందని, సాంప్రదాయ మహిళా ఎలా ఉండాలో మన దేశంలోని మహిళను ప్రపంచ దేశాలకు చూపించే స్థాయి మనదే అన్నారు. కట్టు బొట్టు నిండుతనానికి మన భరతమాత నిదర్శనం అన్నారు.ఝాన్సీ లక్ష్మీ, జిజియా బాయి,మొదటి మహిళా టీచర్ అయిన సావిత్రి బాయిని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. నేడు దేశంలో,రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితులు బాగుండి కుటుంబాలు నిల దొక్కుకుంటున్నాయంటే అది మహిళల వల్లే సాధ్యం అవుతోందన్నారు. స్త్రీ లేకపోతే సృష్టే లేదన్నారు.ఒక ఇంటిని చక్కగా నడిపే వ్యవస్థ ఆ ఇంటి యజమానురాలిదే అన్నారాయన. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలను మహిళల పేరిటే అమలు చేస్తోందని చెప్పారు. రాజకీయంగా మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కావాలని,రాజ్యసభ,6 చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం ఉండాలని కోరుకునే వాళ్లల్లో తాను ఒకడిని అన్నారు.జిల్లాలోని మహిళలందరికీ తాను ఒక సోదరుడిలా అండగా ఉంటానని భరోసా ఇస్తూ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తో పాటు జిల్లా స్థాయి మహిళా అధికారులను అందరిని ఆయన శాలువా తో సన్మానించారు. అలాగే మహిళా దినోత్సవ సందర్భంగా నిర్వహించిన వివిధ ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు జిల్లా కలెక్టర్ తో కలిసి ఆయన జ్ఞాపికలను అందజేశారు. జిల్లా అధికారినిలకు కలెక్టర్, ఎమ్మెల్యే ప్రశంసా పత్రాలను అందజేశారు.అంతకు ముందు కార్యక్రమాన్ని ఉద్దేశించి సభాధ్యక్షురాలు డి డబ్ల్యు ఓ జయ, జెడ్పి డిప్యూటీ సీఈవో జ్యోతి, ఆర్టీవో మేఘా గాంధీ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ సౌభాగ్య లక్ష్మి, కలెక్టరేట్ సూపరింటిండెంట్ అఖిల ప్రసన్న, డిఆర్డిఓ మొగులప్ప మాట్లాడారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో జయసుధ, జి సి డి ఓ నర్మద, నారాయణపేట, మక్తల్, మద్దూర్ సిడిపిఓలు, సూపర్ వైజర్లు, అంగన్ వాడీ టీచర్లు, వివిధ శాఖలకు చెందిన మహిళా అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

– జిల్లా జడ్జి బి రాజేష్ బాబు





నాగర్ కర్నూల్ (టౌన్)మార్చి 07 ప్రజా జ్యోతి మహిళలు పురుషులకు సమానంగా అన్ని రంగాలలో రాణించి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని జిల్లా న్యాయమూర్తి డి.రాజేష్ బాబు అన్నారు.శుక్రవారం రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్ కర్నూల్ ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా న్యాయమూర్తి రాజేష్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగ డి.రాజేష్ బాబు మాట్లాడుతూ సమాజంలో మహిళలు పురుషులకు సమానంగా అన్నిరంగాలలో రాణిస్తున్నారని, పురుషులకు సమానంగా మహిళలు ప్రతి రంగంలో ఎన్నో ఉన్నత పదవుల్లో ఉన్నారని ప్రతి పురుషుడి విజయం మనక స్త్రీ కృషి తప్పనిసరిగా ఉంటుందని,పూర్వపు రోజుల్లో స్త్రీలు ఇంటికే పరిమితం అయ్యే వారిని కానీ ఈ రోజుల్లో స్త్రీలు ఇంటి నుండి ధైర్యంగా బయటకు వచ్చి అన్ని రంగాలలో రాణిస్తున్నారని అన్నారు.మహిళలు చదువులోనే కాకుండా రాజకీయాలు, వ్యాపారం, మరియు ఇతర రంగాలలో మగవారికి ధీటుగా రాణిస్తున్నారన్నారు.అనంతరం డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ జి.సబిత మాట్లాడుతూ స్త్రీలు అన్ని రంగాలలో రాణించాలని,స్త్రీ లకు కుటుంబ సభ్యులు సహకారం అందించాలని అన్నారు.స్త్రీలకు కూడా పురుషులతో సమానంగా అన్ని రంగాల హక్కులు కల్పించడం జరిగిందని,స్త్రీలు నిర్భయంగా వారికి నచ్చిన రంగాలలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు.ఈ సందర్భంగా న్యాయశాఖ మహిళా ఉద్యోగులను శాలువాలు, మొమెంటోలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎన్.శ్రీనిధి,జూనియర్ బార్ అధ్యక్షుడు రాధాకృష్ణ, సెక్రటరీ పర్వత్ రెడ్డి,న్యాయవాదులు,న్యాయశాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

## తెలంగాణలో రానున్నది బీజేపీ ప్రభుత్వం

జిల్లా కార్యవర్గ సభ్యుడు సురేందర్ రెడ్డి



అడ్డాకుల. మార్చి 7 (ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్రంలో రానున్నది భారతీయ జనతా పార్టీ ప్రభుత్వమని బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు బొక్కలపల్లి సురేందర్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. శుక్రవారం " ప్రజా జ్యోతి " తో ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో రెండు స్థానాలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు గెలుపొందడం హర్షణీయమని ఆనందం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ దినదినాభివృద్ధి చెందుతుందని, ఓటు బ్యాంకు గతంతో పోలిస్తే విపరీతంగా పెరిగిందని తెలిపారు. విద్యావంతులు, మేధావులు, ప్రభుత్వ ఉద్యోగులు, నిరుద్యోగులు, రైతులు, నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి బిజెపికి తమ మద్దతు తెలుపుతున్నారని వివరించారు. ఇందుకు ఉదాహరణ ఇటీవల జరిగిన రెండు ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలే నిదర్శనమని పేర్కొన్నారు. గ్రామస్థాయి నుండి పార్టీని బలోపేతం చేయడంతో పాటు కార్యకర్తలను పెంచుకునే విధంగా ప్రయత్నం చేస్తామని వివరించారు.

## దేశంలో మహిళలపై హింసను అరికట్టాలి

– సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పద్మ



అలంపూర్,మార్చి 07(ప్రజా జ్యోతి) : దేశంలో మహిళలపై, బాలికలపై జరుగుతున్న హింసను అరికట్టి సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పద్మ డిమాండ్ చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 20వ శతాబ్దం ప్రారంభంలో క్రూరమైన దోపిడీ, అమానవీయ పని పరిస్థితులకు, సామ్రాజ్యవాద యుద్ధాలకు వ్యతిరేకంగా తమకు ఓటు హక్కు కావాలనే డిమాండ్ తో మహిళా కార్మికులు చేసిన పోరాట ఫలితంగానే మహిళా దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. కానీ నేడు పెట్టుబడుదారులు కార్పొరేట్ శక్తులు మహిళా దినోత్సవ ప్రాధాన్యాన్ని తెలియజేయకుండా సమాజాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలు బాలికలపై జరుగుతున్న హింసను అరికట్టడంలో దారుణంగా విఫలమయ్యాయని విమర్శించారు. మహిళలను శ్రమదోపిడి చేస్తూ వారికి సమానత్వాన్ని నిరాకరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పని ప్రదేశాలలో మహిళలపై జరుగుతున్న లైంగిక దాడులను అరికట్టడంలో దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందించడం లేదని విమర్శించారు. అన్ని రంగాలలో మహిళలకు సమాన పనికి సమాన వేతనాన్ని అమలు చేయకుండా, లింగ వివక్ష తొలగించకుండా, మహిళా రిజ్వేషన్లను అమలు చేయకుండా, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు మహిళా దినోత్సవాన్ని జరిపే అర్హత లేదన్నారు. నాటి పోరాట స్ఫూర్తితో మహిళలోకం విస్తృతమైన ప్రజా ఉద్యమాల ద్వారా ప్రజాతంత్ర హక్కుల కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు సునీత, పుష్పవతి, రాధా, లక్ష్మి, పద్మ, సారిక, అభేదా, సరస్వతి, సునీత, సిఐటియు జిల్లా కార్యదర్శి వివి నరసింహ, జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా

# ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్







నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చి07:నారాయణపేట జిల్లాలో వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు.ప్రస్తుతం గ్రామాలలో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతున్నందున నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. శుక్రవారం జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద గల వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రంలో అన్ని మండలాల ఎంపీడీవోలు,ఎంపీ ఓలు, పంచాయతీ కార్యదర్శులతో యూడీ ఐ డీ, ఇందిరమ్మ ఇళ్లు, ఎల్ ఆర్ ఎస్, డి ఎస్ ఆర్, వీసీ పీసీ, సమ్మర్ యాక్షన్ ప్లాన్ అంశాలపై సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గ్యాంగ్వర్ తో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ.. జిల్లాలోని రెడ్, ఎల్లో యాబిటేషన్స్ లలో పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండి తాగునీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు.పారిశుధ్యం పరంగా మెరుగైన సేవలను అందించాలన్నారు. జిల్లాలోని మాగనూర్, ఉజ్జెల్లి, కొల్లూర్, అడవి సత్యవార్, ఐనాపూర్, తంగిడి, కుసుమూర్తి గ్రామాల్లో తాగునీటి పరిస్థితి ప్రస్తుతం ఎలా ఉందని ఆయా గ్రామాల కార్యదర్శులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మండల అధికారులు సైతం రోజూ గ్రామాల్లో పర్యటించి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన యూడీఐడి పోర్టల్ పై గ్రామ సభలలో అవగాహన కల్పించాలన్నారు. అలాగే ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించాలని,కాల్ సెంటర్ల నుంచి దరఖాస్తు దారులందరికి ఫోన్ చేసి ఫీజు చెల్లించేలా వారికి అవగాహన కల్పించాలన్నారు. రోజూ వారీగా ఎల్ ఆర్ ఎస్ ఫీజు లక్ష్యాన్ని నిర్దేశించుకుని టార్గెట్ ను పూర్తిచేయాలని ఆదేశించారు. ముఖ్యంగా జిల్లాలోని సింగారం,మరికల్,ఊట్కూరు లో పెద్ద సంఖ్యలో ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులున్నాయని ఆయా గ్రామాల కార్యదర్శులతో పాటు ఎంపీడీఓ లు టార్గెట్ ప్రకారం ఫీజు వసూలు చేయాలన్నారు. జిల్లాలోని మున్సిపాలిటీలలో ఎల్ఆర్ఎస్ ఫీజు వసూళ్లు ఆశాజనకంగా ఉన్నాయని, కానీ గ్రామీణ ప్రాంతాలలో సరిగ్గా లేవని కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. గ్రామాల్లో ఉపాధి హామీ పనుల్లోనూ వేగం పెంచాలని సూచించారు. కాగా అంతకు ముందు స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గ్యాంగ్వర్ యూడీ ఐ డి, ఇందిరమ్మ ఇండ్లు, ఎల్ ఆర్ ఎస్, డీ ఎస్ ఆర్, వీసీ పీసీ, సమ్మర్ యాక్షన్ ప్లాన్ అంశాలపై ఎంపీడీఓ లు,ఎంపీఓ లు, పంచాయతీ కార్యదర్శులతో సుదీర్ఘంగా చర్చించి, అంశాల వారీగా నిర్దేశించిన లక్ష్యాలను గడువులో చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ మొగులప్ప, డిపిఓ కృష్ణ, జెడ్పి డిప్యూటీ సీఈవో జ్యోతి, డీ డబ్ల్యూ ఓ జయ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరవతోలో వోల్టేజ్ సమస్య పరిష్కారం



నాగర్ కర్నూల్, మార్చ్ 07 ప్రజా జ్యోతి నాగర్ కర్నూల్ మండల పరిధిలోని బొందల పల్లి తో పాటు చుట్టు పక్కల గ్రామాల రైతులు లో- వోల్టేజీ సమస్యతో ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఎమ్మెల్యే డా.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడంతో స్పందించిన ఎమ్మెల్యే నువ్వుంటేజీతో ఇబ్బందులు పడుతున్న రైతులను ఆదుకునేందుకు రైతులు,గ్రామస్తుల కోరిక మేరకు విద్యుత్ శాఖ నుంచి కొత్తగా ఒక కిలోమీటర్ల మేర విద్యుత్ లైను ఏర్పాటు చేయించి బొందలపల్లి గ్రామానికి విద్యుత్ సరఫరాను గోపాల్ పేట సబ్ స్టేషన్ నుంచి నాగర్ కర్నూల్ విద్యుత్ సన్స్టేషన్ కు మార్పించి శుక్రవారం విద్యుత్ అధికారులతో కలిసి పూజల నిర్వహించి ప్రారంభించారు.



## విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలి

– ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి







నాగర్ కర్నూల్, మార్చి 07 ప్రజా జ్యోతి విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని నాగర్కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు.శుక్రవారం నాగర్ కర్నూల్ మండల పరిధిలోని మంతటి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో %జీూ=% ఫౌండేషన్ (సతీష్ రెడ్డి గగ్గలపల్లి) ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, ఎగ్జామ్ ప్యాడ్ లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో చదివే విద్యార్థులు ప్రభుత్వం మందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలను చేరుకొని,చదివిన పాఠశాలకు,తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తేవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు,వైస్ ఎంపీపీ నిర్మల జానకి రాములు,జె ఎస్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ సతీష్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ కావలి శ్రీను,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## 50 ఏండ్లకు ఒక్కటైన పూర్వ విద్యార్థులు.. ఘనంగా గోల్డెన్ జూబ్లీ వేడుకలు



**దామెర, మార్చి 7 (ప్రజాజ్యోతి):** హనుమకొండ జిల్లా దామెర మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు 50 యేండ్లకు ఒక్కట్టయ్యారు. శుక్రవారం రోజున దామెర జిల్లా పరిషత్ పాఠశాలలో 1974 - 75 సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు గోల్డెన్ జూబ్లీ వేడుకలు నిర్వహించి అలనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. గత స్మృతులను ప్రస్తుత విద్యార్థులతో నెమరు వేసుకున్నారు. 50 ఏళ్ల క్రితం విద్యా బుద్దులు నేర్పిన ఉపాధ్యాయుడు కొరివి గారిని పిలిచి ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి మాడుగుల ధనుంజయ శర్మ పాఠశాలకు సరస్వతి విగ్రహాన్ని బహుకరించి, ఏర్పాటు చేయించారు. అట్టి విగ్రహాన్ని ప్రారంభించారు. పూర్వ విద్యార్థులు 50 ఏళ్ల తర్వాత ఒకచోట కలుసుకోవడానికి ధనుంజయ శర్మ ఎంతగానో శ్రమించారని పలువురు ఆయనను అభినందించారు. ఎంతో శ్రమ కూర్చి ఆరు నెలలుగా కష్టపడి అందరూ తోటి విద్యార్థులను ఒకచోట కలిపేందుకు కృషిచేసిన ధనుంజయ శర్మను పాఠశాల ప్రధానోపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించి అభినందించారు.

## బిజెపికి రాజనామా చేసి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న హరీష్



**భీమదేవరపల్లి మార్చ్ 07 ప్రజా జ్యోతి:** గత కొద్దిరోజులుగా బిజెపి పార్టీలో కొనసాగుతూ రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ తీర్థం తీసుకున్న ధర్మారం గ్రామానికి చెందిన బిజెపి నాయకుడు గాడి పెల్లి హరీష్ కుమార్. గతంలో వృక్ష ప్రసాద దాత, బిజెపి రాష్ట్ర నాయకులు జన్నపురెడ్డి సురేందర్రెడ్డి అనుంగా శిష్యుడుగా కొనసాగిన గాడి పెల్లి హరీష్ కుమార్ శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా హరీష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ చేస్తున్న మంచి పనులను చూసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు తెలిపారు. మండల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టి పెల్లి ఐలయ్య హరీష్ కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా పంచాయతీ సెక్రెటరీలకు ఘనంగా సన్మానం..



**ఆత్మకూరు, మార్చి 7 (ప్రజాజ్యోతి):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని వివిధ గ్రామ పంచాయతీలకు చెందిన మహిళా పంచాయతీ కార్యదర్శులను ఘనంగా సత్కరించారు. శుక్రవారం ఆత్మకూరు మండలంలోని మహిళా పంచాయతీ సెక్రటరీలను మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. ప్రతి రంగంలో మహిళ అత్యున్నత స్థానంలో ఉంటూ, గృహములో గృహిణిగా ఉంటూ ప్రతి రంగంలో రాణిస్తున్న మహిళలకు మహిళా దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళా పంచాయతీ కార్యదర్శులు శ్వేత, అనూష, సృజన, అరుణ, కళ్యాణి, అమిత, సంధ్య, లావణ్య, సంపూర్ణ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏం శ్రీనివాస్ రెడ్డి ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శుల సంఘ అధ్యక్షుడు రాజు, ఇతర పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## వరంగల్ హాస్పిటల్‌లో భూక్యా మల్లన్నను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

* 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందచేత.



**రాయపర్తి, మార్చి 7. ప్రజా జ్యోత** పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు యశస్వినిరెడ్డి,ఇంచార్జి ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం రాయపర్తి మండలంలోని ఎర్రకుంట తండా గ్రామంలో వ్యవసాయ భూమి బోర్ నీటి సమస్య కారణంగా జరిగిన వివాదంలో మనస్తాపం చెంది హన్మకొండ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న భూక్య మల్లన్న ను పరామర్శించి, అన్ని వివరాలు తెలుసుకున్న పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి,మండల నాయకులతో ఫోన్‌లో మాట్లాడి తక్షణ సహాయ చర్యలు తీసుకున్నారు. హాస్పిటల్‌కు వెళ్లిన మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి ,ఝాన్సీ రెడ్డి తో ఫోన్‌లో మాట్లాడించి బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పించారు. ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశానుసారం మండల పార్టీ తరపున తక్షణ ఆర్థిక సహాయంగా ₹10,000/- అందజేశారు.హాస్పటల్ కి వెళ్లిన వారిలో మండల యూత్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్, సత్తూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆశావర్కర్‌పై లైంగిక దాడిని పౌర సమాజం ఖండించాలి

* ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి
* కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య డిమాండ్



**మరిపెడ,మార్చి07(ప్రజాజ్యోతి)** దళిత ఆశా వర్కర్ పై అత్యాచారం జరిగి వారం రోజులు గడిచినప్పటికీ పోలీసులు ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని,పౌర సమాజం ఈ చర్యలను ఖండించాలని,తక్షణమే అత్యాచారం చేసిన ఆ నిందితున్ని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్)జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం మరిపెడ మండల కేంద్రంలోని ఆశా కార్యకర్తలతో కలిసి జగిత్యాల ఘటనపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిన్నా లచ్చయ్య మాట్లాడుతూ జగిత్యాల జిల్లా రాయికల్‌లో దళిత ఆశావర్కర్ గత నెల 27న శివరాత్రి రోజు డ్యూటీ పూర్తి చేసుకొని ఇంటికి తిరిగి వెళ్తుండగా,ఒక కామాందుడు దౌర్జన్యం చేసి,బెదిరించి ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఘటన జరిగివారం రోజులవుతున్నప్పటికి పోలీసులు ఇప్పటి వరకు ఎలాంటి చర్యలుతీసుకోకపోవడందురదృష్టకరమన్నారు.తక్షణమే నిందితునిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈఘటనపై పోలీసుల నిర్లక్ష్యం వహించడం సరికాదన్నారు.ప్రభుత్వం కఠినంగావ్యవహరించకపోవడంతో ఇలాంటి ఘటనలు మళ్లీ మళ్లీ జరుగుతున్నాయని విమర్శించారు. ఇలాంటి ఘటనలను పునరావృతం కాకుండా ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించి,చట్టాలను పటిష్టంగా అమలు చేయాలన్నారు. మహిళల రక్షణ కోసం తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.దళిత ఆశా వర్కర్ కు మెరుగైన వైద్యం చేయించాలని ఆ నిందితుడిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆమె కుటుంబానికి నష్ట పరిహారం అందజేయాలని కోరారు.పోలీస్ యంత్రాంగం నిందితునికి అండగా ఉండి,బాధితురాలికి అన్యాయం చేసే వైఖరి అవలంభిస్తున్నట్టు కనపడుతుందన్నారు.ఫాస్ట్‌ట్రాక్ కోర్టును ఏర్పా టు చేసి నిందితున్ని కఠినంగా శిక్షించాలని. బాధితురాలుకి,ఇంటి స్థలం ఇచ్చి,ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు. అంతేగాక ప్రభుత్వ ఉద్యోగం, ఇతర ఆర్థిక సహాయ సహకారాలు అందించాలని కేవీపీఎస్ డిమాండ్ చేసిందన్నారు. ఈ అత్యాచార సంఘటనపై నిర్లక్ష్యం వహించిన స్థానిక పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు పి పార్వతమ్మ,జి భార్గవి,బి కైక,డి.పుష్ప,ఎస్ కె నసీమా, మాధవి,రహేళ తదితరులు ఉన్నారు.

# బిజెపి నాయకుల్లారా ఖబర్దార్



* మంత్రి పొన్నం ప్రభాకర్ పై అనుచితల వ్యాఖ్యలు చేయడం మానుకోవాలి

**భీమదేవరపల్లి మార్చ్ 07 ప్రజా జ్యోతి:** మంత్రి పొన్నం ప్రభాకర్ పై అనుచితల వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని బిజెపి నాయకులకు కాంగ్రెస్ నాయకులు వార్నింగ్ ఇచ్చారు. బిజెపి నాయకులకు దమ్ముంటే కేంద్రంలో అధికారంలో ఉన్న కరీంనగర్ జిల్లాకు గాని హుస్నాబాద్ నియోజకవర్గం లోకాని ఎన్ని నిధులు తెచ్చారో చెప్పాలి అంతేకానీ మొన్న జరిగినటువంటి ఎమ్మెల్సీ ఎలక్షన్స్ లో గెలిచామని తెలంగాణ కోసం వీర పోరాటం చేసిన ప్రభాకర్ అన్న పై వ్యంగ్యంగా స్థాయికి మించి మాట్లాడడం సరైనది కాదని అన్నారు.ప్రజాస్వామ్యంలో గెలుపోటములు సహజమని గతంలో టీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డి 20వేల పైచిలుకు ఓట్ల మెజార్టీతో గెలుపొందిన విషయాన్ని గుర్తుంచుకోవాలని మొన్న గెలిచిన గెలుపు బిజెపి పార్టీ ది కాదని అది బిజెపి బీఆర్ఎస్ చీకటి ఒప్పందానికి నిదర్శనమని మీకు దమ్ముంటే అభివృద్ధిలో పోటీ పడాలని కేంద్ర మంత్రిగా బండి సంజయ్ రాష్ట్రానికి ఏం చేశారని రాష్ట్ర మంత్రిగా పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ నియోజకవర్గానికి అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు. ఈ విషయంలో మీకేమైనా సందేహం ఉంటే బహిరంగ చర్చకు సిద్ధమని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని వర్గాలకు మేలు చేసే విధంగా ఉన్నాయని వచ్చే నెలలో భూ సమస్యల పరిష్కారానికి భూభారతి ని తీసుకొస్తున్నట్లు అదేవిధంగా మహిళా సంఘాల ఆర్థిక అభివృద్ధికి తోడ్పడే విధంగా ప్రజా ప్రభుత్వం చేస్తుంటే దీన్ని ఓర్వలేని మీరు మా బీసీ బిడ్డ రాష్ట్ర రవాణా శాఖ మంత్రులు పొన్నం ప్రభాకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని లేకుంటే మీకు ప్రజలే తగిన బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిట్టెం పెల్లి ఐలయ్య, మాజీ మండల అధ్యక్షులు ఊస కోయిల ప్రకాష్ ,యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గజ్జెల రమేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు జక్కుల అనిల్ యాదవ్, మాజీ ఎంపీటీసీలు ఘనవేని కొమురయ్య, బొల్లంపల్లి రమేష్, చిట్కూరి రామచంద్రం సీనియర్ నాయకులు ఎదులాపురం తిరుపతి, గొల్లపల్లి రవీందర్ ,గ్రామ శాఖ అధ్యక్షుడు భాష, ఎన్ఎస్ఈ నాయకుడు తాళ్ల అరవింద్ వేణు ప్రవీణ్ గ్రామశాఖ అధ్యక్షుడు సయ్యద్ భాష ,గాడి పల్లి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని అవమానపరిచిన దుండగులను అరెస్టు చేయాలి



**భీమదేవరపల్లి మార్చ్07 ప్రజా జ్యోతి:** జగిత్యాల్లో అంబేద్కర్ విగ్రహానికి చెప్పుల దండ వేసిన మూర్ఖులను వెంటనే అరెస్ట్ చేయాలని మండల అంబేద్కర్ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని ముల్కనూర్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని అవమానపరిచిన దుండగులను అరెస్టు చేయాల నీ తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు చెప్యాల ప్రకాష్, కండె సుధాకర్ అన్నారు.తరతరాలుగా యుగయుగాలుగా పీడిత ప్రజలు బడుగు బలహీన, అనగారిన వర్గాల పేద ప్రజలు బానిసత్వానికి అంటరానితనానికి లోన అవుతుంటే ప్రత్యక్షంగా అనుభవించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ తన జీవితాన్ని మొత్తం త్యాగం చేసి రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు ప్రపంచ దేశాలు మెచ్చుకునే విధంగా భారత రాజ్యాంగాన్ని రచించిన మహా మేధావి నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలను అవమానపరచడం ఈ రోజుల్లో కూడా జరగడం అనేది సిగ్గుచేటు అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దీనికి బాధ్యత వహించాలి ఒక ప్రత్యేకమైనటువంటి చట్టాన్ని ఏర్పాటు చేసి అంబేద్కర్ యొక్క విగ్రహాలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం నంగునూరు గ్రామంలో శుక్రవారం కొందరు గుర్తు తెలియని వ్యక్తులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి చెప్పుల దండ వేయడం బాధాకరైనటువంటి విషయం ఇది భారతదేశంలో ఉన్నటువంటి యావ త్ ప్రజానీకానికి బాధ కల్పించే విషయం కాబట్టి ప్రభుత్వాలు వెంటనే చొరవ తీసుకొని దుండగులను కఠినంగా శిక్షించాలని పోలీస్ శాఖకు ఆదేశాలు జారీ చేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్,, రాష్ట్ర కార్యదర్శి కండె సుధాకర్,, రాష్ట్ర కార్యదర్శి తొందూరి ఎల్లన్న బహుజన్, హుస్నాబాద్ మండలం అధ్యక్షులు బెజంకి బాబు, హుస్నాబాద్ మండలం ప్రధాన కార్యదర్శి మెరుగు వెంకన్న, భీమదేవరపల్లి మండల నాయకులు ఎర్ర కార్తీక్, బెజ్జంకి వంశీ, వేముల జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా శ్రామిక పోరాట దినం సందర్భంగా మహిళా సదస్సు



**నరసింహులపేట మార్చి 7 (ప్రజా జ్యోతి)** అంతర్జాతీయ మహిళా పోరాట దినం సందర్భంగా మార్చి 8న తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహిళా సదస్సును విజయవంతం చేయాలని టి పి టి ఎఫ్ నరసింహాల పేట మండల అధ్యక్షులు వై క్రాంతి కుమార్ పిలుపునిచ్చారు. మహిళా సదస్సుకు సంబంధించిన కరపత్రాలను నరసింహుల పేట కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా క్రాంతి కుమార్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా స్త్రీ సామాజిక ఆర్థిక రాజకీయ చిత్రపటంలో వ్యవస్థాపరమైన చెప్పుకోదగ్గ మార్పులు కనిపిస్తున్నాయని దీని వెనుక దశాబ్దాల పోరాటాలు ఉన్నాయన్నారు స్త్రీలు వ్యక్తిగతంగా లింగ వివక్షకు గురికాకుండా సమాన విద్య, ఉద్యోగ అవకాశాలు అందించడంలో వ్యవస్థాపరమైన మార్పులు వచ్చినప్పటికీ ఇంకా పని ప్రదేశాలలో మహిళలకు సురక్షిత వాతావరణం లేదని పనివేళల్లో రవాణాలో, మహిళలు సాఫీగా ఉద్యోగం చేసే పరిస్థితులు లేకపోవడం బాధాకరమని అన్నారు. స్త్రీ అభివృద్ధి దేశాభివృద్ధి అనే నినాదంతో మార్చి 8న అంతర్జాతీయ మహిళా పోరాట దినాన్ని ఒక సామాజిక బాధ్యతగా టిపిటిఎఫ్ ప్రజల ముందుకు తీసుకు వస్తుందన్నారు. ఈ మహిళా సదస్సును విజయవంతం చేయాలని కోరినారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఎనమాల శ్రీనివాస్ జిల్లా కౌన్సిలర్ వడ్లూరి వేణుగోపాల్ కోట శేఖర్ స్పెషల్ ఆఫీసర్ స్వప్న మేడం కవితా రాణి ఇతర మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

- ఎకరానికి లక్షా ఇరవై వేలు ఇవ్వాలని సిపిఎం నాయకులు డిమాండ్
- డీలర్లు ఒప్పంద పత్రాలు రైతులకు అందజేయాలి



**వెంకటాపురం,మార్చి 7 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో వివిధ రకాల బహుళ జాతి విదేశీ కంపెనీల బాండ్ మొక్కజొన్న సాగుచేసి నష్టపోయిన మొక్కజొన్న రైతులందరికీ ఎకరానికి లక్ష ఇరవై వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గ్యానం వాసు డిమాండ్ చేశారు.శుక్రవారం సిపిఎం బృందం మండలంలోని కొత్త గుంపు,తిప్పాపురం ,కలిపాక,పెంకవాగు,ఆలుబాక,గ్రామాలలో పర్యటించి మొక్కజొన్న రైతులను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా గ్యానం వాసు మాట్లాడుతూ.. మండలంలో సింజెంటా,హైటెక్,మాన్సెంట,సిపి వంటి విత్తన కంపెనీలు మండలంలో వేలాది ఎకరాలను మొక్కజొన్న సాగు చేయించాయని పేరుకు మాత్రమే బాండ్(ఒప్పంద వ్యవసాయం)రైతులకు కంపెనీకి మధ్య ఎటువంటి ఒప్పందాలు ఉండవని కేవలం డీలర్లతో కంపెనీలు ఒప్పందాలు చేసుకొని రైతులకు ఒప్పందాలు లేకుండా డీలర్లు వ్యవసాయం రైతులతో చేయిస్తున్నారని విమర్శించారు.రైతులకు కంపెనీ నుండి వచ్చే సదుపాయాలను, ఉచితలను,రాయితీలను వారికి అందజేయడం లేదని ఆరోపించారు. ఒప్పంద వ్యవసాయంలో రైతులకు ఎటువంటి ప్రయోజనాలు ఉన్నాయో తెలియని పరిస్థితిలో రైతాంగాన్ని డీలర్లు ఉంచుతున్నారని పేర్కొన్నారు.కంపెనీ ప్రకటించిన మద్దతు ధరలు రైతాంగానికి చెప్పకుండా డీలర్లు తమ ఇష్టా ప్రకారంగా పంట రేటు నిర్ణయిస్తున్నారని తెలిపారు.నేరుగా కంపెనీ సిబ్బందితో రైతులకు మధ్య ఒప్పందం జరిగేలాగా ప్రభుత్వ ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు.మొక్కజొన్న రైతులకు నష్టపరిహారం అందేంత వరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దశలవారి ఆందోళన చేపడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఇర్పా శీను,సోలం రంగయ్య,హర్షిక కృష్ణ ,మడకం చంద్రరావు,సోడి ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాల రామచంద్రం కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీమంత్రి



**రాయపర్తి ,మార్చి 7 ,ప్రజా జ్యోతి.** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి (చిట్యాల) ఐలమ్మ మనవడు పాలకుర్తి మాజీ సర్పంచ్ చిట్యాల రామచంద్రం శుక్రవారం మరణించిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారి బౌతిక దేహానికి పూల మాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించి అధికార లాంచనాలతో అంత్యక్రియలు చేయాల్సింది అని ప్రభుత్వాన్ని, అధికారులను కోరిన రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు.

## మరిపెడలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం




**మరిపెడ,మార్చి07(ప్రజాజ్యోతి)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలోజిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల సీతారాంపురం నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా మనందరినీ గొప్పగా సన్మానించారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎం రామచంద్ర మాట్లాడుతూ ఏ దేశంలో అయితే స్త్రీ పూజించబడుతదో స్త్రీ సమానత్వం పొందుతూ అన్ని విధాలుగా అక్కడ దేవతలు కొలువుంటారని ఒక తల్లిగా, ఒక చెల్లిగా అక్కగా ఒక సతీమణిగా తన బాధ్యత నిర్వహిస్తూ సంసారాన్ని సంసారాన్ని కొనసాగిస్తూనే మరొక చేతితో అధికారాన్ని రాజకీయాన్ని ఉద్యోగాలని ఇతర వృత్తులను నిర్వహిస్తూనే ఈ దేశానికి సంపదను పెంపొందించడంలో భాగస్వాములు అవుతున్నారు అన్నారు.అంత మాత్రమే కాదు స్త్రీలు తలుచుకుంటే ఏదైనా సాధించగలరు ఎంతవరకైనా వెళ్లగలరు అది భారతమైనా రామాయణమైన మూలం స్త్రీలే.అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇందిరా మేడం సువర్ణ అనురాధ మేడం రాధిక మేడం శ్రీదేవి మేడం ఉమారాణి,స్వప్న, భద్ర మరియు వెన్నెల మేడం లను సనంగా సన్మానించడం జరిగింది. ఇందులో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఇతర ఉపాధ్యాయ బృందం అందరూ పాల్గొనడం జరిగింది.

## మిషన్ 95 లో భాగంగా ఎయిడ్స్ పై విస్తృత ప్రచారం,నిర్ధారణ పరీక్షలు

**మరిపెడ,మార్చి07(ప్రజాజ్యోతి)** సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సంస్థ తొర్రూరు టిఐ ఆధ్వర్యంలో మరిపెడ బంగ్లా మండల కేంద్రంలోని డక్న-లంబ తండాల్లో తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి సహకారంతో శుక్రవారం ములుగు దిశ క్లస్టర్ సమన్వయంతో ఎయిడ్స్ పై విస్తృత ప్రచారం చేస్తూ మొబైల్ వ్యాన్ ద్వారా హెచ్ఐవి ఎయిడ్స్ నిర్ధారణ పరీక్షలు నిర్వించినట్టు సంస్థ ప్రాజెక్టు మేనేజర్ శాంతరాజ్ తెలిపారు.ఎయిడ్స్ పై ప్రజలకు ఉన్న అపోహను తొలగించుటకు అనేక రకాలుగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని, ప్రతి పౌరులు విధిగా నిర్ధారణ పరీక్షలు చేసుకోవాలి వారి తమ స్థితిని తెలుసుకునే అవకాశం ఉందని,అంటూవ్యాధి కాదు అంటించుకునే వ్యాధి అని అవగాహన తోనే దీనిని అంతరించడం సాధ్యం అన్నారు.ఏదైనా సందేహాలకు టోల్ ఫ్రీ నెంబర్ 1097 సంప్రదించి పలు సూచనలు తెలుసుకోవచ్చు అని, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చూపినట్లైతే చట్టపరమైన చర్యలు తీసుకుంటారని తెలిపారు. అపోహలు తొలగించుకొని ఆనందకరమైన జీవితాన్ని గడపాలని, వ్యాధిగ్రస్తులకు కౌన్సిలింగ్ ద్వారా వారికి మనోధైర్యం కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కుమారస్వామి,నాగేందర్ బాబు సంస్థ అవుట్ రిచ్ వర్కర్లు బాలాజీ, మల్సూర్, సిబ్బంది సత్తి, అనురాధ,రజిత, తదితరులు పాల్గొన్నారు.



## మాజీ వైస్ ఎంపీపీ కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే గాదరి పరామర్శ

తుంగతుర్తి, మార్చి 7, (ప్రజా జ్యోతి)
తుంగతుర్తి మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్ అమ్మమ్మ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని శు



క్రవారం తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ పరామర్శించారు. మృతురాలి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ తుంగతుర్తి మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య,జిల్లా నాయకులు ఎస్ ఏ రజాక్, గుండగానీ రాములు గౌడ్, తునికి సాయిలు, గుండగానీ దుర్గయ్య, గాజుల యాదగిరి, అంగోతు నరేష్, లాకావత్ మాన్సింగ్,యాకు నాయక్,గోపగాని శ్రీనివాస్, ఉప్పుల నాగమల్లు,గోపగాని వెంకన్న,నల్లబెల్లి వెంకటేష్,మల్లేష్, వెంకటేష్, సింహాద్రి,కరుణాకర్, పలు గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లయోలా గోల్డెన్ జూబ్లీ వేడుకలను విజయవంతం చేయాలి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 07(ప్రజాజ్యోతి): సూర్యాపేట జిల్లా కేంద్రంలోని భాషా నాయక్ తండ సమీపంలో ఉన్న లయోలా పాఠశాల గోల్డెన్ జూబ్లీ వేడుకలను విజయవంతం చేయాలని పాఠశాల కరస్పాండెంట్ ఫాథర్ లూయి దాస్,ప్రిన్సిపల్



ఫాదర్ సునీల్ లు కోరారు.శుక్రవారం కమిటీ సభ్యులతో పాఠశాలలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.1975 - 2025 పాఠశాలలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు ఈ వేడుకలకు హాజరుకానున్నట్లు చెప్పారు.వ్యాపారాలు ఉద్యోగాల్లో విదేశాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు సైతం జూబ్లీ వేడుకల్లో పాల్గొనేందుకు ఆసక్తి చూపుతున్నారని పేర్కొన్నారు.దాదాపు 3,000 మంది పూర్వ విద్యార్థులు హాజరవుతున్నారని ఆ మేరకు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు.సమావేశంలో కోర్ కమిటీ ప్రెసిడెంట్ ఆకారపు రమేష్,వైస్ ప్రెసిడెంట్ పుట్ట కిషోర్,అడ్వైజరి కమిటీ సభ్యులు చలసాని శ్రీనివాస్ రావు,గుర్రం సత్యనారాయణ రెడ్డి,దేవరశెట్టి జనార్దన్,రాచర్ల కమలాకర్,వజ్రయ్య,పూర్వ విద్యార్థులు సైధి రెడ్డి,మద్ది శ్రీనివాస్ యాదవ్,బూర శేఖర్,శ్రీధర్,ఆనంద్ వెంకటరెడ్డి,సైదులు తదితరున్నారు.

## క్యాబినెట్ లో ఎస్సీ వర్గీకరణ ముసాయిదా బిల్లు ఆమోదించడం పట్ల హర్షం వ్యక్తం

**ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింతాబాబు మాదిగ**

కోదాడ టౌన్, మార్చి 7 (ప్రజా జ్యోతి):



ఎస్సీ వర్గీకరణ ముసాయిదా బిల్లుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింత బాబు మాదిగ తెలిపారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని ఆయన కార్యాలయంలో మాట్లాడారు. సుప్రీంకోర్టు తీర్పుకు అనుకూలంగా మాదిగల 30 ఏళ్ల నాటి చిరకాల కోరిక అయినా ఏ బి సి వర్గీకరణను రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రి దామోదర రాజనర్సింహ సూచనల మేరకు అమలు చేసినందుకు మాదిగల పక్షాన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి మాదిగలు ఎల్లవేళలా అండగా ఉంటామన్నారు. అదేవిధంగా మాల ఉప కులానికి చెందిన నేతగాని వెంకటేష్ మంత్రి దామోదర రాజనర్సింహ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామని వెంకటేష్ తక్షణమే మంత్రికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. వర్గీకరణ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర రాజనర్సింహ, వర్గీకరణ కమిటీ చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా జన్ ఔషధీ దివాస్ కార్యక్రమం

### జనరిక్ మందులు వాడవలెను: డిఎంహెచ్ఓ

చిట్యాల మార్చ్ 07(ప్రజా జ్యోతి
జనరిక్ మందులు వాడవల్సిందిగా సలహాలు సూచనలు చేసిన నల్గొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్ అన్నారు.చిట్యాల మున్సిపల్ కార్యాలయంలో జెన్ ఔషధీ దివాస్ అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ జనరిక్ మందులు 50 నుండి 80% డిస్కౌంట్ ఉంటుంది మాత్రలో మందు అదే





ఉంటుంది కానీ మాత్ర తయారు చేసే కంపెనీలు వేరువేరు పేరు మీద తయారుచేసి 50 నుండి 80% అధికార రుసుము వసూలు చేస్తారు. కనుక అందరు జనరిక్ మందులను వాడవలసిందిగా కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి డా వేణుగోపాల్ రెడ్డి,డిటిసిఓ డా కళ్యాణ్ చక్రవర్తి,దేవరకొండ డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ డా రవి,డా వెంకటేశం,డా సత్య నరేష్,సూపర్వైజర్ వెంకటరమణమ్మ,ఏఎన్ఎంలు ఆరోగ్య ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వేరుశెనగ మరియు కందులు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.

కొండమల్లేపల్లి, మర్చి 07,(ప్రజాజ్యోతి):
మండల కేంద్రంలోని వ్యవసాయ సబ్ మార్కెట్ యార్డ్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వేరుశెనగ మరియు కందులు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వంగా ఈ రాష్ట్రంలో రైతుల సంక్షేమం కోసం వేల కోట్ల రూపాయలను పంట రుణమాఫీ కోసం ఖర్చు చేసి సంపూర్ణంగా రుణమాఫీ చేశామని అన్నారు. ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులెవ్వరు దళారులను నమ్మి మోసపోవద్దు అని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి కృషి చేస్తుందన్నీ కొనుగోలు కేంద్రాలలో రైతులు వారి పంటలను అమ్మి సరైన గిట్టుబాటు ధర పొందాలని సూచించారు. ఈ అవకాశాన్ని రైతులు, సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలు



మోసాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.రైతు భరోసా పథకం కింద రైతులకు ఇవ్వాల్సిన 6000 రూపాయల చొప్పున ప్రభుత్వం రైతుల అకౌంట్లో జమ చేస్తున్నాం అని వెల్లడించారు. వేరుశనగ పంట మరియు కందులకు గిట్టుబాటు ధరతో పాటు కొనుగోలు లో ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నామని,ఎక్కడ కూడా జాప్యం చేయకుండా కొనుగోలు జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి,రైతు సహకార సంఘం చైర్మన్ టీపీసీసీ సభ్యులు డాక్టర్ వెణుధర్ రెడ్డి,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల్ల వెంకటయ్య గౌడ్,మండల పార్టీ అధ్యక్షుడు వేమన్ రెడ్డి, మాజీ ఎంపీపీలు మేకల శ్రీనివాస్ ,గోవింద్ యాదవ్, బిక్కు నాయక్,మాజి వైస్ ఎంపీపీ వేంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ లాలు నాయక్,నారాయణ,మార్కెట్ సెక్రెటరీ కిరణ్ కుమార్,యువజన కాంగ్రెస్ నాయకులు,ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాలుష్యం కోరల్లో చింతపల్లి మండలం

### ఇటుక బట్టలు తొలగించాలంటూ గ్రామస్తులు ఆందోళన
### కలెక్టర్ కి ఫిర్యాదు చేసిన చర్యలు శూన్యం
### నసర్లపల్లి గ్రామస్తులు రహదారిపై గంటల తరబడి ధర్నా

చింతపల్లి మర్చి 07( ప్రజాజ్యోతి):
చింతపల్లి మండలం ఇటుక బట్టీలతో కాలుష్య కోరల్లో చిక్కుకుపోయింది. నిత్యం ఇటుక బట్టిల నుండి వెలువడే కాలుష్యంతో వివిధ గ్రామాల ప్రజలు



ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. ఉమ్మాపురం, దేన్యతండా, గడియ గౌరారం, చింతపల్లి, నసర్లపల్లి గ్రామాల్లో దాదాపు 20 నుండి 30 ఇటుక బట్టీలు వెలవడంతో చింతపల్లి మండలం కాలుష్యం కొరలో చిక్కుకుంది. దీంతో కొన్ని గ్రామాల్లో ఇటిక బట్టలు నిర్వహించొద్దంటూ ఇటుక బటీలకు సంబంధించిన సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోలేదంటూ తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి,శుక్రవారం నసర్లపల్లి గ్రామస్తులు ఇటుక బట్టీలు తొలగించాలని సాగర్ -హైదరాబాద్ ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు.అయితే నసర్లపల్లి గ్రామం సమీపంలో దాదాపు 10 నుండి 15 ఇటుక బట్టీలు నిర్వహిస్తుండడంతో బట్టిల నుండి వెలుపడ్డ పొగ గ్రామాన్ని చుట్టుముడుతుంది. దీంతో గ్రామంలో బట్టీల నుండి వచ్చే కాలుష్యం గ్రామంలోని ఎవరు ఏ రోగాల బారిన పడతారో



అంటు గ్రామస్తులు బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. ఇప్పటికే నసలపల్లి గ్రామస్తులు రెవెన్యూ అధికారులకు, మైనింగ్ వాళ్లకు, కలెక్టర్ కూడా ఫిర్యాదు ఇచ్చినట్టు గ్రామస్తులు తెలిపారు. శుక్రవారం రోజు గ్రామస్తులంతా మమేకమై సాగర్- హైదరాబాద్ రహదారిపై ధర్నా నిర్వహించారు, ఇటుక బట్టీలను పూర్తిగా తొలగించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. గ్రామంలోకి ఏనాయకులను రానీయకుంట అడ్డుకుంటామని తెలిపారు. ధర్నాలో గ్రామస్తులు, యువకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## మునుగోడుకు కృష్ణా జలాలు తేవడమే రాజగోపాల్ రెడ్డి లక్ష్యం

### బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు నుంచి మునుగోడు మండలానికి కృష్ణాజిల్లాలు
### కృష్ణ నీటిని చూసి ఆనందంలో కేరింతలు కొడుతున్న రైతన్నలు
### మూసి జలాలు కావాలని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చెప్పలేదు
### డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి

సంస్థాన్ నారాయణపురం, మార్చి 07, (ప్రజాజ్యోతి) :
కరువు బారిన పడుతున్న మునుగోడు నియోజకవర్గ భూములకు సాగునీరుగా కృష్ణా జలాలు తేవడమే లక్ష్యంగా మునుగోడు ఎమ్మెల్యే



కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పని చేస్తున్నారని డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాసరెడ్డి అన్నారు. బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు నుంచి మునుగోడు మండలంలోని పలు గ్రామాలకు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సొంత ఖర్చులతో కిలోమీటర్ కాలువను తవ్వి శుక్రవారం నీటిని విడుదల చేయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రైతులు రాజగోపాల్ రెడ్డి చిత్రపటానికి కృష్ణా జలాలతో పాటు పాలాభిషేకం నిర్వహించారు. చిట్యాల మండలం నేరడ, ఎలికట్టే గ్రామాలలోని చెరువులకు కృష్ణ జలాలు వచ్చాయని అక్కడి నుంచి మునుగోడు మండలంలోని రత్తిపల్లి, పులిపలుపుల, గంగూరిగూడెం, కల్వలపల్లి గ్రామాలకు ఎమ్మెల్యే సొంత ఖర్చులతో కాలువను తవ్వించి నీటిని రప్పించాడన్నారు. ఏళ్ల తరబడి సాగునీరు లేక, ఫ్లోరిన్ నీటితో బాధపడుతున్న మునుగోడు నియోజకవర్గ ప్రజలకు కృష్ణా జలాలు రప్పించడమే శాశ్విత పరిష్కారమని శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని రైతులంతా కృష్ణా నీటితో పంటలు పండించుకొని సంతోషంగా ఉండాలన్నదే రాజగోపాల్ రెడ్డి లక్ష్యం అన్నారు. అందుకోసమే ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి నిత్యం కృషి చేస్తున్నట్లు



వివరించారు. కృష్ణా జలాలు రావడంతో రైతులు హర్షం ప్రకటించారు.

### కలుషిత మూసి జలాలతో ప్రజలకు కష్టాలు

కాలుష్యకారకమైన మూసి జలాలతో చౌటుప్పల్, సంస్థాన్ నారాయణపురం, మునుగోడు మండలాలలోని కొన్ని గ్రామాలకు సాగునీరుగా తేవాలని కొందరు కాంగ్రెస్ నాయకులు కోరడం ఆశ్చర్యంగా ఉందని డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. విషతుల్యమైన నీటిని ఈ ప్రాంతాలకు రప్పించాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎప్పుడూ కోరలేదు అన్నారు. కలుషిత మూసి నీటి వాడటం వల్ల ప్రజలు, పశువులు అనేక రోగాల బారిన పడతారని ఇప్పటికే ఈ విషయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు స్పష్టం చేశారని అన్నారు. అలాంటి కాలుష్య నీటిని తేవాలని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఎప్పుడు చెప్పలేదని స్పష్టం చేశారు.

## నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వ ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలి: సిపిఎం నాయకులు

చిట్యాల మార్చ్ 07(ప్రజా జ్యోతి):



చిట్యాల మండలం చిన్న కాపర్తి,వెలిమినేడు గ్రామల లో నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్,అరూరీ శ్రీను డిమాండ్ చేశారు. చిట్యాల మండలంలోని చిన్న కాపర్తి గ్రామంలో శుక్రవారం నాడు సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పై జరిపిన సర్వేలో ఆయన పాల్గొని మాట్లాడారు.నిరుపేద కుటుంబాల వారికి ఇళ్ళ స్థలాలు ఇవ్వడం కోసం ప్రభుత్వం గతంలో సర్వే నెంబర్ 711,717 లో యందు పదహారు ఎకరాల భూమిని కొనుగోలు చేసినా అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇట్టి స్థలంలో స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం నూతన భవనం, పల్లె ప్రకృతి వనం కోసం కొంత స్థలం ఇవ్వటమే కాకుండా క్రీడా స్థలం ఇచ్చారని తెలిపారు.అదే విధంగా 14 మందికి ఇళ్ల స్థలాల పట్టాలు ఇచ్చారని తెలిపారు.ఇళ్ళ స్థలాల పట్టాల స్థలాల కోసం సిపిఎం ఆందోళన, పోరాటాలు చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు ఇచ్చిన హామీల ప్రకారం రెండు లక్షల రుణమాఫీ చేసి ఆదుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు కోనేటి రాములు, గ్రామ శాఖ కార్యదర్శి వీరమళ్ళ వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు రూపని ఇద్దయ్య, శిరస్సు హన్మయ్య,నందిపాటి సైదులు,రుద్రారపు బిక్షం,నేలికంటి నరసింహ,పంది నరేష్,నాతి వెంకటరామయ్య,అరూరి దుర్గయ్య,మామిడి గణేష్, బొడ్డు నర్సింహా,వీరమళ్ళ శంకరయ్య,రుద్రారపు పార్వతమ్మ, హెచ్చు మారెమ్మ,చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



## పట్టుదలతో చదివి విద్యార్థులు తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలి

- కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు
- విద్యతోపాటు క్రీడల్లోనూ రాణించాలి
- ఐపీఎల్ అంతర్జాతీయ క్రికెట్ క్రీడాకారుడు బండారు అయ్యప్ప

కోదాడ టౌన్, మార్చి 7 (ప్రజా జ్యోతి):
విద్యార్థులు కష్టపడి చదివి తమపై తల్లిదండ్రులు పెట్టుకున్న కలలను నెరవేర్చాలని ఐపీఎల్ క్రీడాకారుడు బండారు అయ్యప్ప అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలో నిర్వహించిన రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేసే కార్యక్రమానికి వచ్చిన సందర్భంగా అంతకుముందు సనా కాలేజీ విద్యార్థులతో



నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. విద్యార్థులు చిన్ననాటి నుంచి తమ లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని సాధన కొరకు నిరంతరం కృషి చేయాలన్నారు. తల్లిదండ్రులు తమపై ఎన్నో కలలను కంటారని వాటి సకారం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. చదువుతోపాటు క్రీడల్లో రాణించి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించాలన్నారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం బండారు అయ్యప్పను శాలువా పూలబోకెతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ఎండి నౌమన్, ప్రిన్సిపాల్ నాగ ప్రసాద్, క్రికెట్ క్రీడాకారుడు లాజర్ కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎంపీవో కు వినతి

నాంపల్లి,మార్చి,07(ప్రజా జ్యోతి):
గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని పెండింగ్ వేతనాలు ఇవ్వాలని తెలంగాణ గ్రామ పంచాయత్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాంపల్లి మండల అధ్యక్షుడు పల్లేటి హరికృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్



చేశారు.శుక్రవారం నాంపల్లి మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ధర్నా నిర్వహించి ఎంపీఓ ఝాన్సీకి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ సిబ్బందికి ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో ప్రతినెల వేతనాలు, ఎస్టీవోలతో నిలిచిపోయిన బకాయి వేతనాలు విడుదల చేయాలని పంచాయతీల బ్యాంక్ ఖాతా పై ఫ్రీజింగ్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. నేపథ్యంలో కార్మికుల భద్రత దృష్టిలో ఉంచుకొని ఒకపూట పని కల్పించాలని కోరారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల కార్యవర్గ సభ్యులు అబనబోయిన వెంకటయ్య, ఋషిపాక వెంకటయ్య, ఎల్లయ్య,అంజయ్య, సైదమ్మ రాములు అరుణ, తదితరులు, పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించడం శుభ పరిమాణం..

నాంపల్లి,మార్చి,07(ప్రజా జ్యోతి):
మహిళలు అన్ని రంగాలలో రాణించడం శుభ పరిమాణం అని



జిహెచ్ఎం శ్రీనివాసరావు పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పునస్కరించుకొని శుక్రవారం మండలంలోని ముష్టిపల్లిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించినారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8న మహిళలను గౌరవించడం అని గుర్తు చేశారు. ఈ నేపథ్యం మొదట1911లో జర్మనీ స్విట్జర్లాండ్ నిర్వహించగా 1975 నుండిఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళలు పురుషుల కంటే తక్కువ కాదని ,అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. జడ్పీ హైస్కూల్లోని మహిళా ఉపాధ్యాయులు రమాదేవి, రాజేశ్వరి, ఝాన్సి ప్రాథమిక పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయిని మహితను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎఫ్ఎల్ హెడ్మాస్టర్ శ్రీధర్ రెడ్డి ఉపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, వీరయ్య ,దామోదర చారి ,విష్ణు, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# ముక్కోటి దేవతల సాక్షిగా లక్ష్మీదేవి గోదాదేవి, శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం





**(ప్రజా జ్యోతి) ఆర్ సి, మార్చ్ 07** అంగరంగ వైభవంగా. లక్ష్మీదేవి గోదాదేవి శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం కుహో పెళ్లి పెద్దలుగా పోచారం శ్రీనివాస్ రెడ్డి దంపతులు, శంభు రెడ్డి దంపతులు ఆడపడుచులుగా సోనీ రెడ్డి, రాధిక రెడ్డిహో.. గోవిందా ..గోవిందా అనే నామస్మరణ మధ్య, ఆ శ్రీనివాసునికి వాయుద్యాలు మారుమోగుతుండగా ,ముక్కోటి దేవతలు సాక్షిగా, వరుడు శ్రీనివాసునికి పెళ్లి పెద్దలుగా పోచారం శ్రీనివాస్ రెడ్డి దంపతులు నిల్వగా, వధువుకు శంభు రెడ్డి దంపతులు ఉండి, వరుడికి ఆడపడుచుగా సోనీ రెడ్డి, వధువుకు రాధిక రెడ్డి ఆడపడుచుగా నిలబడి వందలాదిమంది భక్తుల సమక్షంలో , కామారెడ్డి జిల్లా లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా తెలంగాణ తిరుమల తిరుపతి గా వెలుగొందుతున్న తిమ్మాపూర్ శివారులో వెలసిన శ్రీనివాసుని కళ్యాణం చూడముచ్చటగా సాగింది .శ్రీ లక్ష్మీ గోదాదేవి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ధర్మకర్తలు పోచారం శ్రీనివాసరెడ్డి దంపతులు పట్టు వస్త్రాలు ,బంగారు కానుకలు సమర్పించారు. శ్రీశ్రీ దేవనాథ రామానుజ జీయర్ స్వామి వారి పర్యవేక్షణలో శ్రీ లక్ష్మీ గోదాదేవి సతి సమేతంగా ఆ శ్రీనివాసుని కళ్యాణం అంగరంగ వైభవంగా సాగింది అంతకంటే ముందు శ్రీశ్రీ దేవానాత రామానుజ జీయర్ స్వామి ఆధ్వర్యంలో తోరణ పూజ, ధ్వజ కుంభారాధన ,నిత్య హెూమం ,పూర్ణాహుతి, బలి బలిహారం సేవలో పాల్గొన్న ఆలయ ధర్మకర్తలు భక్తులు అనంతరం లక్ష్మీ భూదేవి సతీసమేతంగా శ్రీవారు హనుమాన్ వాహనపై మాడవీధుల్లో ఊరేగారు హనుమాన్ వాహనంపై మాడవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఆ శ్రీనివాసుల దృశ్యాలను చూడటానికి ఉమ్మడి నిజాంబాద్ జిల్లా ప్రాంత ప్రజలే కాకుండా చుట్టుపక్క గ్రామాల నుంచి పెద్ద ఎత్తున తెలంగాణ తిరుమల దేవస్థానం కు చేరుకొని హన్మన్ వాహనంపై ఊరేగుతున్న స్వామి వారికి గోవిందా గోవిందా అనే నామస్మరణ చేస్తూ ముందుకు సాగారు .ఆలయ ధర్మకర్తలు పోచారం శ్రీనివాస్ రెడ్డి పోచారం శంబురెడ్డి, వారి కుటుంబ సభ్యుల సమక్షంలో శ్రీవారు మాడవీధుల్లో ఊరేగుతూ శ్రీ శ్రీనివాసులు వధువు వధువులు లక్ష్మీ గోదాదేవిలు కోసం ఎదురుచూస్తుండగా వారు మండపానికి చేరుకున్నారు ఒకరిని ఒకరు చూసుకుంటూ ఎంతో ముచ్చట పడ్డారు లక్ష్మీ గోదాదేవి శ్రీ వెంకటేశ్వర స్వామికి పెళ్లి పెద్దలుగా నిలబడ్డ పోచారం శ్రీనివాస్ రెడ్డి దంపతులు పోచారం శంబు రెడ్డి ఆడపడుచులుగా సోనీరెడ్డి రాధిక రెడ్డి దగ్గరుండి వెంకటస్వామి కళ్యాణాన్ని నిర్వహించారు. ఒకరిపై ఒకరు కల్యాణ మండపంలో వధూవరుల అక్షంతలు వేసుకుంటూ కనిపించిన ఈ పెళ్లి సందడి భక్తులను మంత్రముగ్ధులను చేసింది . స్వామివారి కళ్యాణం తిలకించడానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి శ్రీనివాస కళ్యాణం మనసారా చూసుకొని అక్షంతలు వేసి స్వామివారి కృపకు పాత్రులు అయ్యారు ఆలయ ధర్మకర్తలు భక్తులు ఎప్పుడెప్పుడు అని స్వామివారు అమ్మవారి మెడలో మంగళసూత్రం కడతారని ఎదురుచూస్తున్న సమయం ఆసన్నమైంది వేద పండితుల మంత్రోచ్చారణుల మధ్య స్వామివారు మంగళసూత్రం లక్ష్మీ గోదాదేవి మెడలో మూడు ముళ్ళు వేసి ఒకటయ్యారు దంపతులకు ముందుగా ఆలయ ధర్మకర్తలు ఆశీర్వదించారు అనంతరం భక్తులు తలంబ్రాలు ఆ నూతన దంపతులపై వేసి తమ మొక్కలను మొక్కుకున్నారు చిత్తూరులో జరిగే శ్రీ తిరుమల బ్రహ్మోత్సవాలు ఎలాగైతే జరుగుతాయో, అదేవిధంగా తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయని ఆలయ ధర్మకర్తలు పోచారం శ్రీనివాసరెడ్డి తెలిపారు.

## జాతీయ మహిళలల దినోత్సవం సందర్భంగా ఉత్తమ పురస్కారాలు!



**(ప్రజా జ్యోతి) ఆర్ సి మార్చ్ 07.** కామారెడ్డి జిల్లా,బీర్కూర్ మండల పరిషత్ కార్యాలయం లో రెడ్ క్రాస్ మరియు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు . మహిళాలకు ఆటల పోటీలు మరియు వివిధ డిపార్ట్మెంట్ లోఉన్న ఉత్తమ మహిళా లకు సన్మానం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ బాను ప్రకాష్ గారు, %ూవీజ% వైస్ చైర్మన్ యమ రాములు గారు, మాజీ ఎంపీపీ రఘు గారు, రెడ్ క్రాస్ జిల్లా నిర్వాహక కమిటీ ప్రతినిది విఠల్ గారు, టీచర్ దుర్గ ప్రసాద్, %ూ్రావీ% గంగాధర్, %జజం% మహేందర్,నగలక్ష్మి, పండరి, బుమయ్య, ఐకేపీ %జశ్రుం% మహిళలు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి
### – జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 7.** ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు పకడ్బందీగా , మాల్ ప్రాక్టీస్ జరుగకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు జిల్లా వ్యాప్తంగా 38 సెంటర్ లలో పరీక్ష ప్రశాంతంగా జరిగాయి. శుక్రవారం జరిగిన పరీక్షలో 9337 మంది విద్యార్థులకు గాను 8953 మంది విద్యార్థులు హాజరయ్యారని, 384 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని తెలిపారు. ఇందులో జనరల్ గ్రూప్ లో 7347 మందికి గాను 7116 మంది హాజరుంకాగా, 231 మంది గైర్ హాజరు అయ్యారని తెలిపారు. వొకేషనల్ గ్రూప్ లో 1990 మంది విద్యార్థులకు గాను 1837 మంది హాజరు కాగా, 153 మంది గైర్ హాజరయ్యారని తెలిపారు. పరీక్షలు సజావుగా నిర్వహించాలని, మాల్ ప్రాక్టీస్ కి ఆస్కారం ఇవ్వకూడదని తెలిపారు.

## కామారెడ్డిలో ఘనంగా మహిళా దినోత్సవం




**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చ్ 7.** మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు పరచడం జరుగుతున్నదని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మార్చి 8 స అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. తొలుత కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మొట్టమొదట మార్చి 8, 1977 స అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగిందని తెలిపారు. మహిళా శిశు దివ్యాంగుల వయోవృద్ధుల శాఖ లోని మహిళా సాధికారత కేంద్రం బేటి బచావో బేటి పడావో 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు కలెక్టరేట్ ఐడిఓసి హాల్లో ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ గారు హాజరు కావడం జరిగింది ఈ మహిళా దినోత్సవ థీమ్ స్త్రీ యొక్క పురోగతి గురించి, మహిళలు ఇంట్లో, బయట కూడా అన్ని రంగాల్లో ముందున్నారని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో నేషనల్ లెవెల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ విద్యార్థులకు, జిల్లాస్థాయి డిగ్రీ ప్రథమ స్థాయి సాధించిన విద్యార్థులకు, కలెక్టరేట్ ఆవరణలో పనిచేస్తున్న అన్ని శాఖల మహిళా ఉద్యోగినిలకి మరియు మహిళా శిశు సంక్షేమ శాఖలో పనిచేస్తున్న వివిధ శాఖలు డి డబ్ల్యు ఓ ఆఫీస్, ఐసిపిఎస్, సఖి, అంగన్వాడి సూపర్వైజర్స్ టీచర్స్ హెల్పర్స్ మహిళా ఉద్యోగిని లకు బెస్ట్ ఎంప్లాయిస్ అవార్డ్స్ ప్రధానోత్సవం చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఆవరణలో పనిచేస్తున్న అన్ని శాఖల మహిళా ఉద్యోగినిలు, మహిళా సంక్షేమ శాఖ సిబ్బంది, ఎన్జీవోస్, ట్రాంజెండర్స్ 400 మంది మహిళలకి పైగా హాజరు కావడం జరిగిందిమహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, ప్రతిభ కనబరుస్తూ, పురుషులతో సమానంగా అభివృద్ధి చెందుతున్నారని తెలిపారు. ఇంటి పనులే కాకుండా బయటి పనులను సైతం నిర్వహిస్తున్నారని తెలిపారు. కామారెడ్డి జిల్లాలో ప్రతీ పాఠశాలలో చైల్డ్ ప్రొటెక్షన్ అధికారిని నియమించడం జరిగిందని, 1100 మంది చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులను నియమించామని తెలిపారు. మహిళా శక్తి పథకం క్రింద కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. మహిళా స్వయం సహాయక సంఘాలకు రుణాలు అందించడం జరుగుతున్నదని తెలిపారు. పిల్లల భవిష్యత్తుకు హార్డ్ వర్క్ చేయాలని అన్నారు. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి, జడ్జి నాగరాణి మాట్లాడుతూ, మహిళలు వ్యక్తిత్వాన్ని కోల్పోకుండా ముందుకు సాగాలని అన్నారు. అనంతరం మహిళలను శాలువా, మెమొంటో లతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి, సబ్ కలెక్టర్ కిరణ్మయి, అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారిని ప్రమీల, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ ఫరీదా బేగం, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారిని స్రవంతి, ఐసిడిఎస్ సిబ్బంది, సి.డి.పి.ఒ.లు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఎంవిఐని సన్మానించిన సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ




**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 7.** మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని కామారెడ్డిఎం. వి.ఐ.నాగలక్ష్మి నీ సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో సన్మానించినట్లు సహ చట్ట పరిరక్షణ కమిటీ రాష్ట్ర డైరెక్టర్ సలీం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా కామారెడ్డి జిల్లాలోని డిటిఓ రవాణా శాఖ కార్యాలయంలో ఎం. వి. ఐ గా పనిచేస్తున్న నాగలక్ష్మి ని అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా శాలువాతో సత్కరించి మెమొంటో ను అందజేయడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా ఎం. వి.ఐ.నాగలక్ష్మి మాట్లాడుతూ సహ చట్టం 2005 అనేది ప్రజలకు ఒక వజ్రాయుధం లాంటిదని అన్నారు. ఈ చట్టం రవాణా శాఖ కార్యాలయంలో 100 శాతం అమలులో ఉందని తెలియజేస్తూ, అలాగే ఈ చట్టం అభివృద్ధి కొరకు అనేక కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను చైతన్యవంతులుగా చేస్తున్నందుకు గాను రాష్ట్ర డైరెక్టర్ సలీం కి కృతజ్ఞతలు అందజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది టి నరసింహ చారి, అసిస్టెంట్ యం వి ఐ లు మహ్మద్ అలీ, కృష్ణ, కార్యాలయ సూపరిడెంట్ చారి తదితరులు పాల్గొన్నారు.

### రామాలయ పునర్నిర్మాణానికి
## నిజామబాద్ అర్బన్ ఎమ్మెల్యే విరాళం అందజేత



**రెంజల్, మార్చ్ 07(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామంలో ఇటీవల పునర్మిస్తున్న రామాలయానికి నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తన వంతుగా 25వేల రూపాయల విరాళాన్ని రామాలయ కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా ఆయనకు రామాలయ కమిటీ సభ్యులు మరియు గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెంజల్ మండలం మాజీ జెడ్పిటిసి విజయ సంతోష్, రామాలయ కమిటీ చైర్మన్ నితిన్, గ్రామస్తులు కంఠం గంగారాం, కుర్మా సాయిలు, ప్రేమ్ కుమార్, శ్రీకాంత్ చౌదరి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

### రెంజల్‌లో ఘనంగా మాజీ ఎమ్మెల్యే
## షకిల్ ఆమెర్ పుట్టినరోజు వేడుకలు



**రెంజల్, మార్చ్ 07(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం రోజున మాజీ ఎమ్మెల్యే షకీల్ ఆమెర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు భూమరెడ్డి మాట్లాడుతూ మన ప్రియతమ నాయకుడు మాజీ ఎమ్మెల్యే షకీల్ అమీర్ గారి పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని నేటి రోజున రెంజల్ ప్రభుత్వ ఆసుపత్రిలో కేక్ కట్ చేసి మిఠాయిలను పంచిపెట్టి ఆసుపత్రిలో గల పేషెంట్లకు పండ్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. అలాగే మన ప్రియతమ నాయకుడు షకీల్ అమీర్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తెలంగాణ శంకర్,రఫీక్,రాఘవేందర్, కాశం సాయిలు, రాము,ఇమ్రాన్,రాఘవాచారి, ముఖిత్, కుర్మా సాయిలు, ప్రేమ్ కుమార్, హైమద్, సంతోష్, బుజ్జి,రమేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ పోలీస్ కమిషనర్‌గా సాయి చైతన్య
### – కామారెడ్డి ఎస్పీగా రాజేష్ చంద్ర



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్ పోలీస్ కమిషనర్గా 2016 ఐపిఎస్ బ్యాచ్ కు చెందిన పోతరాజు సాయి చైతన్య ను రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. సాయి చైతన్య ప్రస్తుతం హైదరాబాద్ లో నార్కోటిక్స్ బ్యూరో డీసీపీగా విధులు నిర్వర్తిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన బదిలీల్లో భాగంగా గత ఐదు నెలలుగా ఖాళీగా ఉన్న నిజామాబాద్ కు బదిలీ చేశారు. గత అక్టోబర్ 23 వ తేదీన గత సిపి కల్మేశ్వర్ బదిలీ కాగా అప్పటినుండి సింధు శర్మ నిజామాబాద్ ఇంచార్జ్ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియడంతో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఐపీఎస్ బదిలీలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. కామారెడ్డి ఎస్పీ, నిజామాబాద్ ఇంచార్జ్ పోలీస్ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న సింధు శర్మను ఇంటిలిజెన్స్ విభాగం కు బదిలీ చేశారు. కామారెడ్డి ఎస్పీగా రాజేష్ చంద్ర ను నియమిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది.

## నివాసపు ఇల్లు దగ్ధం!



**(ప్రజా జ్యోతి) ఆర్ సి మార్చ్ 07 బీర్కూర్** కామారెడ్డి జిల్లా, అన్నారం గ్రామంలో ఈరోజు ఉదయం రేకుల షెడ్డు గల ఇల్లు షార్ట్ సర్క్యూట్ తో దగ్ధమైన విషయం తెలుసుకున్న మాజీ జెడ్పిటిసి ద్రోణవల్లి సతీష్ అన్నారం గ్రామానికి చేరుకొని బాధితురాలి కి 5000 ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం జెడ్పిటిసి ద్రోణవల్లి సతీష్ మాట్లాడుతూ వేసవి కాలం కావడంతో తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయని జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి సి సి బి డైరెక్టర్ కమలాకర్ రెడ్డి, కాంగ్రెస్ యూత్ మండల్ ప్రెసిడెంట్ పోగు పాండు, అన్నారం ఎక్స్ సర్పంచ్ కృష్ణారెడ్డి, వెంకటేశం, నాయకులు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్‌ను పరిశీలించిన కలెక్టర్




**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 7..** జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అదనపు కలెక్టర్ (రెవిన్యూ) తో కలిసి శుక్రవారం పరిశీలించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోడౌన్ సీల్ ను తెరిచారు. ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్ లు, ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జనార్ధన్, ఎన్నికల విభాగం పర్యవేక్షకురాలు సరళ, నాయబ్ తహసీల్దార్ అనీల్, వివిధ పార్టీలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లా ఎస్పీగా రాజేష్ చంద్ర
### ఇంటెలిజెన్స్‌కి బదిలీ అయిన సింధు శర్మ



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 7.** కామారెడ్డి జిల్లాగా ఎస్పీగా రాజేష్ చంద్ర ను నియమిస్తున్నట్లు రాష్ట్ర పోలీస్ శాఖ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. అదేవిధంగా ప్రస్తుతం పని చేస్తున్న జిల్లా ఎస్పీ సింధు శర్మను ఇంటలిజెన్స్ విభాగాని కి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జరి అయ్యాయి. 2023 అక్టోబర్ లో కామారెడ్డి జిల్లా ఎస్పీగా సింధు శర్మ బాధ్యత స్వీకరించారు. రాజేష్ చంద్ర యాదాద్రి డిప్యూటీ కమిషనర్ గా పనిచేస్తున్న ఆయనను కామారెడ్డికి బదిలీ చేశారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ సీజ్




**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి (పాల్వంచ) మార్చి 7.** బండ రామేశ్వర్ పల్లి వాగు వద్ద ఇలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టుకుని పీఎస్ కు తీసుకువచ్చి కేసు నమోదు చేయడం జరిగిందని మాచారెడ్డి ఎస్సై అనిల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి ట్రాక్టర్ ఓనర్ పైన కేసు నమోదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాచారెడ్డి మరియు పాల్వంచ మండల ప్రజలకు ఏమనగా ఎవరైనా అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకొనబడును.

## ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను సందర్శించిన చేర్యాల సిఐ శ్రీను




**చేర్యాల ప్రజాజ్యోతి:** ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష కేంద్రాలను సందర్శించారు చేర్యాల సిఐ శ్రీను, చేర్యాల ఎస్ఐ నిరేష్, ఈ సందర్భంగా బందోబస్తు నిర్వహిస్తున్న సిబ్బందికి సీఐ పటిష్టమైన బంధువస్తు గురించి తగు సూచనలు సలహాలు చేశారు. పరీక్షా కేంద్రం పరిసర ప్రాంతాలను పరిశీలిస్తూ ఉండాలని తెలిపారు.ఈ సందర్భంగా సీఐ శ్రీను మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల వద్ద 163 BNSS సెక్షన్ అమల్లో ఉందని తెలిపారు.

## ఇషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో యోగా తరగతులు




**ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక :** విద్యార్థుల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి యోగ ఎంతో సహాయ పడుతుందని కొండపాక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి విఠల్ నాయక్ తెలిపారు. కొండపాక మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఇషా ఫౌండేషన్ సహకారంతో శుక్రవారం యోగా తరగతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా విఠల్ నాయక్ మాట్లాడుతూ... యోగా చేయడం వల్ల చేసే పనులపై శ్రద్ధ, ఏకాగ్రత పెరుగుతాయని, శారీరక, మానసిక ఆరోగ్యాలను పెంపొందించడంలో యోగా ఎంతో ప్రాముఖ్యతను కలిగి ఉందని తెలిపారు. ప్రతిరోజు యోగాభ్యాసాన్ని అందించడం వల్ల విద్యార్థుల శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగు పడుతుందన్నారు. యోగా ద్వారా విద్యార్థులు శారీరక దృఢత్వం, ఒత్తిడి నిర్వహణ, మానసిక స్పష్టత, ఆత్మవిశ్వాసం వంటి ప్రయోజనాలను పొందగలుగుతారన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులకు ఉచితంగా అందించేందుకు ముందుకు వచ్చిన ఇషా ఫౌండేషన్ వారికి పాఠశాల ఉపాధ్యాయ బృందం తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక :** కొండపాక మండలం దమ్మక్క పల్లి ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల నోడల్ అధికారి పెద్ది విఠల్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తి ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని, అందులో ఏర్పడే లోటు పాట్లను విద్యార్థులు అనుభవం ద్వారా అవగాహన చేసుకోగలుగుతారని, ఈ కార్యక్రమం కృత్యధార అభ్యసనం లాంటిదని పేర్కొన్నారు. పాఠశాల హెడ్మాస్టర్ నర్రా రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ.. అనునిత్యం విద్యార్థి కోణం నుంచి కాకుండా ఉపాధ్యాయ కోణం నుంచి చూస్తే విద్యార్థులకు సమస్యలు అర్థమవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం వల్ల విద్యార్థుల్లో భయం బెరుకులాంటివి తొలగిపోతాయని, నాయకత్వ లక్షణాలు అలవాడతాయన్నారు. తోటి విద్యార్థులకు విద్యా బోధన చేయడం వల్ల స్టేజ్ ఫియర్ తగ్గుతుందని, బోధన పట్ల వారికి కూడా ఆసక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో గా వెలికట్ట నక్షత్ర, ఎంఈఓగా తోకల సందీప్, హెడ్మాస్టర్ గా సాహిత్య, ఉపాధ్యాయులుగా ప్రవర్ధిని, లాస్య, శ్రీవాణి, పల్లవి, అభినవ్, ఉదయ్, భాను, పి ఈ టి గా వంశీ, సహాయకుడు గా రిషిత్ వ్యవహరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు నర్రా రామచంద్రారెడ్డి, శ్రీధర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిసి రోడ్ల పనులు ప్రారంభం



**చేర్యాల ప్రజాజ్యోతి:** మండలం లోని పోతిరెడ్డిపల్లి గ్రామం లో ఎంజి ఎన్ఆర్ఇజిఎస్ నిధుల మంజూరు ఐనా సి సి రోడ్ల పనులు ప్రారంభించారు.బీఆర్ఎస్ నాయకులు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల పర్వతాలు యాదవ్ గ్రామ శాఖ అధ్యక్షులు గర్నపల్లి చంద్రం బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ

**చేర్యాల ప్రజాజ్యోతి:**చేర్యాల మండలం రాంపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లనిర్మాణానికి భూమి పూజ చేశారు జనగామ డిసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి పూర్మ ఆగం రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజా మల్లేశం చేర్యాల మండల అధ్యక్షుడు కొమ్ము రవి పట్టణ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్ pacs చైర్మన్ మెరుగు కృష్ణ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందీగా రాకేష్ కృష్ణ అందే నాని బాబు కర్క సంతోష్ రెడ్డి బూమాని బాలరాజు మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండారు కనుకయ్య రంగు శివశంకర్ రంగు తిరుపతి ఆకుల రాజు మేడిచెల్మి రాకేష్ పాల్గొన్నారు.

# నీట్ పరీక్ష కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్



**మెదక్ (ప్రజాజ్యోతి ),07 మార్చి- 2025,**మెదక్ పట్టణంలో నీట్ పరీక్ష కేంద్రాలను పరిశీలించడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శుక్రవారం నాడు మెదక్ జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ ఏరియాలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ధ్యాన్చంద్ చౌరస్తా వద్ద ప్రభుత్వ డిగ్రీ ఆర్ట్స్ కళాశాల, స్టేడియం దగ్గర ఉన్న తెలంగాణ గురుకుల పాఠశాల అదనపు ఎస్పీ మహేందర్, డీఈవో రాధా కిషన్, ఎంఈఓ నీలకంఠం, సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ సందర్శించి పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ వివరి స్తూ...మే 4న జరుగనున్న జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష నీట్-2025 పరీక్ష నిర్వహణకు జిల్లా కేంద్రంలో 3 పరీక్ష కేంద్రాలను సందర్శించడం జరిగిందన్నారు. జిల్లా నుంచి (1000) మంది విద్యార్థులు ఈ నీట్ పరీక్ష కు హాజరవు తున్నందున పరీక్ష నిర్వహణ కోసం ప్రభుత్వ నియమ ని బంధనల ప్రకారం మౌలిక వసతులను స్వయంగా సంద ర్శించి పరిశీలించామన్నారు. విద్యార్థులు పరీక్ష రాసేం దుకు విశాలమైన గదులు గాలి, వెలుతురు తో పాటు కూర్చొని పరీక్ష వ్రాసేందుకు బెంచీలు, కుర్చీలు ఉన్నాయ న్నారు. సీసీ కెమెరాల పనితీరు పరిశీలించామన్నారు. భద్రత దృష్ట్యా ప్రహరీ గోడ. విద్యుత్ సరఫరా, తాగునీరు, మూత్రశాలల సౌకర్యాలు ఉన్నాయని వివరించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట సంబంధిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# జీతాలు ఇవ్వకుంటే బతికేదెలా...?

**-మూడు నెలలుగా రాని జీతాలు..**
**-రోడెక్కిన పారిశుద్ధ కార్మికులు..**



**వెల్దుర్తి (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 7.** మాసాయిపేట్ గ్రామ పంచాయతీలో పని చేస్తున్న సిబ్బందికి పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని పంచాయతీ కార్మికులు గ్రామపంచాయతీ ఎదుట ఆందోళన చేపట్టారు .ఈ సందర్భంగా శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సిబ్బందికి వేతనాలు చెల్లించాలని ధర్నా నిర్వహించారు. అనంతరం సిబ్బంది మాట్లాడుతూ చాలిచాలని జీతంతో పని చేస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బందికి ప్రభుత్వం మూడు నెలల నుంచి జీతాలు ఇవ్వకపోవడంతో అప్పులు చేసి కుటుంబాన్ని పోషించుకుంటున్నారన్నారు. ప్రభుత్వం కనీస వేతనాలు చెల్లించాలని, లేదంటే ఆందోళనలు చేస్తామన్నారు. అనంతరం సిబ్బంది గ్రామంలో భిక్షాటన చేసి నిరసన తెలిపారు. వేతనాలు సకాలంలో రాని కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, జీతాలు లేక కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులు సేవలు కారణంగానే గ్రామాలు సుందరంగా ఉన్నాయన్నారు. అలాంటి కార్మికులకు ప్రభుత్వం సకాలంలో వేతనాలు అందించడంలో పూర్తిగా విఫలమైందన్నారు..

## మూడు నెలలుగా పెండింగ్ ఉన్న గ్రామపంచాయతీ సిబ్బంది వేతనాలు వెంటనే చెల్లించాలి




**మనోహరాబాద్, మార్చ్ 07 (ప్రజా జ్యోతి )** మండల కేంద్రంలోని పంచాయతీ కార్మికులు గత మూడు నెలల నుండి జీతాలు రావడం లేదని ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా చేసి అనంతరం ఇంచార్జ్ జూనియర్ అసిస్టెంట్ మల్లేశం,కి వినతి పత్రాన్ని అందజేశారు. ఆసిఫ్ మాట్లాడుతూ మూడు నెలలుగా జీతాలు పెండింగ్ ఉన్నాయని వాటిని వెంటనే చెల్లించాలని ఎస్ టి ఓ లో వేసిన చెక్కులు వెంటనే విడుదల అయ్యేలా ప్రభుత్వం బడ్జెట్ కేటాయించాలని అప్పులు తెచ్చుకొని కుటుంబాన్ని పోషించుకుంటూ గ్రామంలో పంచాయతీ కార్మికులు తెలపారు.పనిచేయాల్సిన పరిస్థితిలో దాపరించాయి కార్మికులు పోరాటానికి సన్నద్ధం కాగానే మంత్రి సీతక్క, ప్రెస్ మీట్ పెట్టి జనవరి నెల నుండి కార్మికులకు నేరుగా ప్రభుత్వమే జీతాలు అకౌంట్లో వేస్తామని చెప్పి మూడు నెలలు గడుస్తున్న హామీ హామీ గాని మిగిలిపోయింది.గాని ఆచరణలో అమలు కావడం లేదు ఇది ఎక్కడి చోద్యం మాటలు కోటలు దాటుతున్నాయి తప్పితే చేతలు మాత్రం గడప దాటడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం పంచాయతీ కార్మికులను ఉద్యోగ భద్రత కల్పించి పర్మినెంట్ చేయాలని మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని రానున్న రోజులలో కార్మికులందరూ ఐక్యం చేసి మరో పోరాటానికి సన్నద్ధం అవుతామనిఅసిఫ్ తెలపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శ్రీకాంత్,ఉపాధ్యక్షులు స్వామి, వీరేష్, పుష్ప,ఇందిరా, బాలమణి, అంజయ్య, అర్జున్,రాములు, ముత్యాలమ్మ,శోభ, లక్ష్మి,ఎల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ వ్యాధికి మందు లేదు నివారణ ఒక్కటే మార్గం

**సుఖ వ్యాధుల కౌన్సిలర్ రాజేశ్వర్**



**కొల్చారం (ప్రజాజ్యోతి )**హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధికి మందు లేదని నివారణ ఒక్కటే మార్గమని మెదక్ జిల్లా ఆసుపత్రి సుఖ వ్యాధుల కౌన్సిలర్ రాజేశ్వర్ తెలిపారు. మండల పరిధిలోని అప్పాజిపల్లి గ్రామంలో శుక్రవారం నాడు హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన జరిపి అలాగే రక్త పరీక్షలు నిర్వహించారు.సుమారు 80 మందికి రక్త పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన రాజేశ్వర్ మాట్లాడుతూ హెచ్ఐవి ఉన్నవాళ్లు బాధపడా ల్సిన అవసరం లేదని హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన మరియు టెస్టింగ్ క్యాంపు నిర్వహించడం జరిగిందన్నారు. హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధికి మందు లేదు నివారణ ఒక్కటే మార్గమని అలాగే హెచ్ఐవి ఉన్నవాళ్లు బాధపడాల్సిన అవసరం లేదని వారికి అందరికీ ఉచితంగా మందులు అన్ని ప్రభుత్వాసుపత్రిలో ఇస్తామని తెలిపారు. అలాగే ఎవరికైనా హెచ్ఐవి ఉందని అనుమానం ఉన్న ఎడల ప్రభుత్వాసుపత్రికి వచ్చి ఉచితంగా రక్త పరీక్షలు చేసుకోవచ్చని తెలిపారు. అలాగే హెచ్ఐవి ఉన్నవారికి ప్రభుత్వం కొన్ని ఆర్థిక ప్రయోజనాలు కూడా చేకూరుస్తుందని అలాగే వారికి ప్రభుత్వం పెన్షన్ కూడా ఇస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ ఎల్లమ్మ సిబ్బంది సులోచన పుష్పలత కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# గో ఇండియా ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు



**జహీరాబాద్, మార్చ్ 07( ప్రజా జ్యోతి న్యూస్)** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం సత్వార్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు ఉర్దూ మీడియం విద్యార్థులకు ప్రస్తుతం నడుస్తున్న మహిళలపై లైంగిక వేధింపులు మరియు అక్రమాలపై అవగాహన సదస్సు నిర్వహించి విద్యార్థులకు చట్టాలు మరియు సమాజంలో నడుస్తున్న అక్రమాల మరియు ఎలాంటి సమయంలో ఎలాంటి నంబర్ కి కాల్ చేయాలి ఇవన్నీ వివరాలు గో ఇండియా ఆధ్వర్యంలో అవగా నించారు.ఇందులో ముఖ్యంగా గోండియా సభ్యులు, స్కూల్ హెడ్మాస్టర్ ఉపాధ్యా యులు గ్రామ మాజీ సర్పంచ్ మరియు గ్రామస్తుల సత్వార్ లో గో ఇండియ ట్రస్ట్ సంస్థ వారు, గురువారం రోజు అనగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మరియు ఉర్దు పాఠశాలలో సురక్షిత గ్రామంపై అవగాహన సదస్సు నిర్వహిం చారు. గో ఇండియా సిబ్బంది మాట్లాడుతూ పిల్లలకు, తల్లితండ్రులకు అవగాహణ కలుగజేసారు. ప్రస్తుతం, బాల్య వివాహాలు, బాల కార్మికులు, మానవ అక్రమ రవాణా, ప్రేమ ప్రలో భాలతో మిస్సింగ్ కేసులు, కిడ్నాప్ కేసులు, గంజాయి, ఇతర అలవాట్లకు లోనవ్వడం, అవయవ దోపిడి, ఫోక్స్ కేసులు, గృహహింస కేసులు, నమోదవు తున్నాయని తెలిపారు. వీటి వలన అమ్మాయిలను, మహిళలను అక్రమ రవాణా చేసి వ్యభిచార గృహాల్లోకి అమ్మి వేస్తున్నారని, అబ్బాయిలను కర్మా గారాలు, బాల కార్మికులుగా మారుస్తున్నా రని తెలిపారు. వీటి నిర్మూలనకు కృషి చేయాలని కోరారు.

ఈ ప్రమాదాలకు బయట వాళ్ళు కాకుండా తెలి సిన వారే నమ్మించి మోసం చేస్తున్నారన్నారు. కావున ప్రతీ గ్రామంలో తల్లీ, తండ్రి, బాలికలు, బాలుడు, ఏ విధంగా అవగా హన కలిగి ఉండాలనేది గుర్తించాలన్నారు .బాల్య వివాహాలు, మానవ అక్రమ రవాణా లేని గ్రామాలే సురక్షిత గ్రామాలన్నారు. మై ఛాయిస్ ఫౌండేషన్ వారి సహకారంతో ఉచితంగా కామిక్ బుక్స్ అందజేశారు. ఆపత్కాలం లో 100, 1098, 181, 18004198588 కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గో ఇండియా సిబ్బంది పాఠశాల హెడ్మాస్టర్ ఉపాధ్యాయులు , గ్రామ మాజీ సర్పంచ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జై వివేకానంద పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

**సిర్గాపూర్ మార్చి 07(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలోని జై వివేకానంద పాఠశాలలో శుక్రవారం నాడు స్వయం పరిపాలన దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జనార్దన్ మాట్లాడుతూ... విద్యార్థులు ఉపాధ్యాయులుగా బోధన బోదించడం ఆనందకరమని విద్యార్థులు ఉన్నత చదువులు చదివి గొప్ప స్థాయికి ఎదగడం, మంచి గుర్తింపు సాధించడం ఉపాధ్యాయులకు ఎంతో ఆనందామని కొనియాడారు. స్వయం పరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులను అభినందించి వారికీ బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారిగా అబ్దుల్ రెహన్, మండల విద్యాధి కారిగా శేరి విశాల, ప్రిన్సిపాల్ గా ముత్యపు శాన్వి విధులు నిర్వర్తించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## రానున్న కాలంలో బిజెపికి తెలంగాణ ప్రజలు పట్టం కట్టనున్నట్లు ఈ గెలుపుతో రుజువు అయింది..

* తెలంగాణ రాష్ట్రంలోనే బలమైన పార్టీగా బిజెపి పుంజుకోనున్నట్లు మరోసారి రుజువయింది
* ప్రజల ఆకాంక్షను నెరవేర్చే రాజకీయ పార్టీగా బిజెపిని మాత్రమే రాష్ట్ర ప్రజలు భావిస్తున్నారు
* బిజెపి రాష్ట్ర నాయకులు పురం మహేష్



**మనోహరాబాద్, మార్చ్ 07(ప్రజా జ్యోతి )** బిజెపి పార్టీ ఎమ్మె ల్సీలుగా పోటీ చేసిన అభ్యర్థులు గెలుపొందడంలో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, తోపాటు బిజెపి ఎంపీలు ఎమ్మెల్సీలు చేసిన కృషి తోనే తెలంగాణలో రెండు ఎమ్మెల్సీ స్థానాలను కైవసం చేసుకోవడం జరిగిందని అందుకు ఓటర్లకు కృతజ్ఞతలుకు ధన్యవాదాలు రాష్ట్ర నాయకులు పురం మహేష్ తెలపారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు పంపిణీ...



**మనోహరాబాద్, మార్చ్ 07 ( ప్రజా జ్యోతి)** కుచారం గ్రామంలో జడ్ పి ఏచ్ స్ హై స్కూల్ లో 10వ తరగతి చదువుతున్న 20 మంది విద్యార్థిని విద్యార్థుల కు పరీక్షా కోరకు అవసరం అయినటువంటి పరీక్షా ప్యాడు లు కంపాక్స్ లు పెనులు పెన్సీలు గుజ్జు రఘు, ఇపియడం జరిగింది.అలాగే వేసవి కాలం మొదలవడం తో నీలు చల్లగా తాగడానికి కుండలు రోజు మినరల్ నీలు కావాలి అని హెడ్మాస్టర్ మేడమ్ కోరడం తో రఘు, సరే మడం అని చెప్పి రోజు ఫ్రీగా మినరల్ నీలు వేసవి కాలం అయిపోయేవరకు స్కూల్ లో పోయిస్తన్ను అని చెప్పి రోజు నీలు పోయిస్తున్నాడు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్ మాస్టర్ టీచర్స్ స్టాప్ గ్రామ సెక్రెటరీ శ్రీనివాస్, మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ నర్సింలు గౌడ్, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాయి రెడ్డి, నేచర్ ఐకాన్ టీం సభ్యులు జ్ఞానేశ్వర్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లాలో ఆశ వర్కర్‌ను అత్యాచారం చేసి, హత్యా యత్నం చేసిన దుండగున్ని శిక్షించాలి

* అత్యాచారానికి గురైన ఆశా వర్కర్ కు న్యాయం చేయాలి
* సీఐటీయూ ఆధ్వర్యంలో దుండగునీ దిష్టిబొమ్మ దగ్ధం




**జహీరాబాద్, మార్చ్ 07( ప్రజా జ్యోతి న్యూస్ )** జగిత్యాల జిల్లా లో ఆషా వర్కర్ పై అత్యాచారాన్ని నిరసిస్తూ శుక్రవారం జహీరాబాద్ లో డుండగుని దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈసందర్భంగా సీఐటీయూ సహాయ కార్యదర్శి ఎస్. మహిపాల్ మాట్లాడుతూ మహిళలకు, మహిళా కార్మికులకు రోజురోజుకు రక్షణ లేకుండా పోతోందని, అందులోనూ ఆషా వర్కర్లు రాత్రింబవళ్ళు తిరగాల్సి వస్తుందని, అక్కడ కూడా ఆ ఆషా వర్కర్ డ్యూటీ చేసి వెళుతున్నప్పుడే ఘటన జరిగిందనీ, డుండగున్ని అక్కడ పోలీసు లు అరెస్టు చేసి శిక్షించకుండా కలయపన చేయడం సరైంది కాదని అన్నారు. తక్షణమే దుండగున్ని శిక్షించి, ఆషా వర్కర్ ను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులూ యశోద, శ్యామల, పూజ, చంటి, కృష్ణ తదితరులున్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన శిక్ష తప్పదు: ఎస్సై వెంకట్ రెడ్డి

**సిర్గాపూర్ మార్చి 07(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ పోలీస్ స్టేషన్ లో స్థానికి ఎస్సై వెంకట్ రెడ్డి శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకట్ రెడ్డి మాట్లాడుతూ...మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని, ఒకవేళ ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే వాహనం సీజ్ చేసి ఆ వ్యక్తిని జైలుకు పంపడం జరుగుతుందన్నారు. ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని అన్నారు. వాహన చోదకులు కచ్చితంగా సిరస్థం (హెల్మెంట్) ధరించి వాహనం నడపాలన్నారు. వాహనం వెంట ధృవ పత్రాలను ఖచ్చితంగా కలిగి ఉండాలన్నారు. చరవాణి (సెల్ ఫోన్) మాట్లాడుతూ డ్రైవింగ్ ప్రమాదకరమన్నారు. అతి వేగంగా వాహనాలు నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీసులకు సహకరించాలని ఎస్సై వెంకట్ రెడ్డి అన్నారు.



# జిపి కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

• సిఐటియు కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన ధర్న
• సీనియర్ అసిస్టెంట్‌కు వినతిపత్రం సమర్పించిన కార్మిక సంఘం



**తాండూర్ మార్చి 7 (ప్రజా జ్యోతి) :** గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న జిపి కార్మికులకు బకాయి పడిన వేతనాలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలోని సీనియర్ అసిస్టెంట్ ప్రమీలకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకుడు శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న జి పి కార్మికులకు కనీస వేతనంగా రూ 26వేలను పెంచాలని డిమాండ్ చేశారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ( సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తాండూర్ ఎంపీడీవో కార్యాలయం ముందు నిరసన ధర్నా నిర్వహించామని చెప్పారు. రాష్ట్రంలో గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులకు ప్రతి నెల ఒకటవ తారీఖున ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా వేతనాలు చెల్లించాలని కోరారు. గత ప్రభుత్వం తీసుకు వచ్చిన మల్టీపర్పస్ వర్కర్ విధానం వల్ల పంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత లేకుండా పోయిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే కనీస వేతనాలు అమలు చేస్తామని మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేస్తామని ఎన్నికల హామీలలో భాగంగా చెప్పినప్పటికీ ప్రభుత్వం దాటవేత ధోరణి అవలంబిస్తుందని విమర్శించారు. గత ప్రభుత్వం జీవో నెంబర్ 51తో మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని తీసుకువచ్చి ఆదివారం,పండుగ సెలవులు, సమయపాలన లేకుండా దుర్భరమైన జీవితాలు గడిపే స్థితికి తీసుకొచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 90 శాతం మేరకు దళితులే గ్రామపంచాయతీ కార్మికులుగా విధులు నిర్వహిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో నర్సింలు, భీమయ్య, వెంకట్ రాములు, రవి, లక్ష్మి, అంజిలప్ప, తుల్జమ్మ, వెంకటప్ప ప్రేమ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# మహిళలు అప్రమత్తంగా ఉంటూ ముందుకెళ్లాలి

• తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ చైర్మన్ ప్రొ.వి.బాలకృష్ణారెడ్డి




**ముషీరాబాద్, మార్చి 07 (ప్రజా జ్యోతి) :** ప్రతి మహిళ అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ అవరోధాలను అధిగమిస్తూ అడుగు ముందుకు వేయాలని తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ చైర్మన్ ప్రొ.వి.బాలకృష్ణారెడ్డి అన్నారు. తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డా.రాజ్ నారాయణ ముదిరాజ్ ఆధ్వర్యంలో మాసబ్ ట్యాంక్ లోని హైయ్యర్ ఎడ్యుకేషన్ కార్యాలయంలో సమావేశాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. తెలంగాణ ఇంటెలెక్చువల్స్ ఫోరం వారు అందిస్తున్న ఈ ఏడాది 'మహిళా రత్న పురస్కార్-25'ను తెలంగాణ రోడ్డు రవాణా శాఖ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శీతల్ చౌహాన్ తో పాటు ప్రొ.వి.బాలకృష్ణ రెడ్డి లను అతిథులు సన్మానించి సర్టిఫికెట్ తో పాటు కిరీటంను బహూకరించి అవార్డును ప్రదానం చేశారు. ప్రముఖ యోగ ట్రైనర్, అడ్వకేట్, జాయ్ ఆఫ్ యోగ డైరెక్టర్, సంస్థ ట్రెజరర్ యమి.నాగలక్ష్మి ఓయూ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ శాఖ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.రవితేజ, ఓయూ జియోగ్రఫీ అసిస్టెంట్ ప్రొ.డా.అక్బర్ అలీ, సంస్థ కోఆర్డినేటర్లు సి.రాజేందర్ ముదిరాజ్, కుమారి సృజన గౌడ్, రేసు వైష్ణవి, యాస్మిన్ సభ పాల్గొని ప్రసంగించారు.

# పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన ఎమ్మార్వో కృష్ణయ్య




**చేవెళ్ల మార్చి 07(ప్రజా జ్యోతి) :** చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలో జరుగుతున్న ఇంటర్ పరీక్ష కేంద్రాలు ప్రభుత్వ జూనియర్ కళాశాల, శ్రీ చైతన్య జూనియర్ డిగ్రీ కాలేజ్ లను చేవెళ్ల తహసిల్దార్ కృష్ణయ్య శుక్రవారం తనిఖీ చేశారు. ఇంటర్ పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటన జరగకుండా చర్యలు తీసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్‌లకు సూచించారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురి కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు.




# మత్స్య, పశుసంవర్ధకం, పాడి పరిశ్రమ మంత్రిత్వ శాఖ

• హైదరాబాద్‌లో మార్చి 8న 'ఫిషరీస్ స్టార్టప్ కాన్క్లేవ్ 2.0
• కార్యక్రమానికి హాజరు కానున్న కేంద్ర మంత్రి శ్రీ రాజీవ్ రంజన్ సింగ్,
• సహాయ మంత్రులు ప్రొఫెసర్ ఎస్.పి.సింగ్ బఘేల్, శ్రీ జార్జ్ కురియన్




మత్స్య, పశుసంవర్ధకం, పాడి పరిశ్రమ మంత్రిత్వ శాఖ ఆధీనంలో పని చేస్తున్న మత్స్య విభాగం మార్చి 8న తెలంగాణలోని హైదరాబాద్‌లో ఫిషరీస్ స్టార్టప్ కాన్క్లేవ్ 2.0ను నిర్వహించనుంది. ఈ కార్యక్రమంలో కేంద్ర మత్స్య, పశుసంవర్ధకం, పాడి శాఖ మంత్రి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి శ్రీ రాజీవ్ రంజన్ సింగ్, సహాయ మంత్రి ప్రొఫెసర్ ఎస్.పి.సింగ్ బఘేల్, పంచాయతీ రాజ్ శాఖ సహాయ మంత్రి శ్రీ జార్జ్ కురియన్ పాల్గొంటారు. ఇంకా ప్రభుత్వ అధికారులు, మత్స్య పరిశ్రమ రంగంలోని అంకుర సంస్థలు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు కూడా ఈ కార్యక్రమానికి హాజరు కానున్నారు. మత్స్య రంగంలో నవకల్పనను గురించి చర్చించి, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి ఈ విషయాలపై ఆసక్తి ఉన్న వర్గాల వారందరినీ స్టార్టప్ కాన్క్లేవ్ 2.0 ఒక చోటుకు తీసుకురానుంది. ఈ సందర్భంగా చేపలు, రొయ్యల పెంపకం రంగంలో అంకుర సంస్థలకు, ఈ-కామర్స్ అవకాశాలపైన కూడా చర్చలు నిర్వహిస్తారు. చేపలు పట్టే వృత్తికి సంబంధించిన సేవలు, వనరులను డిజిటల్ మాధ్యమం ద్వారా అందుబాటులోకి తీసుకువచ్చి సువ్యవస్థీకృతం చేసే ప్రధానోద్దేశంతో రూపొందించిన నేషనల్ ఫిషరీస్ డిజిటల్ ప్లాట్‌ఫాం (ఎన్ఎఫ్‌డీపీ) మొబైల్ యాప్‌ను ఈ కాన్క్లేవ్‌లో ఆవిష్కరించనున్నారు. అలాగే 'ఫిషరీస్ స్టార్టప్ గ్రాండ్ ఛాలెంజ్ 2.0'ను కూడా ప్రకటించనున్నారు. మత్స్య రంగంలో సాంకేతిక మార్పులను, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలన్న ప్రభుత్వ నిబద్ధతను ఈ కార్యక్రమం బలోపేతం చేస్తుంది. దీనికి అదనంగా, మత్స్య రంగంలో అంకుర సంస్థలకు ఔత్సాహిక పారిశ్రామికవేత్త నమూనా అనుమతుల ప్రక్రియను వివరించడం వల్ల ఈ రంగంలో ఆసక్తి ఉన్న నూతన వాణిజ్య సంస్థలను గుర్తించడంతోపాటు వాటికి అవసరమైన మద్దతును అందించడానికి మార్గాన్ని సుగమం చేయనున్నారు. ఇది మత్స్య రంగంలో అంకుర సంస్థల అనుబంధ విస్తారిత వ్యవస్థ (ఎకోసిస్టమ్)ను ఇప్పటికన్నా మరింతగా పటిష్టపరుస్తుంది. టెక్నికల్ ఫీడ్‌బ్యాక్, పరస్పరానుబంధ కార్యక్రమం భారత్‌లో మత్స్య రంగ ఎకోసిస్టమ్‌కు సంబంధించిన లోతైన చర్చలకు, అలాగే జాతీయ మత్స్య పరిశ్రమాభివృద్ధి మండలి (ఎన్ఎఫ్‌డీబీ), భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి (ఐసీఏఆర్) చేపట్టిన ముఖ్య కార్యక్రమాలపైన కూడా సమగ్ర చర్చలకు ఒక వేదికను అందించనుంది. అంతేకాకుండా మత్స్య పరిశ్రమలో ఇప్పటికే కార్యకలాపాలు నిర్వహిస్తున్న అంకుర సంస్థలు సైతం వాటి అనుభవాన్ని ఈ కాన్క్లేవ్‌లో పంచుకోనున్నాయి.

**నేపథ్యం :** భారతదేశంలో చేపలు, రొయ్యల పెంపకం రంగం 3 కోట్ల మందికి జీవనోపాధిని కల్పిస్తోంది. ఈ రంగానికి సంబంధించిన అనుబంధ కార్యకలాపాల్లోనూ ఉద్యోగావకాశాలను కల్పిస్తోంది. 2015 మొదలు, ప్రభుత్వం నీలి విప్లవ పథకం, ఎఫ్ఐడీఎఫ్ (చేపలు, రొయ్యల పెంపకానికి సంబంధించిన మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి), ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన (పీఎంఎంఎస్‌వై), ప్రధానమంత్రి మత్స్య కిసాన్ సమృద్ధి సహ యోజన (పీఎం-ఎంకేఎస్ఎస్‌వై) తదితర కార్యక్రమాల అమలు ద్వారా సుస్థిర వృద్ధి సాధన కోసం రూ. 38,572 కోట్లను సమకూర్చింది. భారత చేపలు, రొయ్యల పెంపకం రంగం శరవేగంగా వృద్ధి చెందుతూ ఈ క్రమంలో మత్స్య పరిశ్రమకు సంబంధించిన 300కన్నా ఎక్కువ అంకుర సంస్థల ఏర్పాటుకు మార్గాన్ని సుగమం చేసింది. దీంతో ఈ రంగంలో సామర్థ్యం, నైపుణ్యం, నవకల్పన జోరందుకుంటున్నాయి. ఈ అంకుర సంస్థలు బ్లాక్‌చైన్, ఇంటర్‌నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటీ), కృత్రిమ మేధ (ఏఐ) వంటి ఆధునిక సాంకేతికతల శక్తియుక్తులను వినియోగించుకొంటూ వాణిజ్య సరళిలో లాభసాటి కాగల పరిష్కారాలను కనుగొనే ప్రయత్నాలు చేస్తున్నాయి. వీటి ద్వారా మౌలిక సవాళ్లను పరిష్కరించడం, ఉత్పాదకతను పెంచడం, వినియోగ దశలకు మెరుగులు దిద్దాలని ఈ సంస్థలు నడుం బిగించాయి. నవకల్పననూ, మత్స్య పరిశ్రమలోని అంకుర సంస్థలకు అండదండలను అందించడానికీ మత్స్య విభాగం అనేక కార్యక్రమాలను మొదలుపెట్టింది. ఆసక్తిదారు సంస్థలు జ్ఞానాన్ని పరస్పరం ఇచ్చి పుచ్చుకొనేందుకూ, ఒక సంస్థతో మరొక సంస్థ సహకరించుకొనేందుకూ మత్స్య మంథన్ కార్యక్రమాలు ఒక వేదికగా ఉపయోగపడుతున్నాయి. సరికొత్త ధోరణులను, ఉత్తమ విధానాలను గురించి తెలుసుకోవడానికి వీలుగా చర్చలకు ఈ కార్యక్రమాలు అవకాశం కల్పిస్తున్నాయి. మత్స్య పరిశ్రమలో అంకుర సంస్థల అనుబంధ విస్తారిత వ్యవస్థను పటిష్టపరచడానికి, ఈ విభాగం ప్రత్యేక ఇంక్యుబేషన్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన (పీఎంఎంఎస్‌వై)లో మొదటి లైనాక్-ఎన్‌సీడీసీ ఫిషరీస్ బిజినెస్ ఇంక్యుబేషన్ సెంటర్ (ఎల్ఐఎఫ్ఐసీ)ని 2021లో గురుగ్రామ్‌లో ప్రారంభించారు. రూ.9 కోట్ల మొత్తం వ్యయంతో చేపలు, రొయ్యల పెంపకానికి ఉద్దేశించిన ఒక బిజినెస్ ఇంక్యుబేషన్ సెంటరును అసోంలో గౌహతి బయోటెక్ పార్కులో ఏర్పాటు చేశారు. కనీసం 100 మత్స్య రంగ అంకుర సంస్థలు, సహకార సంఘాలు, ఎఫ్‌పీఓలు, ఎస్‌హెచ్‌జీలకు సాయం చేయడానికి మరో 3 ప్రతిష్ఠాత్మక సంస్థలు.. మేనేజ్ హైదరాబాద్, ఐసీఏఆర్-సీఐఎఫ్ఈ ముంబయి, ఐసీఏఆర్-సీఐఎఫ్‌టీ కోచి..లను ఇంక్యుబేషన్ సెంటర్లుగా మత్స్య విభాగం నోటిఫై చేసింది. మత్స్య పరిశ్రమలో అంకుర సంస్థలకు సంబంధించిన అనుబంధ విస్తారిత వ్యవస్థను బలపరచడానికి ఈ విభాగం ఆసక్తిదారుసంస్థలతో క్రమం తప్పక సంప్రదింపుల కోసం అవకాశాన్ని అందిస్తోంది. సవాళ్లను పరిష్కరిస్తూ, ఆర్థిక సహాయాన్ని అందిస్తూ, ఈ రంగంలో వృద్ధికి చోదకశక్తిగా నిలచే సానుకూల విధాన నిర్ణయాలకు రూపకల్పన కూడా చేస్తోంది.

# జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానాన్ని రద్దు చేయాలి

• స్థానిక అంబేద్కర్ విగ్రహ ముందు నిరసనలు
• రైతుల కష్టాన్ని కార్పోరేట్ కంపెనీలకు తాకట్టు పెట్టే కుట్ర
• ఈనెల 13న జరిగే ధర్నాను విజయవంతం చేద్దాం
• పిలుపునిచ్చిన సంయుక్త కిషన్ మోర్చా



**తాండూర్ మార్చి 7 ప్రజా జ్యోతి :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకొస్తున్న జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ శుక్రవారం తాండూరు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహ ముందు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన పంటలకు మద్దతు ధరల గ్యారెంటీ చట్టాన్ని తీసుకురావలసిన కేంద్రం కార్పొరేట్ కంపెనీలకు మద్దత్తు పలికే చట్టాలను తీసుకురావడం బాధకరంగా ఉందని విమర్శించారు. అలాగే రుణమాఫీ చట్టం చేయాలని, కౌలు రైతుల సమస్యను పరిష్కరించాలని కోరారు. కంది రైతులకు మద్దతు ధర చెల్లించేలా మార్కెట్లో కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు వ్యతిరేక విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోక పోతే దేశవ్యాపితంగా రైతాంగం రెండవ దశ ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈనెల 13న హైదరాబాద్ లోని ఇందిరా పార్కు లో జరుగు ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రైతులకు పిలుపునిచ్చారు.

అనంతరం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి సురేష్,మహిళా సమాఖ్య నాయకురాలు విజయలక్ష్మి పండిత్ లు మాట్లాడుతూ రైతులను రక్షించుకోవడం అన్నం తినే మన అందరి బాధ్యత అని గుర్తు చేశారు. రైతులకు మద్దతుగా అన్ని వర్గాలకు చెందిన రైతులు ప్రజా ప్రతినిధులు మద్దత్తుగా నిలబడాలని కోరారు. రైతు వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న ప్రధాని మోడీ దుర్మార్గాన్ని ఓడించాలన్నారు. జిల్లాలో రైతాంగ ఉద్యమాన్ని ఉధృతం చేసేందుకు గ్రామ గ్రామాన రైతు సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని చేపడతామన్నారు. రైతులు, రైతు మహిళలు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘంలో చేరాలని కోరారు. ఈ ధర్నా కార్యక్రమంలో రైతు సంఘం ప్రతినిధులు బుగ్గప్ప, విమలమ్మ,మంగమ్మ, లాలయ్య, వెంకటయ్య, లక్ష్మయ్య, సావిత్రి, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

# మెగా సిటీ హైస్కూల్‌లో సృష్టి కల్చరల్ ఫెస్ట్ 2024-25



**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి 07 (ప్రజా జ్యోతి) :** ప్రతి విద్యార్థి చదువులో తమ ప్రతిభ కనబరుస్తూనే ఇతర రంగాలపై అవగాహన పెంపొందించుకోవాలని,భవిష్యత్తులో విద్యార్థులు అనుకోని కొన్ని సవాళ్లను ఎదుర్కోవలసిన సందర్భం ఏర్పడుతుందని వచ్చే సవాళ్లను ఎదుర్కొనేందుకు ప్రతి విద్యార్థి ఇప్పటి నుండే సంసిద్ధంగా ఉండాలని,ప్రతి విద్యార్థికి జీవితంలో చదువు ఎంత ముఖ్యమో జీవితంపై అవగాహన పెంపొందించుకోవడం కూడా అంతే ముఖ్యమని,జీవితంలో కష్టసుఖాలను సమానంగా భావించి విజయం కలిగినప్పుడు పొంగిపోకుండా, అపజయం కలిగినప్పుడు కృంగిపోకుండా విజయ శిఖరాలకు చేరి తోటి వారికి ఆదర్శంగా నిలవాలని,ఎదిగిన కొద్దీ ఒదిగి ఉండు అనే తత్వాన్ని అలవర్చుకోవాలని హయత్నగర్ మండల విద్యాశాఖ అధికారి కే. శ్రీనివాసు అన్నారు.హయత్ నగర్ మెగాసిటీ హై స్కూల్ లో శుక్రవారం సృష్టి కల్చరల్ ఫెస్ట్ 2024-25 అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ కే.శ్రీనివాసు,గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డర్ వేణుగోపాల్ రెడ్డి,రిటైర్డ్ రైల్వే ఉద్యోగి పీవీ రావు,మెగాసిటీ హైస్కూల్ డైరెక్టర్ సుబ్బారెడ్డి విచ్చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మెగా సిటీ హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులు నైల్ ఆర్ట్, మెహందీ, ఫుడ్ స్టాల్స్, స్కేరీ హౌస్, ఫన్ గేమ్స్, పజిల్ ట్రిక్ గేమ్స్, థీమ్ బే ఫీడ్ క్లాస్ రూమ్స్, టాటూస్ డిజైన్స్, వర్కింగ్ మోడల్స్, వర్చువల్ రియాల్టీ, ఫోటో బూత్ వంటి పలు రకాల విభిన్న కార్యక్రమాలను నిర్వహించి చూపరులను విశేషంగా ఆకట్టుకున్నారు.అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ మెగాసిటీ స్కూల్ యాజమాన్యం విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడమే కాకుండా విద్యార్థులకు ఇతర వాటిపై కనీస అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ అసిస్టెంట్ డైరెక్టర్ స్వాతి, ప్రిన్సిపల్ సంకోజు. వాసు, వైస్ ప్రిన్సిపాల్ ఎన్.స్వాతి, హై స్కూల్ ఇన్చార్జి వెంకట నారాయణ,బైకని నరసింహ,ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

# ఆ పాఠశాలలో ఐదుగురే విద్యార్థులు

• ముగ్గురు విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న ఉపాధ్యాయుడు



**తాండూర్ మార్చి 7 ప్రజా జ్యోతి :** అవును ఆ పాఠశాలలో ఐదుగురు విద్యార్థులు ఓ ఉపాధ్యాయుడు ఉన్నాడు. వికారాబాద్ జిల్లా తాండూరు మండలం చెన్గేస్పూర్ అనుబంధ గ్రామం కోణాపూర్‌లోని ప్రాథమిక పాఠశాలలో నాలుగు తరగతులు కొనసాగుతున్నాయి. ఇందులో ఐదవ తరగతి చదువుతున్నది ఇద్దరు విద్యార్థులు అయితే నాలుగవ తరగతిలో ఒకరు, మూడవ తరగతిలో ఒకరు రెండవ తరగతిలో ఒకరు చొప్పున ఈ పాఠశాలలో ఉన్నారు. శుక్రవారం రోజు మాత్రం ముగ్గురు విద్యార్థులు హాజరయ్యారు. ఈ గ్రామానికి చెందిన విద్యార్థులు అందరూ కూడా తాండూర్ లోని ప్రైవేటు పాఠశాలకు వెళ్లడంతో ప్రభుత్వ పాఠశాల ఉన్నప్పటికీ కేవలం ఐదుగురు విద్యార్థులతోనే ఈ పాఠశాల కొనసాగుతుంది. గ తేడాదిలో కూడా 9 మంది విద్యార్థులు పాఠశాలలో ఉండగా ప్రస్తుత విద్యా సంవత్సరంలో మాత్రం ఐదుగురికి పడిపోయింది. ఎంతో ఉల్లాసంగా పేద విద్యార్థులకు విద్యాబోధన అందిద్దాం అనుకుంటే ఆన్ లైన్ బదిలీ అప్షన్ తో ఈ పాఠశాల ఎంపిక చేసుకున్నానని చెప్పారు. పాఠశాల ఉపాధ్యాయుడు నరేందర్ మాట్లాడుతూ ఇదివరకు కోటపల్లి మండలంలో విధులు నిర్వహించారని చెప్పారు.

# కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఖాళీ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

**పరిగి, మార్చి 07 (ప్రజాజ్యోతి) :** పరిగి మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల నస్కల్లో ఖాళీగా ఉన్న సిఆర్టి-ఇంగ్లీష్, సిఆర్టి -పిఇటి అలాగే అసిస్టెంట్ కుక్ పోస్టులకు అరత గల అభ్యర్థులు కెజీబీవీ నస్కల్ పాఠశాలలో సదరు అరతగల సర్టిఫికెట్లతో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల నస్కల్లో ఈ నెల 8 సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తు చేసుకోగలరని మండల విద్యాధికారి ఎం గోపాల్ శుక్రవారం పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. పైన తెలిపిన పోస్టులకు రెండవసారి పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తున్నట్లు తెలిపారు.

# బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్‌ని ఆవిష్కరించిన ఉమా రామ్మోహన్ రెడ్డి



**పరిగి, మార్చి 07 (ప్రజాజ్యోతి) :** పరిగి పట్టణంలోని శ్రీశ్రీశ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం ఈనెల 9, 10,11 తేదీలలో నిర్వ హించే 38వ వార్షిక బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ ని ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి సతీమణి ఉమారామ్మోహన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఈఓ శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు గోపాలు, సురేఖ, సైదుపల్లి బాబాయ్, చిన్న నరసింహులు, కుదుముల వెంకటేష్, బాలు తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో అతిపెద్ద ఆభరణాల ప్రదర్శన ప్రారంభించిన పీఎంజ




**ముషీరాబాద్, మార్చి 07 (ప్రజా జ్యోతి) :** వ్యాపారంలో కొత్త ప్రమాణాలను సృష్టించడంతో పాటు హస్త కళను ప్రోత్సహించడంలో ప్రసిద్ధి చెందిన పీఎంజే జ్యువెలర్స్ శుక్రవారం తాజ్ కృష్ణలో అతిపెద్ద వెడ్డింగ్, హాఫ్ సారీ ఆభరణాల ప్రదర్శనను ప్రారంభించిందని జుబ్లీహిల్స్ పీఎంజే జ్యువెల్స్ ఫ్లాగ్‌షిప్ స్టోర్ హెడ్ ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ తాము ప్రదర్శించే డిజైన్‌లు భారతీయ స్వర్ణకారుల అద్భుతమైన హస్తకళ నైపుణ్యాలను ప్రతిబింబిస్తాయని పేర్కొన్నారు. సాంప్రదాయ డిజైన్‌లు మొదలు ఆధునిక హంగుల వరకు అందుబాటులో ఉంచామన్నారు. మార్చి 7న ప్రారంభమైన ఈ మూడు రోజుల ప్రదర్శన మార్చి 9 వరకు కొనసాగుతుందన్నారు. ఈ ప్రదర్శనకు హిమాయత్‌నగర్ స్టోర్ మేనేజర్ చక్రపాణి, చందానగర్ స్టోర్ మేనేజర్ పాండు గౌడ్ తోపాటు నగరంలోని ప్రఖ్యాత సామాజికవేత్తలు హాజరైనట్లు చెప్పారు.

# మౌలిక వసతుల కల్పనతోనే నియోజకవర్గం సమగ్రాభివృద్ధి

• బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ మార్చ్ 7(ప్రజా జ్యోతి :** 126 – జగద్గిరిగుట్ట డివిజన్ షిరిడి హిల్స్ – ఏ కాలనీలో 20 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ... మౌలిక వసతుల కల్పనతోనే సమగ్రాభివృద్ధి సాధ్యమని, కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని అన్ని ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నానన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, జగద్గిరిగుట్ట శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య, సీనియర్ నాయకులు బాబు గౌడ్, పాపి రెడ్డి, మల్లేష్ గౌడ్, జైహింద్, మజ్జి శ్రీనివాస్, విఠల్ ముదిరాజ్, ముంతాజ్, అజం, నాని, నాగరాజు గౌడ్, మహేందర్, జయకృష్ణ, షిర్డి హిల్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శశిధర్ ముదిరాజ్, కాలనీ వాసులు బాబు గౌడ్, విఠల్ రెడ్డి, సత్యనారాయణ, నరసింహారెడ్డి, యాదిరెడ్డి, జి.నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రొ.సూర్య ధనంజయకు 'ఉమెన్ ఆఫ్ ది-25' అవార్డు ప్రధానం



**ముషీరాబాద్, మార్చి 07 (ప్రజా జ్యోతి) :** అమెరికా చికాగోకు చెందిన సుబేదర్ అమీర్ అలీ ఖాన్ గ్లోబల్ పీస్ ఫౌండేషన్ అండ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో గత 30 ఏళ్లుగా మహిళాభివృద్ధి, విద్య వ్యాప్తికి కృషి చేస్తున్న కోటీలోని వీరనారి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య సూర్య ధనంజయ్ కు 'ఉమెన్ ఆఫ్ ది-25' అవార్డును హైకోర్టు మాజీ న్యాయమూర్తి, ఏపీ అడ్మినిస్ట్రేటివ్ ట్రిపుల్ కోడ్ చైర్మన్ జస్టిస్ వామన్ రావు ముఖ్య అతిథిగా హాజరై అందజేశారు. సుబేదార్ అమీర్ పీస్ గ్లోబల్ ఫౌండేషన్ అమెరికా వ్యవస్థాపక అధ్యక్షులు ఫరూక్ ఆలీ ఖాన్, తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ అధ్యక్షులు డా.రాజ్ నారాయణ ముదిరాజ్, హైకోర్టు న్యాయవాది డా.ధనంజయ్, ఓయూ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ శాఖ అసిస్టెంట్ ప్రొ.డా.రవితేజ విద్యావేత్తలు ఇట్టా ఉదయశ్రీ రెడ్డి, యాస్మిన్ కౌసర్, కో-ఆర్డినేటర్లు సి.రాజేందర్ ముదిరాజ్, సృజన గౌడ్ కుమారి రేషు వైష్ణవి, కుమారి తాసిల్ సభ పాల్గొని ప్రసంగించారు.

# గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్‌కి మరింత ఆదాయం చేకూరుస్తాం



**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి 07 (ప్రజా జ్యోతి) :** అబ్దుల్లా పూర్మెట్ మండలం బాటసింగారం పండ్ల మార్కెట్ కార్యాలయం లో శుక్రవారం ఏర్పాటు చేసిన పాలకవర్గం సమావేశంలో 2025 -26 సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ కి ఆమోదం బడ్జెట్ ప్రతిపాదనలను తీర్మానం చేసి పై అధికారులకు పంపించడం జరిగిందని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మార్కెట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ2025 -26 కి సంబంధించిన సంవత్సరానికి మార్కెట్ పాలకవర్గం హాజరై బడ్జెట్ కి ఆమోదముద్ర వేసి ప్రతిపాదనలను పై అధికారులకు పంపించామని అన్నారు.గడ్డి అన్నారం మార్కెట్ ను మరింత లాభాల బాట లో ఉంచుతామని అన్నారు.రైతుని సంతోషంగా ఉంచడమే మా ధ్యేయం అన్నారు.వచ్చే మామిడి సీజన్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని అన్నారు.కనీస సదుపాయాలు కల్పిస్తామని.ఇప్పటికే అన్ని విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి రైతులకు వర్తకులకు సమన్వయము ఉండేలా చూస్తున్నామని అన్నారు.కోహెడ మార్కెట్‌కి సంబంధించి ప్రభుత్వ అనుమతుల కోసం ఎదురు చూస్తున్నామని,ప్రాజెక్ట్ డీపీఆర్ ఇప్పటికే పూర్తి అయ్యిందని,పాలన పరంగా అనుమతులు రాగానే ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తో శంకుస్థాపన కార్యక్రమం ఏర్పాటు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ సిహెచ్.బాస్కర చారి,మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్,పాలకవర్గం సభ్యులు బండి మధుసూదన్ రావు,రఘుపతి రెడ్డి,జైపాల్ రెడ్డి,అంజయ్య,లక్ష్మి,నరసింహ,గోవర్ధన్ రెడ్డి,నవరాజ్,గణేశ్ నాయక్, మచ్చేందర్ రెడ్డి,వెంకటేశ్వర్లు గుప్తా,ఇబ్రహీం తో పాటు మార్కెట్ కమిటీ అధికారులు హర్షరాజ్ కుమార్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో ఘనంగా మహిళా దినోత్సవం





**బెల్లంపల్లి, మార్చి 07(ప్రజా జ్యోతి) :** బెల్లం పల్లి ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఒకరోజు ముందుగా శుక్రవారం నాడు ఘనంగా నిర్వహించినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. అకాడమిక్ కార్యక్రమాలలో భాగంగా ఏటా నిర్వహిస్తున్నట్లుగానే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు.

**కళాశాల అభివృద్ధికి కృషి :** బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల వివిధ విభాగాలలో మరిన్ని వనరులు సమకూర్చు కోవలసిన ఆవశ్యకత గురించి తనకు ప్రిన్సిపాల్ వివరించారని.. ఈ మేరకు తన వంతు కృషి చేస్తానని తహశీల్దార్ జోష్న హామీ ఇచ్చారు. డిప్యూటీ తసిల్దార్ మాట్లాడుతూ, మహిళా విద్యార్థులు మరియు అధ్యాపకులు అందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

**మహిళలు కీలకం :** సమాజంలోని అన్ని రంగాల అభివృద్ధిలో మహిళలు అత్యంత కీలకమని ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ అన్నారు. బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న వారిలో విద్యార్థులు ముందున్నారని కొనియాడారు. అదేవిధంగా మహిళ అధ్యాపకులు సైతం కళాశాల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు.

**అలరించిన పాటలు.. ఆకట్టుకున్న మాటలు :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పాడిన పాటలు అలరించాయి. ఆలోచింపజేశాయి. పలువురు విద్యార్థులు, వక్తలు మాట్లాడిన మాటలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్, తహశీల్దార్ జోత్స్న, డిప్యూటీ తహసిల్దార్ కల్పన, కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ కోఆర్డినేటర్ ఎం ఏ రేష్మ, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ దండే విఠల్



**బెజ్జూర్ మార్చి 07(ప్రజాజ్యోతి) :** మండల కేంద్రంలోని రంగనాయక స్వామిఆలయ ఆవరణలో బెజ్జూర్ మాజీ ఉప సర్పంచ్ జిల్లాల సుధాకర్ గౌడ్ అరుణ దంపతులకుమార్తె వివాహ వేడుకలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ వేడుకల్లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాచకొండ శ్రీవర్ధన్ బెజ్జూర్ మాజీ సర్పంచ్ కొండ్ర జగ్గ గౌడ్ రాణా ప్రతాప్ సింగ్ మిర్యాల పెంటన్న పంజల సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పరీక్ష కేంద్రాలను పరిశీలించిన డీసీపీ భాస్కర్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మార్చి 07 (ప్రజా జ్యోతి):** మంచిర్యాల పట్టణంలో ఉన్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షా కేంద్రాలను సందర్శించి పరీక్షలు నిర్వహిస్తున్న తీరును మంచిర్యాల డిసిపి ఏ.భాస్కర్ పరిశీలించారు. ఈ సందర్భంగా బందోబస్తు నిర్వహిస్తున్న అధికారులకు, సిబ్బందికి పటిష్టమైన బందోబస్తు గురించి తగు సూచనలు, సలహాలు చేశారు. పేపర్ ఎస్కార్ట్ ఉన్న సిబ్బంది క్వశ్చన్ పేపర్ తీసుకొని వచ్చేటప్పుడు అలాగే ఆన్సర్ పేపర్లు తీసుకొని వెళ్లేటప్పుడు ఎస్కార్ట్ ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని సూచించారు. పరీక్ష కేంద్రాల చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాలను కూడా గమనిస్తూ ఉండాలని సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ అమల్లో ఉందని తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనర్ ఏం.శ్రీనివాసులు ఆదేశానుసారం మంచిర్యాల జోన్ పరధిలో ఉన్న కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.డీసీపీ భాస్కర్ తో పాటు మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్, మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు పరీక్ష కేంద్రాలను పరిశీలించారు.

## ఘనంగా శ్రీ సుదర్శన సహిత రాజగోపాల కలశ ప్రతిష్ట





**మామడ మార్చ్ 7 (ప్రజా జ్యోతి) :** మామడ మండలంలోని పోన్కల్ గ్రామంలో శ్రీ మహా లక్ష్మీ గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో శుక్రవారం రాత్రి 7 గంటలకు శాంతి పాఠం కలశా, విశ్వక్సేన ఆరాధన, పుణ్యా వచనం, మృస్యంగా గ్రహణ అంకురార్పణం, దీక్షా స్వీకరణ, నివేదన హారతి మొదలగు పూజ కార్యక్రమాలు జరిగాయి. శుక్రవారం రాత్రి 7 గంటల నుంచి మొదలుకొని సోమవారం 10 తారీకు వరకు ఆలయంలో తదుపరి ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు నిర్వహించనున్నామని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు ఇప్ప రవీందర్ రెడ్డి తెలియజేశారు. అలాగే శుక్రవారం నుంచి సోమవారం వరకు ఈ నాలుగు రోజులు ఆలయంలో ఒక్కో రోజు ఒక్కొక్క ప్రత్యేకమైన పూజారి కార్యక్రమాలు మరియు శ్రీ సుదర్శన చక్ర సహిత రాజగోపుర ప్రతిష్ట కార్యక్రమాలు జరుగుతాయని ఇట్టి కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ అర్చకులు విజయ సారథి, రామచంద్ర చార్యులు తెలియజేశారు..





# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

◆ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ◆ ఇంద్రవెల్లిలో కెజిబివి పాఠశాల అకస్మిక తనిఖీ ◆ మెనూ ప్రకారం భోజనంపై ఆరా





**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 7, (ప్రజా జ్యోతి) :** విద్యార్థులకు నాణ్యమైన భోజ నం తోపాటు విద్యను అందిం చాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు.ఇంద్రవెల్లి మండలం కెజిబివి విద్యాలయాన్ని శు క్రవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆకస్మికంగా తనిఖీ చేశారు. వి ద్యార్థుల స్క్రీనింగ్ పరీక్షలు,మ ధ్యాహ్నం భోజనం ను పరిశీ లించి, మెనూప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అని ప్రి న్సిపాల్ ను, విద్యార్థులను ఆ రా తీశారు. అనంతరం వంట గదిని పరిశీలించి అన్నం రుచి చూశారు. శుక్రవారం జిల్లా కలె క్టర్ రాజర్షి షా ఇంద్రవెల్లి మం డలం కెజిబివి విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు చే స్తున్న స్క్రీనింగ్ పరీక్షలను ద గ్గరుండి పరిశీలించి,నేటి 7 వ తేదీ నుండి ఏప్రిల్ 20వ తేదీ వరకు నిర్వహిస్తున్న స్క్రీనింగ్ టెస్ట్ను మొదటిరోజు ఇంద్రవె ల్లి మండలంలోని కేజీబీవీలో ప్రారంభించడం జరిగిందనీ, ఆ ర్ బి ఎస్ కె టీమ్ ద్వారా పరీ క్షలు నిర్వహించడం జరుగు తుందని, ఈ స్క్రీనింగ్ లో 45 రకాల పరీక్షలు చేయడం జరు గుతుందని అన్నారు. ఈ టెస్టు ల వల్ల వారి నేర్పు, ఆరోగ్యం, మానసిక పరిస్థితులను తెలు సుకొని మెరుగైన వైద్యం అం దించి, ఆరోగ్య వంతులుగా తీ ర్చి దిద్దాలని అన్నారు. ప్రతీ గు రువారం విద్యార్థులకు ఇచ్చే ఐరన్ ఫోలిక్ మాత్రలు ఇచ్చా రాలేదా అని అడిగి తెలుసు కొ ని, డబ్లు ఐఎఫ్ ఎస్ యాప్ ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందని, 5 సంవత్సరాల నుండి 10 సంవత్సరాల పిల్ల లకు పింక్ కలర్ మాత్ర లు,10 సంవత్సరాల నుండి 19 సం వ త్సరాల పిల్లలకు బ్లూ కలర్ మాత్రలు ప్రతీ గురువారం మ ధ్యాహ్నం భోజనం అనంతరం అందించాలని అన్నారు. ఎం డాకాలం దృష్ట్యా ఆశావర్కర్స్ ఓ ఆర్ ప్యాకెట్స్ అందుబాటు లో ఉండాలని అన్నారు. అనం తరం మధ్యాహ్నం భోజనం త యా రీ తీరును పరిశీలించి అ న్నం రుచి ఎలా ఉందో తిని చూశారు.మెనూ ప్రకారం భోజ నం అందిస్తున్నారా, నాణ్యత ప్రమాణాలతో కూడినభోజనం, పాలు, స్టోర్ రూమ్ లో ఉన్నస రకులను, వంట గదిని పరిశీ లించారు. విద్యార్థులకు ఎ లాంటి ఇబ్బందులూ తలెత్త కుండా మెనూ ప్రకారం భోజ నం అందించాలని, ఇంకా వా రం, పది రోజుల్లో పదవ తరగ తి పరీక్షలు ప్రారంభం అవుతా యని, అందుకు బాగా చదువు కోవాలని విద్యార్థులు ఒత్తిడి లే కుండా ప్రశాంతంగా పరీక్షలు వ్రాయాలని, పదిలోమంచి ఉత్తీర్ణత సాధించి, జిల్లాకు మంచి పేరు తేవాలని ఆకాం క్షించారు. కలెక్టర్ వెంట సబ్ కలెక్టర్ యువరాజ్, ఎమ్మార్వో, ఎంపిడిఓ ప్రిన్సిపల్, ఉపాధ్యా యులు, వైద్య సిబ్బంది, తది తరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్లు...! స్కూల్లో గంట మోగిస్తున్నారా?




◆ మంత్రి సీతక్క అంగన్వాడీలకు ఇచ్చిన ఆదేశాలు ఎంతవరకు అమలు అవుతున్నాయో ఓసారి చూద్దాం ....రండి!
◆ అంగన్వాడి సేవలపై ప్రత్యేక ఫీడ్ బ్యాక్ తీసుకోవాలి
◆ విధుల్లో అలసత్వం వహిస్తే ఉపేక్షించకండి
◆ కొందరు పనిని భారంగా భావించి రిజిస్ట్రేషన్ విషయంలో అశ్రద్ధ భావం
◆ నిమ్మకు నీరు తినట్లే అంగన్వాడీ కేంద్రాల పనితీరు
◆ అంగన్వాడీల పనితీరును ఎప్పటికప్పుడు అది అధికారులు పర్యవేక్షించాలి








**మామడ మార్చ్ 7 (ప్రజా జ్యోతి) :** పాఠశాలల్లో మాదిరిగానే అంగన్వాడి కేంద్రాల్లోనూ ఉదయం 9 గంటలకు గంట మోగించా లని, అందుకు సంబంధించిన జిల్లా వెల్ఫేర్ అధికారులు చర్యలు తీసుకోవాలని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఆదేశించి రెండు నెలలు గడుస్తుంది. అంగన్వాడీల పురోగతి పనితీరుపై జనవరిలో మంత్రి సీతక్క అధికారులతో సమీక్ష సమావేశం కూడా జరిపారు. అంగన్వాడిలో పోషకాహారాన్ని ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని, నాసిరకం వస్తువులు వస్తే వెంటనే తిరస్కరించాలి.

**మంత్రి సీతక్క ఇచ్చిన ఆదేశాలు :** గర్భిణీలకు, బాలింతల చిన్నారులకు పౌష్టిక పోషక ఆహారం అందించాలన్నారు మంత్రి సీతక్క, అంగన్వాడి సేవలపై చిన్నారుల పేరెంట్స్ తో ఫీడ్ బ్యాక్ తీసుకుంటామని కూడా జనవరి నెలలో తెలియజేశారు. ప్రతి నెలలో ఒక్కసారి %చీనీళిదీరిదీవీ గిరిశీనీ చీబిజీలిదీశిరీ% అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు దీనిని ఖచ్చితంగా అమలు పరచాలి. తల్లిదండ్రుల అభిప్రాయాల మేరకు అంగన్వాడీల సిబ్బందిపై చర్యలు తప్పకుండా తీసుకోవాలి. అంగన్వాడికి వచ్చే గర్భిణీలు కింద కూర్చోవడానికి ఇబ్బందులు పడకుండా బెంచిలు ఏర్పాటు చేయాలని ఇదివరకే మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేశారు. దివ్యాంగుల పరికరాల కోసం తెలంగాణ చరిత్రలోనే ఏర్పాటు లేనట్టుగా 50 కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలియజేశారు కానీ అంగన్వాడీ కేంద్రంలో మాత్రం వసతులు అంతంత మాత్రమే. అంగన్వాడి కేంద్రాల్లో గంట మోగించాలి. మంత్రి సీతక్క అంగన్వాడి కేంద్రాల్లోనూ ఉదయం సాయంత్రం గంట మోగించాలని ఆదేశాలు జారీ చేశారు అయినప్పటికీ కొన్ని అంగన్వాడీల్లో ఇలాంటి మార్పుకు నోచుకోని పరిస్థితి నెలకొంది కాబట్టి అంగన్వాడీల పై ప్రత్యేక శ్రద్ధ వహించి ఆకస్మిక తనిఖీలు జరిపి చర్యలు తీసుకోవాలి.

# గిన్నెదారి గ్రామంలో ఘనంగా 16వ ధ్యాన కేంద్ర వార్షికోత్సవం







**జైనూర్ మార్చ్ 7 (ప్రజా జ్యోతి) :** కొమురం భీం అసిఫాబాద్ జిల్లా తిర్యాని మండలం గిన్నెదారీ గ్రామంలో శ్రీశ్రీశ్రీ పరమహంస సద్గురు పూలజీ బాబా ధ్యాన కేంద్ర 18 వార్షిక మహోత్సవం ఘనంగా నిర్వహించారు ముఖ్య అతిథిగా బాబా తనయుడు సంస్థాన్ గౌరవ ఆద్యుక్షుడు ఇంగిలే వమాన్ దాదా వేద్మా జైవంత్ మహారాజ్ చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన గ్రంథ పూజ ధ్యాన ధారణ చేసి కార్యక్రమానికి ప్రారంభించారు అనంతరం బాబా తనాయుడు ఇంగిలే వమాన్ దాదా మాట్లాడుతూ నేడు బాబా చూపిన మార్గంలో నడుస్తూ నేడు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ మంచి మార్గంలో నడుస్తున్నారు ధ్యానం ద్వారా మనసుకు ప్రశాంతత ఏర్పడుతుంది.

బాబా ధ్యానం ద్వారా పంచాగ్ని యోగ సాధన చేసి ఆధ్యాత్మిక గురువుగా భక్తులు భోదించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వేముల మల్లేష్ ఆత్రం భాగవంత్ రావు జిల్లా రాయ్ సెంటర్ మెడి మోతీరంరాం. రాయి సిడం గోపాల్ చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉండి అభివృద్ధి చేయడమే మా లక్ష్యం...



**బెజ్జూర్ మార్చ్ 07(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ దండే విఠల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడతానని తెలిపారు. పలు గ్రామాల ప్రజలు సమస్యల గురించి వివరించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ సమస్యలు తీరుస్తామని హామీ ఇచ్చారు. పలుచోట్ల రోడ్లు డ్రైనేజీ గురించి ప్రపోజల్స్ పెట్టామని తెలిపారు. పట్టణాల నుంచి పల్లె వరకు అభివృద్ధి చేయడమే మా ధ్యేయమని అన్నారు. ఇప్పటికి ఎన్నో సంక్షేమ పథకాలు తెచ్చి ప్రజలకు అభివృద్ధి చేశామని రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జగ్గాగౌడ్. నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాచకొండ శ్రీ వర్ధన్. నాయకులు సదాశివ్. రాణా ప్రతాప్. మిర్యాల పెంటన్న. సుంకరి విష్ణుమూర్తి చారి. శైలస్ చారితదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆశా కార్యకర్తల నిర్లక్ష్యం



**మామడ మార్చి 7 ( ప్రజా జ్యోతి) :** అందరం ఓటేద్దాం... ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేద్దాం అని ఓటర్ల దినోత్సవం నాడు ప్రతిజ్ఞలు చేయడమే కాదు. ఓటు సద్వినియోగం ఓ బాధ్యత అయితే గ్రామాలలో (ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్స్) ను ఓటర్లకు అందేలా చూడడం కూడా అతి ముఖ్యమైన బాధ్యతే. ఎమ్మెల్సీ ఎన్నికే కావచ్చు, అది ఏ ఎన్నికైనా కావచ్చు ప్రతి ఓటు విలువైనది. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ఎన్నికలకు ముందు ఎన్నికల కమిషన్ ప్రతి గ్రామానికి ఓటర్ లిస్టును ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్స్ ను ఓటర్లకు అందించవలసిందిగా గ్రామాలలో వీటికి ప్రత్యేకంగా బాధ్యతలను ఆశ వర్కర్లకు అప్పజెప్పింది. ఇంటింటికి వెళ్లి ప్రతి ఓటర్ కు ( గ్రాడ్యుయేట్ ఓటర్లందరికి) ఓటర్ స్లిప్పులను అందించాలని ప్రభుత్వం పంపిస్తే ఫోన్ చేసి వచ్చి తీసుకెళ్లండి అనే ధోరణికి వచ్చారు. మరికొందరైతే పంచనేలేదు. ఒక ఒక గ్రాడ్యుయేట్ ఓటర్ నా యొక్క ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్ నాకు కావాలని నేను ఓటు వేయడానికి వెళుతున్నాను తీసుకురండి అని అడిగితే "హ తీసుకొచ్చి ఇస్తారు వినీకి " అని వ్యంగంగా మాట్లాడడం జరిగింది. ఓటర్ స్లిప్పును పంచని కారణంగా సీరియల్ నంబర్ ప్రకారం వారి యొక్క ఓటు హక్కును వినియోగించుకున్నారు. జరిగిన ఎన్నిక నే కావచ్చు. రేపు జరగబోవు గ్రామ సర్పంచ్ ఎన్నికలు కావచ్చు. వీరికి ప్రత్యేక శిక్షణ ఇచ్చి పని భారాన్ని మరింత పెంచి, సక్రమంగా విధి నిర్వహణ నిర్వహించేటట్టు చేయవలసినటువంటి బాధ్యత ప్రభుత్వం పైనే ఉంది. ఇలాంటి బాధ్యతహితంగా విధి నిర్వహణ చేసే వారిని విధుల నుంచి తక్షణమే తొలగించాలి.

## ఆదిలాబాద్ ఎస్పీ గౌస్ ఆలం బదిలీ

• ఆదిలాబాద్ ఎస్పీగా అఖిల్ మహాజన్



**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 7, (ప్రజా జ్యోతి) :** ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్ బదిలీ అయ్యారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం జరిగిన పలువురు ఐపిఎస్ అధికారుల బదిలీలు లో బాగంగా ఆదిలా బాద్ ఎస్పి గౌస్ ఆలంకుకూడా స్థాన చలనం కల్పిస్తూ తెలంగా ణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జా రీ చేశారు. గౌస్ ఆలంను కరీం నగర్ కమిషనర్ ఆఫ్ పోలీస్ గా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇదిలా ఉండగా ఆదిలాబాద్ నూతన ఎస్పీ గా అఖిల్ మహాజన్ ఐపిఎస్ ను నియమిస్తూ ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. అ ఖిల్ మహాజన్ రాజన్న సిరిసి ల్లా జిల్లా ఎస్పీగా పని చేస్తున్న క్రమంలో ఆదిలాబాద్ జిల్లా నూతన ఎస్పీగా పోస్టింగ్ కల్పి స్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమా రి ఉత్తర్వులు జారీ చేశారు.

## ఆణిముత్యాలు





**మామడ మార్చ్ 7 (ప్రజా జ్యోతి) :** జీవితం అనుకున్నంత తేలికైనది కాదు! భయ పడేంత... భారమైనదీకాదు! అనువుగా లేనప్పుడు విధికి తలవంచాలి! అవసరమైతే ఆ విధినే ఎదిరించాలి! అనా లోచిత నిర్ణయాలకు తావివ్వకుండా ఆలోచించి తీసుకునే నిర్ణయాలే మనల్ని గెలుపునకు దగ్గర చేస్తాయి. జీవితానికి కొత్త అర్థాన్నిస్తాయి. కాకి ఎవ్వరికీ కీడు చేయదు, అయినా అదంటే ఎవ్వరికీ ఇష్టముండదు, కోకిల ఎవ్వరికీ ఏ మేలు చేయ దు. అయినా అదంటే అందరికీ ఇష్టమే. మాట్లాడే విధానా న్నిబట్టి వాటిస్థాయిలు నిర్ణయించబడతాయి. మనుషులు కూడా అంతే ప్రేమగా మాట్లాడితే అందరూ బంధువులే కటువుగా మాట్లాడితే అందరూ విరోధులే.

## జిల్లాల వారి వివాహ వేడుకలో పాల్గొన్న సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు...



**బెజ్జూర్ మార్చి 07(ప్రజాజ్యోతి) :** మండల కేంద్రంలోని రంగనాయక స్వామి దేవస్థానంలో మాజీ ఉప సర్పంచ్ జిల్లాల సుధాకర్ గౌడ్ అరుణ దంపతుల కుమార్తె వివాహ వేడుకలో సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకలో కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా భాజపా అధ్యక్షులు ధోని శ్రీశైలం, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా టెలికాం అడ్వైజరీ కమిటి సభ్యులు ప్రభాకర్ గౌడ్, జిల్లా కార్యదర్శి రాజేందర్ గౌడ్, మాజీ ఎంపిపి మనోహర్ గౌడ్, మాజీ జడ్పీటిసి మల్లయ్య, కుమ్మరి తిరుపతి, జాడి దిగంబర్, సామల తిరుపతి, గట్టు తిరుపతి గౌడ్, శ్రీను, సంతోష్, సంజు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు చట్టాలపైన అవగాహన సదస్సు నిర్వహించిన ఆసిఫాబాద్ షి టీం







**వాంకిడి, మార్చ్ 07( ప్రజా జ్యోతి :** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ శ్రీ డివి శ్రీనివాస రావు ఐపిఎస్ ఆదేశాల మేరకు అదనపు ఎస్పి శ్రీ ప్రభాకర్ రావు పర్యవేక్షణలో వాంకిడి ఆశ్రమ పాఠశాల నందు షీ టీం ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసిఫాబాద్ షీ టీం ఇన్చార్జి ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... మహిళలపై హింస, ఈవ్టీజింగ్, సైబర్ క్రైమ్‌లకు ఎవరైనా గురి అయినట్లయితే వెంటనే షీటీం ను సంప్రదించాలని సూచించారు. ముఖ్యంగా సామాజిక మాధ్యమాల అయినా ఫేస్బుక్, వాట్సప్, ఇన్స్టాగ్రామ్ వంటి వాటిని వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసే సమయంలో జాగ్రత్త వహించాలని అన్నారు.

**మహిళా ఎస్సై శిరీష గారు మాట్లాడుతూ..** వ్యక్తిగత భద్రతకు సంబంధించిన గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా జిల్లాలోని మహిళలకు రక్షణ కల్పించడం కోసమే షీ టీంలు పనిచేస్తున్నాయని, అలాగే ఏదైనా అత్యవసర సమయంలో డయల్ 100కు కాల్ చేయాలని పేర్కొన్నారు. షీ టీం ఆసిఫాబాద్ ఫోన్ నంబర్ 87126 70564కు సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ షీ టీం ఇన్చార్జ్ వెంకటేశ్వర్లు, మహిళా ఎస్సై శిరీష, మరియు పాఠశాల సిబ్బంది, షీ టీం సభ్యులు స్వప్న పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం..



**బెజ్జూర్ మార్చి 7( ప్రజా జ్యోతి) :** మండలంలోని ఏటి గూడ గ్రామములో సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు ఆదేశాల మేరకు శుక్రవారం సిసి రోడ్డు పనులను బిజెపి నాయకులు ప్రారంభించారు. ఏటి గూడ గ్రామ ప్రజలకు వర్షాకాలంలో ఇబ్బందుల దృశ్య ఎమ్మెల్యే రోడ్డు మంజూరుకు కృషి చేయడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో ఎన్ఆర్ఈజీఎస్ కేంద్ర ప్రభుత్వం నిధులతో అన్ని గ్రామాల్లో పూర్తిస్థాయిలో సిసి రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు కుమ్మరి తిరుపతి, మాజీ మండల అధ్యక్షులు ఉమ్మెర బాలకృష్ణ, మాజీ సర్పంచ్ గూడ రాకేష్, నెల్లి మహేష్, తొర్రెం జలపతి, ఇప్పకాయల శంకర్, నెల్లి పుష్ప, తునికి నాగక్క, జక్కం పద్మ, జక్కం పోశయ్య, జక్కం లింగన్న, పంబాల అశోక్, టాకిరే వెంకటేష్, జక్కం రవి, సామల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## రాముల కుటుంబానికి 1లక్ష 90వేలు చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మట్టా

**పసల రాములు కుటుంబానికి అండగా ఫోటోగ్రాఫర్ సంఘం.**

సత్తుపల్లి మార్చి7 ప్రజా జ్యోతి.

పట్టణంలోని లలిత కుమారి హాస్పిటల్ రోడ్ కు చెందిన పసల రాములు సీనియర్ ఫోటోగ్రాఫర్, దివ్యాంగుడికి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ శుక్రవారం వారి స్వగృహానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అతను ఫోటోగ్రాఫర్



కావటంతో తెలంగాణ ఫోటో వీడియో,గ్రాఫర్స్ సంక్షేమ సంఘం,వెల్ఫేర్ సంఘం అసోసియేషన్ ఆధ్వర్యంలో 1, 90,000 వేల రూపాయల చెక్కును ఎమ్మెల్యే చేతుల మీదుగా వారి సతీమణికి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏ పని అయినా యూనియన్, యూనిటీగా ఉంటే కచ్చితంగా సక్సెస్ అవుతుందని, నిరుపేద ఫోటోగ్రాఫర్ కావటంతో యూనియన్ తరపున ఇంత భారీ అమౌంట్ అందజేయటం అభినందనీయమని వారిని అభినందించారు. వచ్చిన డబ్బులను కుటుంబానికి ఎంతో కొంత చేదోడు, వాదోడుగా ఉంటుందని అన్నారు. యూనియన్, వెల్ఫేర్ సంఘం తరపున ఇలాంటి సహాయ సహకారాలు అందించడం సంతోషకరంగా ఉందని, కుటుంబాన్ని ఆదుకున్న వారు అవుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు,గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, మట్టా చెన్నారావు,రఫీ,మానుకోట ప్రసాద్,కొప్పుల నరేందర్ రెడ్డి,గంద్ర విజయ సారధి రెడ్డి,దూదిపాళ్ల రాంబాబు,కమల్ పాషా,యూనిస్, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, ఫోటోగ్రాఫర్స్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాగమయి కు అభినందనలు తెలిపిన లైవ్ స్వచ్ఛంద సంస్థ

సత్తుపల్లి మార్చి7 ప్రజా జ్యోతి.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా లైవ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ను శుక్రవారం ఘనంగా సత్కరించినారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు



అన్నీ రంగాలలో రాణించాలని,ఇందుకు ప్రభుత్వ పరంగా తగిన ప్రోత్సాహాన్ని మహిళలకు అందచేస్తామని ఆమె అన్నారు. అనంతరం స్వచ్ఛంద సంస్థ బాధ్యులు ఆమెకు జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో లైవ్ బాధ్యులు రామకృష్ణ, మధుసూదన రాజు, నాగేశ్వరరావు, రామిశెట్టి శ్రీనివాసరావు ,మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తోట సుజలరాణి,కమాల్ పాషా,దూదిపాల రాంబాబు, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, కమల్ భాషా,మట్టా చెన్నారావుతదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

ఇల్లందు, మార్చి 7, ప్రజాజ్యోతి:

మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఆర్యవైశ్య మహాసభ, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్యవైశ్య సత్రంలో మొట్టమొదటి సారిగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని మహిళా రైతు, వైద్యులు, ఉపాధ్యాయులు, ఇతర ప్రముఖులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆట, పాటలతో సరదాగా గడిపారు. ఈ కార్యక్రమంలో మహిళా విభాగ సభ్యులు పుల్లూరు జ్యోతి, యెలుగూరి జయశ్రీ, అర్వపల్లి విజయలక్ష్మి, కందే సావిత్రి,




పొద్దుటూరు మణి, కటకం అలేఖ్య, బోనగిరి కల్పన, ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షులు ప్రొద్దుటూరు నాగేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు అర్వపల్లి రాధాకృష్ణ, వాసవి క్లబ్ అధ్యక్షులు బోనగిరి రవి కిరణ్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి యెలుగూరి నగేష్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెర్ల చంద్రశేఖర్, వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి, కోశాధికారి కటకం సత్యేంద్ర కుమార్, తీర్థాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్ లో గ్రామపంచాయతీ కార్మికులకు ప్రాధాన్యత ఇవ్వాలి

ఇల్లెందు, మార్చి 7, ప్రజాజ్యోతి:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టబోయే కొత్త బడ్జెట్ లో గ్రామ పంచాయితీ కార్మికులకు ప్రత్యేక బడ్జెట్ ను రూపొందించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబీ కోరారు. శుక్రవారం ఇల్లందు తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో ధన్ సింగ్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండల తీవ్రత అధికంగా ఉన్నందున కార్మికులకు ఒక్క పూట మాత్రమే పనులు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ తాళ్లూరి కృష్ణ, బోయిన పద్మ తదితరులు పాల్గొన్నారు.



# వచ్చేవారం నుంచి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

### తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

కూసుమంచి మార్చి 07 ప్రజా జ్యోతి

:వచ్చేవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు.

శుక్రవారం నాడు పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రిగారు మాట్లాడుతూ పేదవారి ప్రభుత్వం కావాలని ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకుని ఈ రోజుతో 15 నెలలు అయ్యిందని గత ప్రభుత్వ నిర్వాకం వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్థంగా తయారైందని



అయినా కూడా తెలంగాణ ప్రజానీకానికి ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి అమలు చేసుకుంటూ ముందుకెళ్తున్నామన్నారు.అర్హులైన వారికి అందరికీ రేషన్ కార్డులు ఇస్తాం,రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగోలేని కారణంగా తులం బంగారం లేటవుతుంది.

ఆనాటి ప్రభుత్వం అభివృద్ధి పేరుతో అరాచకం సృష్టించింది. వాటన్నింటినీ గాడిన పెడుతూ అభివృద్ధి, సంక్షేమం చేపడుతున్నాం.ఎక్కడ తగ్గకుండా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం.పేదవారి కోసం ఇందిరమ్మ ప్రభుత్వం చిత్త శుద్దితో పని చేస్తోంది.ఇచ్చిన ప్రతి మాటను.హామీని ఆలస్యమైనా నిలబెట్టుకుంటామని మంత్రి పొంగులేటి తెలిపారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు: మాజీ ఎంపీ నామ

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు మహిళా సోదరీమణులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మహిళలు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, కుటుంబం నుండి సమాజం వరకు ప్రతి రంగంలో వారు తమ ప్రతిభను చాటుకుంటూ ఉన్నత స్థానాలను అధిరోహిస్తున్నారని అన్నారు. మహిళా సాధికారతకు విద్య, ఆర్థిక స్వావలంబన ముఖ్యమైనవి అని నామ పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా మహిళలు ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో అద్భుత విజయాలు సాధిస్తూ పురుషులతో సమానంగా ముందుకు సాగుతున్నారని, వారి ప్రగతికి సహకరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని నామ తెలిపారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో మహిళల అభివృద్ధికి అనేక కార్యక్రమాలను అమలు చేసారని షీ టీమ్స్, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, బతుకమ్మ చీరెలు, ఒంటరి మహిళలకు ఆసరా పింఛన్లు, కేసీఆర్ కిట్టు, కళ్యాణ లక్ష్మీ వంటి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారన్నారు. స్థానిక సంస్థల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత నాటి సీఎం కేసీఆర్కే దక్కిందన్నారు. మహిళా వ్యాపార వృద్ధికి వడ్డీ లేని



రుణాలు వంటి పథకాలు రాష్ట్రంలో మహిళల స్థాయిని పెంచాయని తెలిపారు. 17వ లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ల బిల్లు ఆమోదం కోసం పార్లమెంట్‌లోనూ, బయటా బిఆర్ఎస్ ఎంపీలు పోరాడిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రస్తుతం మహిళలు వ్యాపారం, క్రీడలు, పరిశోధనలు, రాజకీయాలు, సైన్యం వంటి అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుస్తూ తమ అసమాన ప్రతిభను ప్రదర్శిస్తున్నారని అన్నారు. సమాజంలో లింగసమానత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, మహిళలపై అణచివేత, వివక్ష రహిత సమాజ నిర్మాణం కోసం ప్రభుత్వాలు, ప్రజాసంఘాలు, సామాజిక కార్యకర్తలు మరింతగా ముందుకు రావాలన్నారు. తెలంగాణలోని ప్రతి మహిళ బలంగా, ఆత్మవిశ్వాసంతో ఎదగాలని ఆకాంక్షిస్తున్నానని, వారి శ్రమ, త్యాగం, నిబద్ధత సమాజ ప్రగతికి ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. మహిళలకు రక్షణ కల్పించడంలో, సమాన హక్కులను అందించడంలో సమాజం ముందుండాలని, అందరూ కలిసి మహిళా శక్తిని గౌరవించాల్సిన అవసరం ఉందని, మహిళలు అన్నిరంగాలలో రాణించినప్పుడే దేశం మరింత పురోభివృద్ధి సాధిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహిళలకు మరొక్కసారి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారు అన్ని రంగాల్లో విజయాలను సాధించాలని ఆకాంక్షిస్తున్నానని నామ నాగేశ్వరరావు తెలిపారు.

## మహిళలపై జరుగుతున్న దాడులు, హత్యాచారాలకు వ్యతిరేకంగా పోరాడుదాం

–పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి కెచ్చల కల్పన

భద్రాచలం టౌన్, మార్చ్ 7(ప్రజాజ్యోతి ):

సమాజంలో సగ భాగంగా ఉన్న మహిళలపై దాడులు, పరువు హత్యలు, హత్యాచారాలు జరగడం దారుణమైన విషయమని వీటిని ప్రగతిశీల శక్తులు ఖండించాలని ప్రగతిశీల మహిళా సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరణించుకొని శుక్రవారం భద్రాచలం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కార్యాలయంలో మునిగల మహేశ్వరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో




ఆమె మాట్లాడుతూ మహిళా రక్షణ కోసం ఎన్నో చట్టాలు ఉన్న మహిళల్ని కాపాడలేకపోతున్నాయని, రాజ్యాంగం కూడా కాపాడ లేకపోతుందని కల్పన ఆవేదన వ్యక్తం చేశారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో మోడీ ప్రభుత్వం మహిళల ఎడల మరింత దారుణమైన పరిస్థితి లో నికి నెట్టవెయ్యాలని ప్రయత్నం చేస్తున్నదని, ప్రస్తుతం రాజ్యాంగ స్థానంలో సనత ధర్మ సూత్రాలు ప్రవేశపెట్టాలని ప్రయత్నిస్తుందని ఇట్టి ప్రయత్నాలను ప్రగతిశీల శక్తులు అడ్డుకోవాలని స్త్రీలు స్వేచ్ఛ స్వతంత్ర సమానత్వం కోసం పోరాడాలని ఆమే పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు కె రంగారెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి సరోజిని, శారద, కుమారి ,శాంతమ్మ ,కృష్ణవేణి , చినతల్లి, దాసరి సాయన్న, మునిగల శివ , పాలెం చుక్కయ్య. తదితరులు పాల్గొన్నారు.

## పేదోడి సొంతింటి కలను నెరవేర్చిన ఎమ్మెల్యే మట్టా

### కాంగ్రెస్ పార్టీతోనే నిరుపేదల అభివృద్ధి సాధ్యం

సత్తుపల్లి మార్చి7 ప్రజా జ్యోతి.

ప్రతి నిరుపేద కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి చెందుతారని సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కొత్తూరులో పైలెట్ గ్రామంలో ఎంచుకున్న గ్రామంలో ఉన్న నిరుపేదకు సొంతింటి కల నెరవేర్చి,ఇంటి నిర్మాణా





పనులకు శంకుస్థాపన చేశారు. గ్రామంలోని ప్రజలు ఆమెను మేళతాళాలు, పువ్వులతో స్వాగతం పలుకుతూ గ్రామంలోకి ఆహ్వానించారు. అనంతరం లబ్ధిదారులకు వచ్చిన ఇంటిని ఆమె స్వయంగా శంకుస్థాపన చేసి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల క్రింద కాంగ్రెస్ ప్రభుత్వం తోనే ఇండ్లు సాధ్యం అయినాయని,గత పది సంవత్సరాల కాలంలో కాలనీ ఇల్లు కలలుగానే మిగిలి పోయాయని అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ఇచ్చిన మాట ప్రకారం ప్రతిదీ నెరవేర్చుకుంటూ వస్తున్నామని, రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం ఉన్న నిరుపేదల అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో కష్టకాలంలో కూడా సంక్షేమ పథకాలు ఆపకుండా అమలు చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డిని, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వారు తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడుపుతున్నారని కొనియాడారు. కొత్తూరు గ్రామం పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని 80 మంది నిరుపేదలకు ఇండ్లను మంజూరు



చేశామని, త్వరితగతిన పూర్తి చేసుకుంటే మొదట ప్రారంభం చేసిన ఇంటికి 15 వేల రూపాయలు, 2వసారి ప్రారంభం చేసిన ఇంటికి పదివేల రూపాయలు 3వసారి ప్రారంభం చేసిన ఇంటికి 5వేల రూపాయలు చొప్పున చిరుకానుకను అందజేస్తామని తెలిపారు. నియోజకవర్గంలో 3500ఇండ్లు మంజూరయ్యాయని, ఇంకా కావాలని గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు సంప్రదించగా మరో 1000 ఇండ్లు ఇచ్చే అవకాశాలు ఉన్నాయని ఆనందం వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పడిన 16 నెలల లోపే అనేక సంక్షేమ పథకాలు అందజేసి సంక్షేమము,అభివృద్ధి ప్రధాన ధ్యేయంగా పనిచేస్తున్నామని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో అభ్యర్థిని కాంగ్రెస్ పార్టీ తరఫున గెలిపిస్తే మరెన్నో సంక్షేమ పథకాలు ఇంకా అందుతాయని,పరిపాలన సుభిక్షంగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి,స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మాత్రమే సత్తా చాటాలని సూచించారు.

అనంతరం గ్రామస్తుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దంపతులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు, చల్లగుండ్ల నరసింహారావు,గోర్లమారి రామ్మోహన్ రెడ్డి, మట్టా చెన్నారావు,కమల్ పాషా,రఫీ,కొప్పుల నరేందర్ రెడ్డి,మేక సతీష్ రెడ్డి, దూదిపాల్ల రాంబాబు,తోట సుజలా రాణి, మానుకోట ప్రసాద్,గ్రామస్తులు లబ్ధిదారులు,అభిమానులు పాల్గొన్నారు.

## చట్టాల అమలులో న్యాయవాదుల పాత్ర గొప్పది

ఇల్లెందు, మార్చి 7, ప్రజాజ్యోతి:

చట్టానికి, న్యాయానికి మధ్య సున్నితమైన వ్యత్యాసం ఉందని, చట్టాలు సమాజ మేలు కోరాలని ప్రముఖ న్యాయవాది, విశ్వ సమాజం వ్యవస్థాపకులు విశ్వ జంపాల అన్నారు. శుక్రవారం ఇల్లందు జిల్లా కోర్టు ఆవరణలో పాత, కొత్త క్రిమినల్ మేజర్ చట్టాల టేబుల్స్ తో ఉన్న ఏఎల్టి పబ్లికేషన్ పుస్తకాలను సీనియర్ న్యాయవాది తాడూరి మహేష్ కుమార్ కు



విశ్వ జంపాల అందజేశారు. సమాజ నిర్మాణం, చట్టాల అమలులో న్యాయవాదులు గణనీయమైన పాత్ర పోషించడం జరుగుతుందన్నారు. ప్రజా ఆమోదం లేని చట్టాలు ఆచరణలో అమలుకు నోచుకోవని పేర్కొన్నారు. చట్టసభలకు ఎన్నికవుతున్న ప్రజాప్రతినిధులు అశేష ప్రజానీకాన్ని దృష్టిలో పెట్టుకొని చట్టాలను రూపొందించాలని తెలిపారు. ఉన్నత వర్గాలకు తమ ఆనంగులకూ ఉపయోగపడే చట్టాలను చేసినట్లయితే ఆ ప్రజా ప్రతినిధులను ప్రజలు నిర్ద్వందంగా తోసిపుచ్చుతారన్నారు. ఇండియన్ పీనల్ కోడ్ 1860 స్థానంలో భారతీయ న్యాయ సంహిత 2023, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ 1973 స్థానంలో భారతీయ నాగరిక్ సురక్ష సంహిత 2023, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ 1872 స్థానంలో భారతీయ సాక్ష్య అధినయం 2023 చట్టాలను ఈ పుస్తకాలలో సెక్షన్ల వారిగా పొందుపరచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు టి. మహేష్, దంతాల ఆనంద్, గోపీనాథ్, కె. సుధాకర్, వి. నరసింహారావు, సువర్నపాక సత్యనారాయణ, డిసిసిబి డైరెక్టర్ జనగం కోటేశ్వరరావు, ఇల్లందు మండల సిపిఐ నాయకులు వడ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మనీ లాండరింగ్ లో.. 'ఆ'రుగురి హవా!

- దర్జాగా కొనసాగుతున్న దందా
- నిబంధనలతో పనిలేదంటున్న ఘనాపాటీలు
- బంగారం, విలువైన దస్త్రాల తనఖానే ముఖ్యం?
- అధిక వడ్డీలు దండుకోవడమే వారి లక్ష్యమా!
- అమాయక ప్రజలను మోసం చేస్తున్న వైనం?
- వీరి చీకటి దందాకు కళ్లెం పడేనా!
- అధికారులు చర్యలు తీసుకునేనా?



ఇల్లందు, మార్చి 7, ప్రజాజ్యోతి:

ప్రజల అవసరాలు, ఆరోగ్య సమస్యలను వారి దందాకు పెట్టుబడిగా చేస్తూ రూ. కోట్లను వెనుక వేనకేసుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. పైగా మనీ లాండరింగ్ దందాలో ఆ ఆరుగురూ ఘనపాటిలనే ప్రచారం జరుగుతుంది. ఒకవేళ అవసరాల నిమిత్తం బంగారం తనఖా పెట్టిన తర్వాత దందా నిర్వాహకులు వారికి ఎలాంటి లిఖిత పూర్వకంగా తనఖా పెట్టినట్లు రిసిప్ట్ సైతం ఇవ్వడం లేదనే విమర్శలు లేకపోలేదు. అనుమతులు ఉంటేనే వ్యాపారం చేయాలని అవగాహనా ఉన్న వారే ఇలా చీకటి దందాకు శ్రీకారం చుట్టడం వెనుక సులభంగా డబ్బులను సంపాదించవచ్చనే ఆలోచన తప్ప మరొకటి లేదనేది వాస్తవం. తమకు ప్రజల అవసరాలకు వచ్చే వారి బంగారం, వెండి తనఖా పెట్టుకోవడమే ముఖ్యమని, ప్రభుత్వ నిబంధనలు, లైసెన్స్ మాకెందుకు అంటూ మనీలాండరింగ్ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతుంది. పైగా వీరి వద్ద ప్రజల అవసరాలను బట్టి వడ్డీ కూడా మారుతూ ఉంటుందనేది సమాచారం. సాధారణంగా ప్రభుత్వం నిబంధనల మేరకు రూ. రూ.2 వడ్డీ తీసుకోవాలి. కానీ అధిక మొత్తంలో అమాయక ప్రజల వద్ద నుంచి వడ్డీల రూపంలో ముక్కు పిండి మరి వసూలు చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇలా ప్రజలను మోసం చేస్తూ, ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి కొనసాగిస్తున్న ఈ చీకటి దందాకు అధికారులు నిఘా పెట్టి కళ్లెం వేయాలని ప్రజలు కోరుతున్నారు.

### 'ఆ' ఆరుగురిదే హవా

ప్రభుత్వ అనుమతులు, మని లాండరింగ్ లైసెన్స్ లేకుండా ఆమ్ బజారు అడ్డాగా చేసుకోన్న ఆ ఆరుగురిది చీకటి దందాలో అందేవేసిన చేయి అనే ఆరోపణలు ఉన్నాయి. ఈ దందా అలాంటి షాపులలో నిర్వహిస్తున్నారంటే ఎవరైనా ఆశ్చర్య పోవాల్సిందే. ఎందుకంటే కొంతమంది చేసే ఈ చీకటి దందాకు వారి దుకాణాలకు ఎలాంటి సంబంధం ఉండదు. మిగిలిన వారు మాత్రం ఎనీ టైమ్ తనఖా పెట్టుకుంటామని బహిరంగంగా చెప్పుకుంటున్నట్లు సమాచారం. పైగా వారి షాపులలో కొన్ని పుస్తకాలలో రహస్యంగా చీకటి దందాకు సంబందించిన లావాదేవీలు ఉంటాయని తెలుస్తుంది. అధికారులు ఎవరు రారనే ధీమాలో ఈ చీకటి వ్యాపారం కొనసాగుతుందనే ఆరోపణలు లేకపోలేదు. ఏదిఏమైనా జిల్లా, స్థానిక అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

వాస్తవానికి ఎలాంటి వ్యాపారం చేయాలన్న తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనల మేరకు అనుమతులు తీసుకోని చేయాల్సి ఉంటుంది. కానీ ఇల్లందులో మాత్రం నిబంధనలు మాకెందుకు మా వద్ద డబ్బు ఉందనే ధీమాలో మని లాండరింగ్ అనే వ్యాపారాన్ని ఎంచుకొని, ప్రజల అవసరాలే ఆసరాగా చేసుకోని బాహాటంగానే దందాకు తెరలేపారు. ఆమ్ బజార్ అడ్డాగా కొందరు అందులో ప్రదానంగా ఆ అరుగురు రూ. కోట్లతో మనీ లాండరింగ్ దందా నిర్వహిస్తున్నట్లు వార్తలు గుప్పుమంటున్నాయి.

## మహిళా దినోత్సవం సందర్భంగా రూరల్ సిఐ రజిత రెడ్డికి అభినందనలు

**పోలీసు శాఖలో మహిళా ఉద్యోగుల సేవలు ప్రశంసనీయం**
**ఎస్బిఐ టౌన్ బ్రాంచ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం**

కోదాడ టౌన్, మార్చి 7 (ప్రజా జ్యోతి):
నిత్యం సవాళ్లతో కూడుకున్న పోలీసు శాఖలో మహిళా ఉద్యోగుల సేవలు



ప్రశంసనీయమని కోదాడ పట్టణ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా టౌన్ బ్రాంచ్ మేనేజర్ కారిలాల్ పటేల్ అన్నారు. శుక్రవారం మహిళా దినోత్సవం సందర్భంగా కోదాడ రూరల్ సిఐ రజిత రెడ్డిని మహిళా కానిస్టేబుల్ లను పుష్పగుచ్చాలు అందజేసి అభినందించారు. మహిళలు పోలీసు శాఖలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులను ఆదర్శంగా తీసుకొని ధైర్యంగా ఎదగాలన్నారు. మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ వంశీకృష్ణ, క్యాష్ ఆఫీసర్ నందన రెడ్డి, ముడియాల భరత్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ, ఆర్థిక సాయం

చొప్పదండి ,మార్చి 7 ( ప్రజా జ్యోతి):
మండలంలోని చిట్యాలపల్లి, భూపాలపట్నం గ్రామాలకు చెందిన కొండపర్తి అరుణ్ కుమార్, నాంపెల్లి అలేఖ్యలు రెండు రోజుల క్రితం కరీంనగర్ లో ఆత్మహత్య చేసుకోగా కాంగ్రెస్ నాయకులతో కలిసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం



ఇటీవల చొప్పదండిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రాగంపేట వాసి వొడ్నాల రమేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నేతలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష కేంద్రాల సందర్శిన

ఏఆర్ డీసీపీ భాస్కర్ ఐపిఎస్.,

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మార్చి 7: మంచిర్యాల పట్టణంలో ఉన్న





ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షా కేంద్రాలు ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లు, ఇతర పరీక్షా కేంద్రాలను సందర్శించిన మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ఐపిఎస్., . ఈ సందర్భంగా బందోబస్తు నిర్వహిస్తున్న అధికారులకు సిబ్బందికి పటిష్టమైన బందోబస్తు గురించి తగు సూచనలు సలహాలు చేశారు. పేపర్ ఎస్కార్ట్ ఉన్న సిబ్బంది క్వశ్చన్ పేపర్ తీసుకొని వచ్చేటప్పుడు మరియు ఆన్సర్ పేపర్లు తీసుకొని వెళ్లేటప్పుడు ఎస్కార్ట్ ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని సూచించారు. మరియు ఎగ్జామ్ సెంటర్ చుట్టూ పరిసర ప్రాంతాలను కూడా గమనిస్తూ ఉండాలని సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ అమల్లో ఉందని తెలిపారు. పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం మంచిర్యాల జోన్ పరధిలో ఉన్న కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. డీసీపీ వెంట మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్, మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు, ఉన్నారు.

## నల్లా నీరు కలుషితంపై ఫిర్యాదు

చొప్పదండి, మార్చి 7(ప్రజా జ్యోతి):
చొప్పదండి పట్టణంలోని గణేష్ నగర్ కాలనీలో నల్లా నీరు కలుషితమైందని బి ఆర్ఎస్ నాయకుడు కొక్కుల రామ్మోహన్ కమిషనర్ నాగరాజు కు శుక్రవారంవినతి పత్రం సమర్పించారు. నల్లాల్లో వారం రోజుల నుండి రంగు మారిన నీరు సరఫరా జరుగుతున్నదని తెలిపారు. కాలనీవాసులు అందరూ నల్లా నీరు తాగుతారని, ఈ కలుషిత నీటితో అనారోగ్యం పాలయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇప్పటికైనా పరిశుభ్రమైన నీరు అందించాలని విజ్ఞప్తి చేశారు.



# ఎండల్లో.. చల్లగా..

- క్రమంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు
- చల్లదనానికి ప్రజల తాపత్రయం
- ఫ్యాన్లు, కూలర్లు, ఏసీలకు డిమాండ్
- మెకానిక్ కు చేతినిండా పని




**ఎండలు మొదలయ్యాయి.. రోజురోజుకూ పగటి ఉష్ణోగ్రతలు క్రమంగా పెరిగిపోతున్నాయి. భానుడి భగభగలు ప్రజలను భయపెడుతున్నాయి. ఏప్రిల్లో ఉండాల్సిన ఎండలు మార్చి మొదటి వారంలోనే ఉండడంతో ముున్ముందు పరిస్థితి ఎలా ఉంటుందోనని ప్రజలు ఆందోళనకు లోనవుతున్నారు. మండుతున్న ఎండలతో ఇళ్లలో ఉక్కపోతతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఎండల ప్రతాపం, ఉక్క పోత నుంచి ఉపశమనం కోసం జనం అనేక మార్గాలను వెతుక్కుంటున్నారు. చల్లదనం కోసం కూలర్లు, ఫ్యాన్లు, ఏసీలు, ఫ్రిజ్ల కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నారు. ఎండలు అధికంగా ఉన్నందున భద్రాచలం పట్టణంలో ఫ్యాన్లు, కూలర్లు, ఏసీల విక్రయాలు ఊపందుకున్నాయి. గతంతో పోలిస్తే కూలర్ల విక్రయాలు పెరిగాయని వ్యాపారులు పేర్కొంటున్నారు. సామాన్యులు, పేదలు ఫ్యాన్లను కొనుగోలు చేస్తుంటే మధ్యతరగతి, ఉన్నత వర్గాలు కూలర్లు, ఏసీలపై ఆసక్తి చూపుతున్నారు. ఎండల నేపథ్యంలో ప్రధానంగా ఫ్యాన్లు, కూలర్లకు ఎనలేని డిమాండ్ పెరిగింది.**



భద్రాచలం , మార్చి 7(ప్రజాజ్యోతి ):

### సరికొత్త డిజైన్లలో..

ప్రజల అభిరుచులు, మారుతున్న కాలానికనుగుణంగా మార్కెట్లోకి సరికొత్త డిజైన్లలో ఫ్యాన్లు, కూలర్లు, ఏసీలు వస్తున్నాయి. అన్ని వర్గాలకు అనుగుణంగా కంపెనీలు వాటిని అందుబాటు ధరలలో మార్కెట్లోకి తెస్తున్నాయి.ప్లాస్టిక్, ఐరన్ కూలర్లు మార్కెట్లో లభ్య మవుతున్నాయి. సాంకేతిక నైపుణ్యం ఉన్న కొంతమంది వ్యాపారులు కూలర్ల విడిభాగాలు పట్టణ ప్రాంతాల నుంచి తీసుకువచ్చి సొంతంగా తయారుచేసి విక్రయిస్తున్నారు. కంపెనీల మధ్యపోటీ కారణంగా సామాన్యులకు అందుబాటు ధరల్లో ఫ్యాన్లు, కూలర్లు లభ్యమవుతున్నాయి.

### ఏసీలకు పెరుగుతున్న ఆదరణ

ఏసీలకు ఆదరణ పెరుగుతోంది. ఉపాధి మార్గాలు, ఆదాయ వనరులు ఉన్న కుటుంబాలు ఏసీలను కొనుగోలు చేస్తున్నారు. గతంలో భద్రాచలం ఏజెన్సీ లోని చర్ల ,దుమ్ముగూడెం ,ఆంధ్రాలో విలీనమైన చింతూరు ,కూనవరం ,ఎటపాక మండలాల్లో ఏసీలు దొరికేవి కావు. భద్రాచలం కు వచ్చి వాటిని కొనుగోలు చేసి తెచ్చుకునే వారు. ప్రస్తుతం గత రెండేళ్లుగా స్థానిక వ్యాపారులు మార్కెట్లో వివిధ కంపెనీలు, వివిధ మోడల్ ఏసీలను విక్రయిస్తున్నారు. ఫైనాన్స్ కంపెనీ లు కూడా సులభ వాయిదాల పద్ధతితో ఏసీల కొనుగోలుకు రుణాలు ఇస్తుండడం తో మధ్య తరగతి ప్రజలు ఏసీలు, బ్రాండెడ్ కూలర్ల వైపు మొగ్గ చూపుతున్నారు..

### నాణ్యతను బట్టి ధరలు

ఏసీలు, ఫ్యాన్లు, కూలర్ల ధరలు కంపెనీ, నాణ్యతను బట్టి ఉన్నాయి. ఏసీలు రూ.30 వేల నుంచి రూ.60వేల వరకు, బ్రాండెడ్ కూలర్లు రూ.7వేల నుంచి 15 వేల వరకు, లోకల్ బ్రాండ్ కూలర్లు రూ.2500 నుంచి రూ.5వేల వరకు, ఫ్యాన్లు కంపెనీని బట్టి రూ.వెయ్యి నుంచి రూ.3వేలకు లభిస్తున్నాయి. రిఫ్రిజిరేటర్ల కు కూడా డిమాండ్ పెరిగింది. రూ.14 వేల నుంచి రూ.30 వేల వరకు స్థాని కంగా లభ్యమవుతున్నాయి.

### పెరిగిన విక్రయాలు

ఎండలు పెరుగుతుండటంతో కూలర్లు, ఏసీల విక్రయాలు పెరిగాయి. గతేడాది కంటే ఈసారి ధరలు 10 శాతం వరకు ధరలు పెరిగినట్లు వ్యాపారులు,కొనుగోలు దార్లు పేర్కొంటున్నారు . మరో పక్షం రోజుల్లో ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని వ్యాపారాలు పేర్కొంటున్నారు .

### మెకానిక్ లకు చేతినిండా పని

ఎండల నేపథ్యంలో ఫ్యాన్లు, కూలర్ల మెకానిక్ లకు చేతినిండా పని లభిస్తోంది. ఏ దుకాణం వద్ద చూసినా మరమ్మతుకు వస్తున్న వివిధ వస్తువులు కుప్పలు, తెప్ప లుగా పడి ఉంటున్నాయి. కొందరు ఇంట్లో ఉన్న కూలర్లకు కూడా మరమ్మతులు చేయించి వినియోగిస్తున్నారు. విడి భాగాలను వేస్తుండడంతో పేదలు వాటినే మర మ్మతు చేయించుకొని వినియోగిస్తున్నారు.

**ఏసీలు కొనేందుకు మొగ్గుచూపుతున్నారు: ప్రజాపత్ దయారం :వ్యాపారి**



వేసవి ఆరంభంలోనే ఫ్యాన్లు, కూలర్లు, ఏసీల విక్రయాలకు డిమాండ్ పెరిగింది. పేదలు, సామాన్యులు ఫ్యాన్లు, మధ్యతరగతి, ఓ స్థాయి కుటుంబాలు కూలర్లపై ఆసక్తి కనబరుస్తున్నాయి. మూడేళ్లుగా ఏసీల విక్రయాలు కూడా పెరిగిగాయి. కంపెనీలను బట్టి అందుబాటు ధరలలో ఫ్యాన్లు, కూలర్లు, ఏసీలు లభిస్తున్నాయి.

## ఎడిటర్ సుధాభాస్కర్‌కు పితృవియోగం

**-నివాళులర్పించిన టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**

హైదరాబాద్ బ్యూరో,మార్చి 07(ప్రజా జ్యోతి):
నవ తెలంగాణ ఎడిటర్ ఆర్. సుధా భాస్కర్ తండ్రి, మాజీ వెయిట్ లిఫ్టర్,



ఇన్సూరెన్స్ యూనియన్ మాజీ నేత ఆర్. జనార్ధన్ రావు (93) శుక్రవారం తెల్లవారుజామున హైదరాబాద్ గాంధీనగర్‌లోని తన స్వగృహంలో అనారోగ్యంతో కన్నుమూశారు. ఆయనకు సతీమణి ఆర్. ఇంద్రావతి, ఇద్దరు కుమారులు ఆర్. సుధాభాస్కర్, ఆర్.రఘు, కుమార్తె సరళ ఉన్నారు. ఆయన మృత దేహాన్ని వైద్యపరిశోధనల నిమిత్తం గాంధీ మెడికల్ కాలేజీకి అప్పగించారు. జనార్ధన రావు బౌతిక కాయాన్ని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య.. జనార్ధన్ రావు బౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయనతో పాటు ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య, ఉపాధ్యక్షులు రాధిక, కార్యదర్శి సలీమా తదితరులు కూడా నివాళులర్పించారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, నవతెలంగాణ సీజీఎం పి.ప్రభాకర్, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య, చుక్కరాములు, పాలడుగు భాస్కర్, బండారు రవికుమార్, టి.సాగర్, జ్యోతి, మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహారెడ్డి, ఆలిండియా ఇన్యూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అఖిల భారత ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ మిశ్రా, సీపీఐ(ఎం) ఆంధ్రప్రదేశ్ సీనియర్ నాయకులు మిరియం వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు, కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్‌బాబు, ఐలూ ఉపాధ్యక్షులు పార్థసారధి, సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బాబూరావు, ఎస్‌వీ.రమ, భూపాల్, జె.వెంకటేశ్ తదితరులు నివాళులర్పించారు.

## 10న గ్రూప్-1 ఫలితాలు

ఆధారంగా 1:2 నిష్పత్తిలో మెరిట్ జాబితా వెల్లడికి టీజీపీఎస్సీ తుది పరిశీలన కొనసాగిస్తోంది. షెడ్యూల్ ప్రకారం.. మార్చి 10న గ్రూప్-1 ఫలితాల విడుదల, అదే రోజు అభ్యర్థుల ప్రొవిజినల్ మార్కుల వివరాలనూ వెల్లడించనుంది. అనంతరం ఆయా అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన ఉంటుంది. మార్చి 11న గ్రూప్-2 జనరల్ ర్యాంకింగ్ జాబితాను ప్రకటించనుంది. 14న గ్రూప్-3 జనరల్ ర్యాంకింగ్ జాబితాను కమిషన్ వెల్లడించనుంది. 17న హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్, 19న ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ తుది ఫలితాలు విడుదల చేయనున్నారు.



ప్రకటించనున్నారు. గ్రూప్-3 ఫలితాలకు సంబంధించి 14న జనరల్ ర్యాంకింగ్ జాబితా విడుదల చేయనున్నారు. ఈ నెల 17న హాస్టల్ వెల్ఫేర్ తుది ఫలితాలను, 19న ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ ÷నైల్ ఫలితాలను ప్రకటించనున్నట్లు టీజీపీఎస్సీ అధికారులు వెల్లడించారు రాష్ట్రంలో 563 గ్రూప్-1 పోస్టుల భర్తీకి నిర్వహించిన ప్రధాన పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం ముగిసింది. అభ్యర్థులు సాధించిన మార్కుల







Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967